సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 338
సోమవారం | 29 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం సప్తమి మ.12.05 వరకు, మూల తె.3.13 వరకు, వర్జ్యం ఉ.9.51 నుంచి 11.35 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.25 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.54 నుంచి 3.44 వరకు



6లో

### ఆర్ఎస్ఎస్ నిజమైన బలాలు
# నిస్వార్థం, క్రమశిక్షణలే

నిస్వార్థ సేవా స్ఫూర్తి, క్రమశిక్షణలే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నిజమైన బలాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆర్ఎస్ఎస్ వలంటీర్లు ప్రతీ పనిలోనూ 'నేషన్ ఫస్ట్'కే ప్రాధాన్యత ఇస్తారని కొనియాడారు. 100వ వ్యవస్థాపక దినోత్సవాలను ఆర్ఎస్ఎస్ ఘనంగా నిర్వహించుకుంటున్న వేళ ఆదివారం రోజు 126వ 'మన్ కీ బాత్'లో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇంకొన్ని రోజుల్లో మనం విజయదశమిని జరుపుకోబోతున్నాం. ఓ కారణం వల్ల ఈసారి విజయదశమి చాలా స్పెషల్‌గా నిలువనుంది. సరిగ్గా 100 ఏళ్ల క్రితం విజయదశమి పండుగ రోజునే ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించింది.

- విజయదశమి రోజునే ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం
- ఆ ప్రయాణం అపూర్వం, స్ఫూర్తిదాయకం
- భారతీయ బానిస సంకెళ్లు తొలగించేలా స్ఫూర్తి దాయక పోరాటం
- సమాన్యుల ఆత్మన్యూనతా భావం రూపు మాపి స్వతంత్ర సమరం
- 126వ మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

### ఫార్మా ఎగుమతులపై
## సుంకం ఎత్తివేత



6లో

- భారత్‌కు గుడ్ న్యూస్ చెప్పిన చైనా
- 30 శాతం నుంచి సున్నాగా నిర్ణయించినట్టు ప్రకటన
- ట్రంప్ 100 టారిఫ్స్ తర్వాత చైనా సర్కారు సంచలన నిర్ణయం

అమెరికన్ సుంకాలు, ట్రంప్ తీరుతో భారత్, చైనాలు తమ సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల చైనాలో జరిగిన షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్ సీ ఓ) సమావేశంలో మోడీ, జిన్ పింగ్ మధ్య సమావేశాలు ప్రపంచాన్ని ఆకర్షించాయి.

### హైదరాబాద్ - విజయవాడ 8 లేన్ల రహదారి
# పనులు ప్రారంభం

- హైదరాబాద్ నుండి విజయవాడ రెండు గంటల్లో చేరుకునేలా అధునాతన టెక్నాలజీతో యాక్సిడెంట్ ఫ్రీ రహదారి నిర్మాణం
- త్వరలో..భారత్ ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు : మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



2లో

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 8లేన్ విస్తరణకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని 2026 ఫిబ్రవరిలో పనులు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.హైదరాబాద్ నుండి విజయవాడ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉండడమే కాకుండా యాక్సిడెంట్స్ ఎక్కువ జరుగుతున్న రహదారుల్లో ఒకటని మంత్రి అన్నారు.

### న్యూయార్క్‌ను మరిపించే
# నగరం నిర్మిస్తాం

భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణం

- ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచన
- అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయి
- ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం
- ప్రతిపక్షాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అంటూ దుష్ప్రచారం
- రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### మనకు చెరువులు
# మూసీ గొప్పవరం

- అంబర్‌పేట బతుకమ్మ కుంట ప్రారంభించిన సీఎం రేవంత్
- జలమండలి నిర్మించిన 6 ఎస్టీపీలు ఆరంభం
- మహానగరంలో వందశాతం మురుగు నీటిని శుద్ధి చేయటమే లక్ష్యం
- నేను, నష్టం చేసే వ్యక్తిని కాదు, పేదల జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తున్నా : సీఎం రేవంత్

అంబర్ పేట బతుకమ్మ కుంటను సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పాడు పడ్డ చెరువును ఏడున్నర కోట్ల రూపాయిలతో పునరద్ధరించింది హైడ్రా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహానగరంలో వందశాతం మురుగు నీటిని శుద్ధి చేసే లక్ష్యంతో అంబర్‌పేటలో జలమండలి నిర్మించిన 6 ఎస్టీపీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.



7లో

### ఎల్బీ స్టేడియంలో బతుకమ్మ
## సంబరాలు



2లో

- ఎల్బీ స్టేడియం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ
- సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొన్న మంత్రి జూపల్లి

బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎల్బీ స్టేడియంలో బైక్, సైకిల్, స్కేటర్స్ ర్యాలీని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. సైకిల్ నడుపుతూ ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ సాగింది. సంప్రదాయ వస్త్రధారణతో బుల్లెట్ ర్యాలీలో హైదరాబాద్ విమెన్ బైకర్స్ కూడా పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీదే భవిష్యత్

- అభివృద్ధి కేంద్రంగా కేర్ ఆఫ్ అడ్రస్
- ఎయిర్‌పోర్ట్, పోర్ట్ కనెక్టివిటీతో ప్రపంచ స్థాయి ప్రమాణాల నగరంగా ఫ్యూచర్ సిటీ
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు దేశ భవిష్యత్తును ప్రభావితం చేయనుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ఏ నగరానికి లేని వ్యవస్థ తెలంగాణకు రాబోతోందని, ఇది ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించబడుతుందని ఆయన అన్నారు.



2లో

# గ్రూప్-2 ఫలితాలు విడుదల

- పరీక్షలు నిర్వహించిన 10 నెలల్లోనే ఫలితాలు
- గ్రూప్-1 ఇష్యూ లేకుంటే ఇంకా ముందుగానే ఫలితాలు ప్రకటించేవాళ్లం
- టీఎస్పీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

## అంతా ఇంతే!




కేసీఆర్ డల్లాస్ అన్నారు... రేవంతేమో న్యూయార్క్ అంటున్నారు

### 42 శాతం బీసీ రిజర్వేషన్లను తక్షణమే
# ఆమోదించాలి

- బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, రామచంద్రారావు గవర్నర్‌తో భేటీ కావాలి
- రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును మొదట ఆమోదించి, అదే అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని, గవర్నర్ ఇప్పుడు ఎందుకు ఆమోదించడం లేదు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

బీసీలకు 42% రిజర్వేషన్లను తక్షణమే ఆమోదించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సచివాలయ మీడియా పాయింట్ వద్ద జాజుల మాట్లాడారు. బీసీల పై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు కేసు దరిమిల రాష్ట్ర గవర్నర్ ను బిజెపి నేతలు కిషన్ రెడ్డి రామచంద్రరావు భేటీ కావాలి. 42 శాతం బీసీ రిజర్వేషన్ల రాష్ట్ర గవర్నర్ రక్షణమే ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. రాష్ట్ర అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ల బిల్లును మొదట ఆమోదించి ఇప్పుడు అదే అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఇప్పుడు ఎందుకు ఆమోదించడం లేదు.



2లో

### ప్రపంచానికి రోల్ మోడల్‌గా
# 'ఫ్యూచర్ సిటీ'




2లో

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రపంచంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మీరా?న్ పేటలో 'భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ 1 నిర్మాణాలకు శంఖుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడుతూ దిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూసేలా... ప్రపంచంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అన్నారు.

### ప్రతిపక్షాలు బురద రాజకీయాలు
# మానుకోవాలి

- వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించాం
- ప్రభుత్వపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే మూసీ గేట్లు ఎత్తివేత
- మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు మూసీపై ఎలాంటి అవగాహన లేదు
- హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా నేను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో 12 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశాం మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు మానుకోవాలని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని, ప్రభుత్వపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే మూసి గేట్లు ఎత్తివేసినట్లు తెలిపారు.



2లో



"నీతితో నడిచే వాడిని
ఏ శక్తీ పడగొట్టలేదు."
- డా. బి. ఆర్. అంబేద్కర్



"అభిమానం అన్నది
మనిషిని బ్రతికించే
ఔషధం."
- సావిత్రిబాయి పూలే



"అజ్ఞానమే
బానిసత్వానికి
మూలం."
- జ్యోతిరావ్ పూలే

# న్యూయార్క్‌తో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీ

● భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణం ● ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచన ● అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ , ఓఆర్ఆర్ వచ్చాయి ● ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం ● ప్రతిపక్షాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అంటూ దుష్ప్రచారం ● ఇంకెన్నాళ్లు విదేశాల గురించి మాట్లాడుకుంటాం..? ● ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం ● ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం ● పదేళ్ల సమయం ఇవ్వండి.. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తాం ● రంగారెడ్డి జిల్లా మీరా?న్పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఫ్యూచర్ సిటీ పై కొందరూ కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇక్కడ భూములు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణమని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి. రంగారెడ్డి జిల్లా మీరా?న్పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి ప్రసంగించారు.

ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారని నొక్కిచెప్పారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్పోర్టు, %ూ==% వచ్చాయని గుర్తుచేశారు. గతం నుంచి భవిష్యత్కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పుకొచ్చారు. ఇంకెన్నాళ్లు విదేశాల గురించి మాట్లాడుకుంటాం..? అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్ను మరిపించే నగరం కడతానని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పేర్కొన్నారు. 'మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగింది. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. 'రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం. డిసెంబర్లో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తాం. ప్రపంచంలో ఎవరూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతా. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబుకు సూచన చేస్తున్నాను. 2026 డిసెంబర్లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలి' అని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ సిటీదే భవిష్యత్

● అభివృద్ధి కేంద్రంగా కేర్ ఆఫ్ అడ్రస్
● ఎయిర్ పోర్ట్, పోర్ట్ కనెక్టివిటీతో ప్రపంచ స్థాయి ప్రమాణాల నగరంగా ఫ్యూచర్ సిటీ : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు దేశ భవిష్యత్తును ప్రభావితం చేయనుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ఏ నగరానికి లేని వ్యవస్థ తెలంగాణకు రాబోతోందని, ఇది ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించబడుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టు కోసం కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు కూడా తీసుకువచ్చారని, ఇది కేవలం పాత నగరం కాదని, ఒరిజినల్ సిటీ అని సీఎం చెప్పినట్లు భట్టి గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ ఎయిర్పోర్ట్ నుండి నేరుగా కనెక్ట్ అవుతుందని, ఇక్కడి నుండి బందరు పోర్ట్కు కూడా లింక్ చేసే ప్రణాళికలు ఉన్నాయని భట్టి తెలిపారు. అలాగే, భవిష్యత్తులో బెంగళూరుతో కూడా ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఏర్పడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ దేశాలను ఆహ్వానిస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలతో ఫ్యూచర్ సిటీకి రావాలని పిలుపునిస్తున్నారని భట్టి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ శంకుస్థాపన చూస్తుంటే.. కులీ కుతుబ్ షా రోజులు గుర్తుకు వస్తున్నాయనని ఆయన అన్నారు. కులీ కుతుబ్ షా నగరాన్ని ప్రజలతో నింపమని దేవుడిని ప్రార్థించినట్లుగానే, సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీని అభివృద్ధి కార్యక్రమాలతో నింపాలని కోరుతున్నారని అన్నారు. అలాగే విదేశాలకు వెళ్లి స్థిరపడాలనుకునేవారు తిరిగి వచ్చి సెటిల్ అవ్వడానికి ఫ్యూచర్ సిటీ ఒక సరైన గమ్యస్థానంగా మారుతుందని భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ నగరం నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరుతున్నానని, భవిష్యత్తు అంతా ఈ ఫ్యూచర్ సిటీలోనే ఉందని ఆయన పేర్కొన్నారు.

# ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు మానుకోవాలి

● వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించాం ● ప్రభుత్వపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే మూసీగేట్లు ఎత్తివేత ● మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు మూసీపై ఎలాంటి అవగాహన లేదు ● కేటీఆర్‌కు విధానపరమైన అంశాల పట్ల అవగాహన లేదు ● జంట జలాశయాల ఓవర్ ఫ్లో పైనున్న వికారాబాద్ ● వరదను బట్టి గంట గంటకు.. మానిటరింగ్ చేస్తూ ఎంత నీటిని వదలాలి అని వదులుతారు ● హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా నేను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో 12 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశాం మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి : ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు మానుకోవాలని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని, ప్రభుత్వపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే మూసి గేట్లు ఎత్తివేసినట్లు తెలిపారు. ఆదివారం మంత్రి పొన్నం ..ఎమ్మెల్యే బీఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగదా మంత్రి ప్రయాణికులతో మాట్లాడి.. పండగ వేళ ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బస్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు మూసీపై ఎలాంటి అవగాహన లేదు అన్నారు. కేటీఆర్ మీద మీదగా మంత్రి చేశారు విధానపరమైన అంశాల పట్ల అవగాహన లేదు. జంట జలాశయాల ఓవర్ ఫ్లో పైనున్న వికారాబాద్ వరదను బట్టి గంట గంటకు దానిని మానిటరింగ్ చేస్తూ ఎంత నీటిని వదలాలి అని వదులుతారు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో 12 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశాం. దాదాపు వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాం.. ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు మానుకోవాలి. జమ్మూ కాశ్మీర్ ,ఉత్తరాఖండ్ మహారాష్ట్ర ,లాంటి ఎన్నో రాష్ట్రాలు వరదలతో కొట్టుకుపోతున్నాయి. ప్రజలకు సమాచారం ఇచ్చి అందర్నీ అప్రమత్తం చేసిన తర్వాతనే మూసి గేట్లు ఎత్తాం. బీఆర్ఎస్, బీజేపీలు బురద రాజకీయాలు మానుకోవాలి. అందర్నీ అప్రమత్తం చేసి 12 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశాం. బాధితులను పునరావస కేంద్రాలకు క్షేమంగా తరలించాం. శనివారం చాదర్ ఘాట్ బ్రిడ్జి , ఎంజీబీఎస్ బస్ స్టేషన్ పరిశీలించాం. పండగపూట ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా ఉండడానికి జేబీఎస్ ,ఉప్పల్, ఎల్బీనగర్, అరంగర్ వద్ద ప్రత్యేక పాయింట్లు ఏర్పాటు చేసి బస్సులు జిల్లాలకు తరలించాము. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి బస్సులు ఏర్పాటు చేశాం. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలు.. ప్రతిపక్షాలు అన్నీ ప్రభుత్వానికి సహకరించాలి. ప్రతిపక్షాలు ప్రజల్ని తప్పుదారి పట్టించొద్దంటూ సూచన. కుల సర్వే నిర్వహించి ప్రతి 150 ఇళ్లకు ఒక అబ్జర్వర్ ను ఏర్పాటు చేసి సర్వే చేశాం. ఉత్తమ్ కుమార్ రెడ్డి సబ్ కమిటీ చైర్మన్ గా క్యాబినెట్ ఆముదంతో శాసనసభలో బిల్లులు ప్రవేశపెట్టాం. అన్ని పార్టీలు ఏకగ్రీవ మద్దతుతో బిల్లులను గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపాం. క్యాబినెట్ ఆమోదంతోటే 42 శాతం బీసీ రిజర్వేషన్లు. సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గవర్నర్ రాష్ట్రపతులు ప్రభుత్వం పంపిన బిల్లులు మూడు నెలల లోపు ఎస్ ఆర్ నో చెప్పకపోతే చేసినట్టే అని చెప్పారు.. ఇటీవల తమిళనాడు ఉదాహరణ. బీసీ రిజర్వేషన్లతో రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బంది లేదు. రిజర్వేషన్లపై అపోహలు.. తప్పుడు ప్రచారమే. బలహీన వర్గాల కు 56% జనాభా ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎవరి హక్కులు గుంజుకోవడం లేదు.. భారతదేశంలో తమిళనాడు లో ఇప్పటికే అమలులో ఉంది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం ఇచ్చినప్పుడు 50% క్యాప్ అడ్డు రాలేదు. రిజర్వేషన్ ల ప్రక్రియలో ఎవరి ప్రమేయం లేదు. మూడ్ ఆఫ్ ద హౌస్ గవర్నర్ కి పంపాం.. గవర్నర్ వద్దకు అన్ని పార్టీలు వెళ్లి కలిసాం. మేము ఎవరి హక్కులు గుంజుకోవడం లేదు. రాజకీయంగా సామాజికంగా ఎదగడానికి తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం రాహుల్ గాంధీ హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రిజర్వేషన్ పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. న్యాయస్థానాల పైన గౌరవం ఉంది. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని భావిస్తున్నాను. కోర్టు తీర్పుని ఎవరైనా సరే గౌరవించాల్సిందే. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది.. రిజర్వేషన్లపై కొంతమంది అపోహలు ఉన్నాయి. రిజర్వేషన్లపై ఎవరి జోక్యం లేదు. రాజ్యాంగబద్ధంగా,చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేశాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.





**ఆర్టీసీ ఉన్నతాఖికారులతో మంత్రి టెలి కాన్ఫరెన్స్**

ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. లిసద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి బస్ స్టేషన్ లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఆర్టీసీ ఉన్నతాధికారులు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ శనివారం నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచామని వివరించిన అధికారులు.

## బతుకమ్మ సంబరాల్లో భాగంగా
# ఎల్బీ స్టేడియం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ

సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొన్న మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎల్బీ స్టేడియంలో బైక్, సైకిల్, స్కేటర్స్ ర్యాలీని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. సైకిల్ నడుపుతూ ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ సాగింది. సంప్రదాయ వస్త్రధారణతో బుల్లెట్ ర్యాలీలో హైదరాబాద్ విమెన్ బైకర్స్ కూడా పాల్గొన్నారు. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, టూరిజం ప్రమోషన్ లో భాగస్వాములు కావాలని మంత్రి జూపల్లి పిలుపు నిచ్చారు. ఎన్టీఆర్ స్టేడియంలో ర్యాలీలో పాల్గొన్న రైడర్స్ కు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నగరాలకు రోల్ మోడల్‌గా
# 'భారత్ ఫ్యూచర్ సిటీ' ఏర్పాటు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మీరా?న్ పేటలో 'భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ - 1 నిర్మాణాలకు శంఖుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడుతూ దిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూసేలా... ప్రపంచంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఇప్పుడు ప్రణాళికాబద్ధమైన నగరం అనగానే అందరికీ చండీఘర్ గుర్తుకొస్తుంది. రాబోయే రోజుల్లో ప్రణాళికాబద్ధమైన నగరం అంటే 'భారత్ ఫ్యూచర్ సిటీ' గుర్తుకొస్తుందన్నారు, 'లివ్ - లెర్న్ - వర్క్ - ప్లే' అనే కాన్సెప్ట్ తో పరిశ్రమలు, ఆసుపత్రులు, పాఠశాలలు, షాపింగ్ మాల్స్ అన్ని ఒకే చోట ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చేయబోతున్నామన్నారు. భావి తరాల కోసం, మన బిడ్డల కోసం, వారి బంగారు భవిష్యత్తు కోసం... ఈ రోజు మనందరం కలిసి వేస్తున్న పునాదే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ అని తెలిపారు. ఇది 'నెట్ జీరో కార్బన్ సిటీ'. ఇక్కడ పచ్చదనం ఉంటుంది, కాలుష్యం ఉండదు. పరిశ్రమలు వస్తాయి, కానీ పర్యావరణానికి ఎలాంటి హాని జరగదన్నారు. రేపటి తరాల కోసం... తెలంగాణ కోసం చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వంతో కలిసి నడవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని, మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుతున్నా. 'భారత్ ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో పాలు పంచుకుని... రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## 2026 ఫిబ్రవరిలో హైదరాబాద్ - విజయవాడ
# 8 లేన్ల రహదారి పనులు ప్రారంభం

● హైదరాబాద్ నుండి విజయవాడ రెండు గంటల్లో చేరుకునేలా అధునాతన టెక్నాలజీతో యాక్సిడెంట్ ఫ్రీ రహదారి నిర్మాణం ● త్వరలో..భారత్ ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు : మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ : హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 8లేన్ విస్తరణకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని 2026 ఫిబ్రవరిలో పనులు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుండి విజయవాడ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉండడమే కాకుండా యాక్సిడెంట్స్ ఎక్కువ జరుగుతున్న రహదారుల్లో ఒకటని మంత్రి అన్నారు. ఇప్పటికే 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసినప్పుడు ఈ అంశాన్ని గుర్తు చేశానని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు యాక్సిడెంట్ ఫ్రీ రహదారిని అందుబాటులోకి తేనున్నామని,అధునాతన టెక్నాలజీతో,పూర్తి నాణ్యతతో హైదరాబాద్ నుండి విజయవాడ కు రోడ్ నిర్మించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ 8 వరుసల రహదారి పనులు పూర్తి ఐతే హైదరాబాద్ నుండి విజయవాడకు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుండి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి 230 కి.మీ గ్రీన్ ఫీల్డ్ హైవే పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పూర్తి సానుకూలంగా ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. డిపిఆర్ ఎస్టిమేట్స్ త్వరలో పూర్తి కానున్నాయని,గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో గేమ్ చేంజర్ గా నిలవబోతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మనకు చెరువులు, మూసీ గొప్పవరం

● అంబర్పేట బతుకమ్మ కుంట ప్రారంభించిన సీఎం రేవంత్ ● జలమండలి నిర్మించిన 6 ఎస్టీపీలు ఆరంభం ● మహానగరంలో వందశాతం మురుగు నీటిని శుద్ధి చేయటమే లక్ష్యం ● నేను నష్టం చేసే వ్యక్తిని కాదు పేదల జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తున్నా



హైదరాబాద్: అంబర్ పేట బతుకమ్మ కుంటను సీఎం రేవంత్రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పాడు పడ్డ చెరువును ఏడున్నర కోట్ల రూపాయిలతో పునరద్ధరించింది హైడ్రా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహానగరంలో వందశాతం మురుగు నీటిని శుద్ధి చేసే లక్ష్యంతో అంబర్పేటలో జలమండలి నిర్మించిన 6 ఎస్టీపీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అమృత్ 2.0 పథకం కింద ఔటర్లో మరో 39 ఎస్టీపీ ప్లాంట్లకు శంకుస్థాపన చేశారు. ఆరు ఎస్టీపీలను 332 ఎంఎల్డీల సామర్థ్యంతో జలమండలి నిర్మించింది. రూ.319.43 కోట్లతో 212 ఎంఎల్డీ సామర్థ్యంతో అంబర్పేట ఎస్టీపీ నిర్మించారు. నగరంలో ఉత్పత్తి అయ్యే మురుగునీటిని శుద్ధి చేసేలా ప్రభుత్వం ఎస్టీపీలను నిర్మిస్తోంది. ఈ సందర్భంగా ఎస్టీపీల పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. బతుకుమ్మ కుంటలో బతుకమ్మ నిమజ్జనం చేసే ప్రాంతాన్ని సీఎం రేవంత్ పరిశీలించిన తర్వాత ప్రారంభించారు. తదుపరి బతుకమ్మ కుంటకు ప్రత్యేక పూజలు చేశారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా బతుకమ్మ కుంటలో స్వయంగా మొదటి బతుకమ్మను వదిలటంతో పాటు. బతుకమ్మకు చీర, సారె అందజేశారు సీఎం .ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' "హైడ్రా ఆలోచన చేసినప్పుడు ప్రారంభంలో నన్ను విమర్శించారు. ఒక గొప్ప పనికి శ్రీకారం చుట్టినప్పుడు విమర్శలు సహజం. హైదరాబాద్కు చెరువులు, మూసీ నది గొప్పవరం. కానీ, చెరువులు, మూసీ నది కబ్జాకు గురై వరద సమస్య పెరిగింది. మూసీ అంటే.. మురికికూపం అన్నట్లుగా తయారైంది. మూసీ పరివాహకంలోని పేదల పట్ల నాకు అవగాహన, సానుభూతి ఉంది. పేదలకు మేలు చేయాలనే భావిస్తాను కానీ, నష్టం చేసే వ్యక్తిని కాదు. పేదల జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తున్నాం. మీరంతా సహకరిస్తేనే.. మీరు, మేము కోరుకున్నది సాధ్యం అవుతుంది. హైటెక్ సిటీ ప్రాంతంలో తుమ్మిడికుంట కూడా ఆక్రమణకు గురైంది. తెలిసో ..తెలియకో.. హీరో నాగార్జున చెరువున్న భూమిలో కన్వెన్షన్ హాల్ కట్టారు. హైడ్రా కూల్చిన తర్వాత, వివరాలు చెప్పిన తర్వాత నాగార్జున వాస్తవం గ్రహించారు" అని రేవంత్రెడ్డి అన్నారు. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జిహెచ్ఎంజి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.






# 29న సరూర్ నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ

● గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించే దిశగా 10 వేల మందితో బతుకమ్మ వేడుక ● హాజరుకానున్న మంత్రులు జూపల్లికృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో బతుకమ్మ కీర్తిని ప్రపంచానికి చాటేలా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సో చోటు దక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నెల 29న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్లోని సరూర్ నగర్ స్టేడియంలో పదివేల మంది మహిళల సమక్షంలో అతి భారీ స్థాయిలో బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లికృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, హాజరుకానున్నారు.



"ఎంత చదివినా జీవితాన్ని అర్థం చేసుకోవడమే అసలైన విజ్ఞానం."
- వెంపటి చినసత్యం



"విజయం అంటే ఎప్పుడు పడిపోవడం కాదు, పడిన ప్రతిసారీ లేచే ధైర్యం."
- ఎపిజే అబ్దుల్ కలాం



"నీ పని నువ్వే ప్రేమగా చేయాలి, అప్పుడే అది గొప్ప ఫలితాన్ని ఇస్తుంది."
- కొనిదెల చిరంజీవి

# టీ-చిప్ సెమీకాన్ కానిస్టిట్యూషన్ సమ్మిట్ ఘనవిజయం

● 18 విశ్వవిద్యాలయాలు, కళాశాలలు టీ-చిప్‌తో ఒప్పందాలు ● ఐఐటీ హైదరాబాద్ తొలి స్వదేశీ చిప్ ఆవిష్కరణ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సెప్టెంబర్ 27-28 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన టీ-చిప్ సెమీకాన్ కానిస్టిట్యూషన్ సమ్మిట్ 2025 విజయవంతంగా ముగిసింది. భారత్‌లో సెమీకండక్టర్ రంగ భవిష్యత్తుకు మార్గం చూపే మొదటి సెమీకాన్ రూపకల్పనకు ఈ సదస్సు వేదికైంది. ఇందులో టాలెంట్, డిజైన్, మాన్యుఫాక్చరింగ్, అప్లికేషన్స్ అనే నాలుగు స్తంభాల వ్యూహంతో సమగ్ర ఎకోసిస్టమ్ రూపొందించడానికి ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. ఆరంభ సమావేశానికి తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ ఈటల రాజేందర్, డిప్యూటీ స్పీకర్ జండా ప్రకాశ్, మాజీ ఐటీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హాజరయ్యారు. తెలంగాణను భారత సెమీకండక్టర్ విప్లవానికి లాంచ్‌ప్యాడ్‌గా నిలపాలన్న దృక్పథాన్ని వారు ఉటంకించారు. ఈ సమ్మిట్‌లో ఒక ప్రధాన ఆకర్షణగా 18 విశ్వవిద్యాలయాలు, కళాశాలలు టీ-చిప్‌తో అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. వీటి ద్వారా విద్యార్థులకు చిప్ డిజైన్ ల్యాబ్స్, శిక్షణ కార్యక్రమాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, అంతర్జాతీయ పరిశోధనల్లో భాగస్వామ్యం కల్పించనున్నారు. అంతర్జాతీయ స్థాయిలోనూ విశేష భాగస్వామ్యం లభించింది. నేషనల్ యాంగ్ మింగ్ చియావ్ టంగ్ యూనివర్సిటీ , తైవాన్ సెమీకండక్టర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ , ఏ ఆర్ ఏం టెక్నాలజీ సీఈఓ సి.సి. చాంగ్ తదితరులు పాల్గొని భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ స్వదేశీ చిప్‌ను ఆవిష్కరించింది, ఇది భారత డిజైన్ సామర్థ్యాలకు మైలురాయి. రెండు రోజులపాటు జరిగిన చర్చల్లో చిప్ టాక్స్, ఎంఓయూ సంతకాలు, అవార్డులు, నెట్‌వర్కింగ్ సెషన్లు జరిగాయి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 15 లక్షల సెమీకండక్టర్ నిపుణుల కొరత, అందులో భారత్‌లోనే 85 వేల మంది నిపుణులు అవసరమని అంచనాలు వెల్లడి అయ్యాయి.

ప్రారంభ ప్రసంగంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ

"టీ-చిప్ ద్వారా తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌పై నిలిపేందుకు శ్రీ సందీప్ కుమార్ మక్తాలా చేస్తున్న కృషి అభినందనీయం. ప్రతిభ నుంచి ఫ్యాబ్ వరకు సమగ్ర ఎకోసిస్టమ్ నిర్మించాలన్న ఆయన దృష్టి సమయోచితమైంది. తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది," అన్నారు.

సమ్మిట్ ముగింపు సందర్భంగా టీ-చిప్ చైర్మన్ శ్రీ సందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ..."ఈ సమ్మిట్ మలుపుతిప్పింది. 18 విశ్వవిద్యాలయాలు ముందుకొచ్చి, గ్లోబల్ లీడర్స్ తమ మద్దతు తెలిపి, ఐఐటీ హైదరాబాద్ తొలి చిప్‌ను ఆవిష్కరించడంతో, 'సెమీకాన్ కానిస్టిట్యూషన్' ఇక ఆలోచన కాదు ఒక ఉద్యమం. తెలంగాణ ప్రారంభ వేదిక, కానీ ఈ ప్రయాణం భారత్ నుంచి ప్రపంచానికి విస్తరించనుంది," అన్నారు. ఈ విజయవంతమైన కార్యక్రమానికి (తెలంగాణ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సార్టియం), స్ప్రింగ్ సెమీ తో పాటు టీ-చిప్ బృందంలోని వంశీ అనంగినేని, బాలకొండయ్య కీలక పాత్ర పోషించారు. వీరి కృషితో హైదరాబాద్ భారత సెమీకండక్టర్ రోడ్‌మ్యాప్‌కు కేంద్ర బిందువైంది.

## ఘనంగా మలయాళీ 13వ ఓనం వేడుకలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి ... ప్రముఖ మలయాళీ సంస్థ అయిన ఆత్మ మలయాళీ సేవా సమితి తన 13వ ఓనం వేడుకలను సెప్టెంబర్ 28, 2025న మధ్యాహ్నం 2.30 గంటల నుండి సికింద్రాబాద్ బోవెన్‌పల్లిలోని యం యం ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన లోక కేరళ సభ సభ్యుడు, వరల్డ్ మలయాళీ కౌన్సిల్ గ్లోబల్ వైస్ చైర్మన్ మరియు కన్నట్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈఓ కన్నట్ సురేంద్రన్ మా ముఖ్య అతిథిగా హాజర యారు. ఈ సందర్భంగా ఇతర విశిష్ట అతిథులుగా ఇన్‌క్రెడిబ్ ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి ఈ ఓ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ నెడుంగాడి, వాస్కో సైంటిఫిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వినోద్ మీనన్, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఓమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కె. గోపి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మరియు సామాజిక కార్యకర్త సి.జి. చంద్ర మోహన్‌ను మాజీ కార్యదర్శి కె.కె. రాజేష్ జ్ఞాపకార్థం ఐకాన్ ఆఫ్ ది డికేడ్ అవార్డుతో సత్కరించాడు. అలాగే, ప్రొఫెషనల్ కొరియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ థామస్ జాన్ మరియు వాసోకో సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ శ్వాసు మీనన్‌లకు బిజినెస్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి, 12వ తరగతి మరియు యూ జీ కోర్సుల విద్యారంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అత్యుత్తమ విద్యార్థుల అవార్డుల ప్రదానోత్సవం కూడా జరేగింది. సాంస్కృతిక కార్యక్రమాలు మహిళా విభాగంచే కేరళ సాంప్రదాయ నృత్య రూపం అయిన తిరువతిర కలితో ప్రారంభావించారు ఈ కార్యక్రమంలో ముఖ్యాంశం కళామండలం శివదాస్ మరార్ బృందంచే పాండి మేళం, తరువాత ప్రసిద్ధ బహుభాషా గాయకుడు శ్రీ మధు బాలకృష్ణన్ %డ% బృందంచే సంగీత ము నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ రాజుచే సాంప్రదాయక గొప్ప ఓనం సధ్య తో నిర్వహించినది ఆత్మ మలయాళీ సేవా సమితి తరపున సిజి చంద్రమోహన్ కమలాక్ష కురుప్ బి.ఎన్. అజయ్‌కుమార్ సుధీష్ కుమార్ చైర్మన్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రటరీ జనరల్ కన్వీనర్ అతిథులుగా ఇన్‌క్రెడిబ్ ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ కుమార్ నెడుంగాడి, వాస్కో సైంటిఫిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వినోద్ మీనన్, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఓమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కె. గోపి పాల్గొన్నారు.




## కాంగ్రెస్ గ్యారెంటీల మోసాన్ని బాకీ కార్డులతో ఎండగడతాం

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు ● ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువన్న భ్రమల్లో రేవంత్ సర్కార్ ఉంది ● హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే అద్భుత అవకాశం ● జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో తెలంగాణ ప్రజలకు వచ్చింది ● జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు ● జుబ్లిహిల్స్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్నది టూరిస్టు మంత్రులు ● ఎన్నికలు అయిపోగానే మంత్రులు, సామంతులు అందరూ గాయబ్ అవుతారు ● జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట సమత కాలనీలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంచిన కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ, తాము చెప్పిన మాయమాటలను మరిచిపోతారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు అన్నారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డితో కలిసి ఆయన బాకీ కార్డులను అందజేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను, ప్రజలకు పడ్డ బకాయిలను బాకీ కార్డు ఉద్యమంతో గుర్తుచేస్తామన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్పేట, సమత కాలనీలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ మైనారిటీ నేతలతో కలిసి విస్తృతంగా పర్యటించిన కేటీఆర్, ఇంటింటికీ తిరుగుతూ 'కాంగ్రెస్ బకాయి కార్డు'లను ప్రజలకు అందించి, కాంగ్రెస్ మోసపూరిత పాలనను వివరించారు. దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో చెంప పెట్టు లాంటి సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్ కు ఘనస్వాగతం పలికారు. కేటీఆర్ ను కలవడానికి యువత భారీగా తరలివచ్చింది. ఇంటింటికి బాకీ కార్డులు పంచిన కేటీఆర్ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

"కేసీఆర్ ప్రభుత్వంలో పారిశుద్ధ్య పనులు రోజూ జరిగేవి అయితే ఇప్పుడు చెత్త తీసేవారే కరువయ్యారు. మురుగునీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కరెంట్ కోతలు మళ్లీ మొదలయ్యాయి, ఇన్వర్టర్లు కొనుక్కుంటున్నాం" అని పలువురు మహిళలు, పెద్దలు కేటీఆర్ తో తమ ఆవేదన పంచుకున్నారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న కేటీఆర్, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "మాకు కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పనితీరు మీద పూర్తి నమ్మకం ఉంది. జూబ్లీహిల్స్‌లోనే కాదు, రాబోయే ఎన్నికల్లోనూ మీరే విజయం సాధిస్తారు" అని పెద్దలు కేటీఆర్ను ఆశీర్వదించారు. పలువురు ఆయన్ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, అరచేతిలో స్వర్గం చూపించి ఓట్లు దండుకున్న కాంగ్రెస్, 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి 700 రోజులైనా ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి, ఇప్పటికి ఒక్కో మహిళకు రూ.55,000 బాకీ పడ్డారని చెప్పారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇవ్వకుండా ఒక్కొక్కరికి రూ.44,000 బాకీ ఉన్నారని తెలిపారు. అలానే విద్యార్థులకు స్కూటీ ఇవ్వలేదు కానీ, రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మోసాలన్నింటినీ గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజలను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే అద్భుత అవకాశం జూబ్లీహిల్స్ ప్రజలకు వచ్చిందన్నారు కేటీఆర్. ఇప్పుడు బుద్ధి చెప్పకపోతే మరో మూడేళ్లపాటు వారి అరాచకాలకు అడ్డే ఉండదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాగంటి గోపినాథ్ సతీమణి సునీతను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కులమతాలకు అతీతంగా తెలంగాణలోని సబ్బండ వర్ణాలు, కేసీఆర్నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని చెప్పారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అసలు అభివృద్ధే జరగడం లేదని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి వ్యాసం రాస్తే, తన నియోజకవర్గానికి ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు వంద కోట్లు ఇచ్చి ఆదుకోవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఏకంగా ప్రపంచ బ్యాంకుకే లేఖ రాశారని కేటీఆర్ చెప్పారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఎలా ఉందో చెప్పడానికి ఈ రెండు ఉదాహరణలు చాలన్నారు. జూబ్లీహిల్స్ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ మంత్రులంతా టూరిస్టులే అన్న కేటీఆర్, ఎన్నికలు అయిపోగానే వాళ్లంతా గాయబ్ అవుతారన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునేది బీఆర్ఎస్ నేతలే అని స్పష్టం చేశారు. 'ప్రజెంట్ సిటీ' వరదలతో మునుగుతుంటే, దోమలతో జనం ఇబ్బందులు పడుతుంటే, 'ఫ్యూచర్ సిటీ' కడతానని సిఎం రేవంత్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవిష్యత్ తరాలే ఫ్యూచర్ సిటీని అద్భుతంగా నిర్మించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉన్న మెట్రోను రద్దుచేసి జనం లేని ఫ్యూచర్ సిటీకి కొత్త మెట్రో కడతాననడం రేవంత్ రెడ్డి చావు తెలివితేటలకు నిదర్శనమని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# దివ్యాంగులకు పరికరాల్ని పంపిణీ చేసిన కిషన్ రెడ్డి

### గతంలో ఎవరు ఎవరితో కలిశారో బీఆరెస్ సమాధానం చెప్పాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ నియోజకవర్గం అమీర్పేట్ నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్ లో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం దివ్యాంగులకు పరికరాల్ని పంపిణీ చేసిన కిషన్ రెడ్డి అనంతరం మీడియతో మాట్లాడారు . ఈ రోజు ప్రధాని మోదీ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలతో కలిసి వీక్షించడం జరిగింది . ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు ఈనెల 17వ తేదీ నుంచి గాంధీ జయంతి వరకు సేవా పక్షం పేరుతో దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం . ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళలకు ఆరోగ్య పరీక్షలు మాస్టర్ హెల్త్ చెకప్ లు దివ్యాంగులకు చెకప్ లు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కి వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలు స్వచ్ఛభారత్ పేరుమీద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం . స్కూల్లో టాయిలెట్ క్లీనింగ్ మిషన్ పంపిణీ దివ్యాంగులకు అన్ని రకాల పరికరాల్ని పంపిణీ చేయడం జరుగుతుంది . ఒక్క హైదరాబాద్ నగరంలో రెండు కోట్ల విలువైనటువంటి దివ్యాంగులకు పరికరాన్ని పంపిణీ చేస్తా ఉన్నాం . ఇప్పటికే గత రెండు నెలల నుంచి అసెస్మెంట్ క్యాంప్స్ నిర్వహిస్తున్నాం, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, దివ్యాంగులు చదువుకోవడానికి మొబైల్ ఫోన్స్ ఇలా అన్ని రకాల ఎక్విప్మెంట్స్ వారికి పంపిణీ చేస్తున్నాం నేటి నుంచి వచ్చే నెల 2తేదీ గాంధీ జయంతి వరకు ఈ పంపిణీ ఈ కార్యక్రమాలు అన్ని ప్రాంతాల్లో కొనసాగుతాయి దేశవ్యాప్తంగా పార్టీ తరపున వివిధ ప్రాంతాల్లో వివిధ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో కూడా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా లక్షల మంది ప్రజలు రక్తదానం చేస్తున్నారు గిన్నిస్ రికార్డు కూడా నమోదు కావడం జరిగింది .

ఎవరికి పడితే వాళ్లకు..ఏది నోటికొస్తే అది మాట్లాడే వాళ్ళకి సమాధానం చెప్పేందుకు మేము సిద్ధంగా లేము దేశవ్యాప్తంగా ఆయా సంస్థలు రైడ్స్ నిర్వహిస్తుంటాయి అవి ఎక్కడ నిర్వహించాలి ఎవరిపైన దాడి చేయాలనేది ఆ సంస్థ యొక్క బాధ్యత అది ఆ సంస్థలే చూసుకుంటాయి మా ప్రభుత్వానికి మాకు ఎలాంటి సంబంధం లేదు అవగాహన లేకుండా మాట్లాడడం దురదృష్టకరం గతంలో ఎవరు ఎవరితో కలిశారో బీఆరెస్ సమాధానం చెప్పాలి ఎవరితో ఎవరు కలిసి ఎవరు మంత్రి పదవులు అనుభవించారో వారి తండ్రి కేసీర్ ఎవరితో కలిసి మంత్రి పని అనుభవించాడు వాళ్ళు చెప్పాలి హరీష్ రావు రాష్ట్రంలో మంత్రి పదవి వెలగబెట్టిందు వారి పార్టీ మంత్రి పదవులు తీసుకుంది కానీ బిజెపి ఈ రాష్ట్రంలో ఏ రోజు ఎవరితో కలిసిన చరిత్ర లేదు భవిష్యత్తులో కూడా కలవదు ఎవరితో కలవాలి ఎవరితో కలవద్దని కేటీఆర్ రేవంత్ రెడ్డి మాకు సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం మాకు లేదు మేమేంటో బిజెపి పార్టీ సిద్ధాంతం ఏంటో బిజెపి పార్టీ కున్న లక్ష్యం ఏంటో దేశం పట్ల రాష్ట్రాల పట్ల ప్రజల పట్ల మా కమిట్మెంట్ ఎంటో ప్రజలకు తెలుసు టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య సమన్వయకర్త ఎంఐఎం అసదుద్దీన్ అని ప్రజలకు తెలుసు రెండు పార్టీలు నడిపిస్తుంది తెల్ల కాగితం పై రాసిస్తా.. గతంలో కలిశారు భవిష్యత్తులో మళ్ళి కలిసి పనిచేస్తారు మాకు మీరు నీతులు చెప్పొద్దు బిజెపి బీఆర్ఎస్ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బిజెపి కాంగ్రెస్ ఒకటే అని కేటీఆర్ మాట్లాడుతున్నారంటే తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో మేము అధికారంలోకి రాబోతున్నామనే భయం వారి మాటల్లో కనిపిస్తుంది అందుకే వారు అనవసరమైన రాజకీయ విమర్శలతో రాద్ధాంతం చేస్తున్నారు మేము ఎవరితో కలవం ఒంటరిగానే మా భవిష్యత్తు ప్రయాణం ఉంటుంది తమిళనాడులో జరిగిన ఘటన దురదృష్టకరం చనిపోయిన కుటుంబాలకు సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను రాజకీయ పార్టీలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు ఓ ప్రణాళిక బద్ధమైన కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లాలి ఇలాంటి కార్యక్రమాలకు అనుమతి ఇచ్చే సంస్థలు కూడా తగిన జాగ్రత్తలు సూచనలు చేయాలి ప్రభుత్వాలు కూడా సూచనలు చేయాలి.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బిజెపి డోర్ టు డోర్ పనిచేస్తుంది క్షేత్రస్థాయిలో అందరికంటే ముందు నుంచి బీజేపీ పోలింగ్ బూత్ స్థాయి నుంచి ప్రజల్ని కలుస్తున్నాం నేను కూడా వ్యక్తిగతంగా పర్యటిస్తున్నాను అనేక పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం గతంలో కాంగ్రెస్ బిజెపిలకు అధికారం ఇచ్చిన జూబ్లీహిల్స్ ప్రజలు ఈసారి బిజెపికి పట్టం కట్టాలని భావిస్తున్నారు గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నేడు అధికారాన్ని చలాయిస్తున్న కాంగ్రెస్ పార్టీ కనీసం మౌలిక వసతుల్ని కల్పించలేదు మంచినీటి సౌకర్యం, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించలేదు కనీసం వీధిలైట్లను వేయలేదు కాంగ్రెస్ ఇచ్చినటువంటి ముఖ్యమైన హామీలు ఇప్పటివరకు నెరవేర్చలేదు పెన్షన్స్, మహిళలకు 2500 నిరుద్యోగులకు ఇచ్చిన హామీల నెరవేర్చలేరు మోదీ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఐదు కిలోల బియ్యం ఇస్తుంటే సన్న బియ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి బొమ్మేసుకుని బస్తాల్ని పంపిణీ చేస్తున్నాడు బస్తీ దావఖానాల్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది పొదుపు సంఘాలకు నిరుద్యోగ యువతకు చిరు వ్యాపారులకు ముద్ర లోన్స్ ఇస్తుంది కేంద్ర ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ప్రజలకు వెలగబెట్టింది ఏమీ లేదు జూబ్లీహిల్స్ ప్రజలకు ఈ రెండు పార్టీలపై నమ్మకం లేదు రెండు పార్టీలు కూడా మజిలీస్ మద్దతుతో గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయి మజిలీస్ మోచేతి నీళ్లు తాగే సాంప్రదాయం ఈ రెండు పార్టీలదే మజిలీస్ పార్టీ ధైర్యం తోటే ఈ రెండు పార్టీలు తెలంగాణలో రాజకీయాలు చేస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని జూబ్లీహిల్స్ ప్రజల్ని మభ్యపెట్టి మజిలీస్ మద్దతుతో మళ్ళీ గెలవాలనే ప్రయత్నం చేస్తున్నాయి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు కానీ ప్రజలు బిజెపికి పట్టం కట్టేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు ఈ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయం బిజెపి భవిష్యత్తులో బిజెపి అధికారంలోకి రావాలని తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ ప్రజలు కోరుకుంటున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

## బతుకమ్మ ఫిల్మ్ మేకింగ్ ఎంట్రీలకు గడువు పొడిగింపు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ చాలెంజర్స్ కాంపిటీషన్" కోసం ఎంట్రీల సమర్పణ గడువును అక్టోబర్ 5, 2025 వరకు పొడిగించాలని తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఇప్పటికే ఈ పోటీకి అత్యంత సానుకూల స్పందన వచ్చిందని, ఈ పొడిగింపు 40 ఏళ్లలోపు యువ చిత్రనిర్మాతలకు అదనపు అవకాశాన్ని కల్పిస్తుందని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డీ ప్రియాంక తెలిపారు. ఆసక్తిగల చిత్రనిర్మాతలను ఈ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత సమయానికి తమ ఎంట్రీలను సమర్పించాలని ఒక ప్రకటనలో కోరారు.

## గిన్నిస్ రికార్డ్స్ దక్కించుకోనే

### లక్ష్యంగా బతుకమ్మ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో బతుకమ్మ పండుగను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు సిద్ధమైంది. ప్రపంచం మొత్తం దృష్టిని ఆకర్షించేలా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో చోటు దక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నెల 29న హైదరాబాద్లోని సరూర్ నగర్ స్టేడియంలో పదివేల మంది మహిళల సమక్షంలో అతి భారీ స్థాయిలో బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ కార్యకర్మణ రాష్ట్ర పర్యాటక అభివృధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లూరు క్రాంతి తో పాటు ఉపేందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఇతర పర్యాటక అధికారుకు పర్యవేక్షించారూ.

## గ్రూప్ -2 ఫలితాలు విడుదల

● 783 పోస్టులకు 782 మంది ఎంపిక.. భర్తీకాని ఒక పోస్టు
● పరీక్షలు నిర్వహించిన 10 నెలల్లోనే ఫలితాలు
● గ్రూప్-1 ఇష్యూ లేకుంటే ఇంకా ముందుగానే ఫలితాలు ప్రకటించేవాళ్లం టీఎస్పీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః టీఎస్పీఎస్సీ గ్రూప్-2 ఫలితాలను విడుదల చేసింది. ఈ మేరకు టీఎస్పీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం వివరాలు వెల్లడించారు. మొత్తం 783 పోస్టులకు నోటిఫికేషన్ జారీ కాగా, 782 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదని ఆయన తెలిపారు. "పరీక్షలు నిర్వహించిన 10 నెలల్లోనే ఫలితాలను ప్రకటించగలిగాం. గ్రూప్-1 సంబంధిత సమస్యలు ఎదురుకాలేకపోతే ఇంకా ముందుగానే ఫలితాలను విడుదల చేసేవాళ్లం" అని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. గ్రూప్-2 కోసం 5 లక్షల 51 వేల మంది దరఖాస్తు చేసుకోగా, పరీక్షలకు హాజరైన వారిలో 2 లక్షల 36 వేల మంది క్వాలిఫై అయ్యారని చైర్మన్ తెలిపారు. ఈ ఏడాది మార్చి 11న జిఆర్ఎల్ ప్రకటించి, అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించినట్లు ఆయన గుర్తుచేశారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, 2022లోనే గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలైంది. దాదాపు మూడు సంవత్సరాల ప్రక్రియ అనంతరం అభ్యర్థుల ఎదురు చూపులకు ముగింపు లభించింది.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

**AU SMALL FINANCE BANK LIMITED**
**(A SCHEDULED COMMERCIAL BANK)**
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001, రాజస్థాన్, (ఇండియా)
(CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002" కింద షెడ్యూల్డ్ **కమర్షియల్ బ్యాంక్ అయిన AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002తో చదవబడిన సెక్షన్ 13 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద సంతకం చేసిన వ్యక్తి 17/05/2025 తేదీన Ref నెం.: **CB/SAR/13-2/BB/MAY-2025/12** లోన్ ఖాతా నం. 6666666666180813 ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత/గ్యారంటర్లు/మోర్ట్‌గాగర్స్ SLN **ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్** ద్వారా దీని **డైరెక్టర్లు శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీ మోడిగారి వెంకటేశ్వర్లు, (రుణగ్రహీత) మోడిగరీ ఓబులేష్** S/o **శ్రీ ఓబులేష్ మోడిగిరి (గ్యారంటర్/తనఖాదారుడు), శ్రీమతి మోడిగిరి అనూరాధ** W/o **శ్రీ మోడిగిరి ఓబులేష్ (గ్యారంటర్/తనఖాదారుడు), శ్రీ మోడిగిరి వెంకటేశ్వర్లు** S/o **శ్రీ మోడిగిరి ఓబులేష్ (గ్యారంటర్), శ్రీ మోడిగారి వెంకటేశ్వర్లు** S/o **శ్రీ ఓబులేష్ మోడిగారి (హామీదారు) గతంలో శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీలుగా పిలువబడే** SLN **ప్రాజెక్ట్స్, దాని భాగస్వాములు శ్రీ మోడీగిరి ఓబులేష్ & శ్రీమతి మోడీగిరి అనురాధ (గ్యారంటర్/తనఖాదారు)** ద్వారా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని రుణం కోసం తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. **ఖాతా నంబర్. 66666666666180813** ద్వారా **రూ. 24,17,97,406/- (ఇరవై నాలుగు కోట్ల పదిహేడు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల ఆరు రూపాయలు మాత్రమే) 17-05-2025** నాటికి మొత్తం బకాయిలు (ఇందులో అసలు, వడ్డీ, జరిమానాలు మరియు అన్ని ఇతర ఛార్జీలు ఉన్నాయి) మరియు నోటీసు తేదీ/అందుకున్న తేదీ నుండి 60 రోజుల్లోపు పూర్తిగా చెల్లించే వరకు వడ్డీ మరియు ఛార్జీలు చెల్లించాలి.

రుణగ్రహీత/ తనఖాదారుడు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **2025 సెప్టెంబర్ 24**న పేర్కొన్న నిబంధనలలోని సెక్షన్ 13(4)తో చదవబడిన చట్టంలోని నిబంధన 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత/ తనఖాదారునికి మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.

"సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు".

ముఖ్యంగా రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి. **ఖాతా నంబర్ 66666666666180813 రుణ మొత్తానికి 23 సెప్టెంబర్ 2025 నాటికి రూ. 25,85,70,799/- (ఇరవై ఐదు కోట్ల ఎనభై ఐదు లక్షల డెబ్బై వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు పూర్తి చెల్లింపు వరకు దానిపై మరిన్ని వడ్డీ మరియు ఖర్చులు.

**స్థిరాస్తి వివరణ**

1. ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, స్వతంత్ర ఇల్లు నిల్లా నం. 19 కలిగి ఉంది, 483.33 చదరపు గజాలు కలిగి ఉంది. విల్లా/ప్లాట్ నం. 19 కలిగి ఉంది, ఇది సర్వే నం. 80/A లో "సైప్రస్ పామ్స్" అని పిలువబడే గేటెడ్ కమ్యూనిటీలో భాగం, ఇది తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, హఫీజ్‌పేట్ గ్రామంలో ఉంది. శ్రీ మోడీగిరి ఓబులేష్ మరియు శ్రీమతి మోడీగిరి అనురాధ యాజమాన్యంలో ఉంది. సరిహద్దులు: -
**తూర్పు: విల్లా నం. 18, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: విల్లా నం. 20**

2. ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, స్వతంత్ర ఇల్లు నిల్లా నం. 84, 429.16 చదరపు గజాల ప్రకటన కలిగి ఉంది, సర్వేలో "సైప్రస్ పామ్స్" అని పిలువబడే గేటెడ్ కమ్యూనిటీలో భాగం. నం. 80/A, తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం, హఫీజ్‌పేట్ గ్రామంలో ఉంది. శ్రీ మోడీగిరి ఓబులేష్ మరియు శ్రీమతి మోడీగిరి అనురాధ యాజమాన్యంలో ఉంది. సరిహద్దులు: -
**తూర్పు: విల్లా నం. 79, పడమర: రోడ్డు, ఉత్తరం: విల్లా నం. 85, దక్షిణం: విల్లా నం. 83**

3. ఆ ఆస్తి మొత్తం భాగం మరియు పార్శిల్, ఫ్లాట్ నం. 1504, 1695 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ప్రాంతం. టవర్ నం. 18, 15వ అంతస్తు/ 15వ స్థాయిలో "ప్రజయ్ మెగాపోలిస్" అని పేరు పెట్టబడిన భవనం, సర్వే నం. 78, హఫీజ్‌పేట్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, GHMC శేరిలింగంపల్లి సర్కిల్ కింద, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా. శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీస్ యాజమాన్యంలో ఉంది, ప్రస్తుతం మెస్సర్స్ SLN ప్రాజెక్ట్స్ అని పిలుస్తారు. సరిహద్దులు: -
**తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ & ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై**

4. ఆ భాగం మరియు పార్శిల్ ఆస్తి మొత్తం, ఫ్లాట్ నం. 104, 1695 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ప్రాంతం. "ప్రజయ్ మెగాపోలిస్" అని పేరు పెట్టబడిన మరియు శైలిలో ఉన్న భవనం యొక్క మొదటి అంతస్తు/2వ స్థాయిలో ఉన్న టవర్ నంబర్ 18, తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, GHMC శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి మండలం, హఫీజ్‌పేట్ గ్రామంలోని సర్వే నంబర్ 78 వద్ద ఉంది. శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీల యాజమాన్యంలో ఉంది, ప్రస్తుతం మెస్సర్స్ SLN ప్రాజెక్ట్స్ అని పిలుస్తారు. సరిహద్దులు కింద: -
**తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ & ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై**

తేది : **24/09/2025**
స్థలం : రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# 'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం



## విశ్వనరుడు



"వడగాల్పు నా జీవితమైతే
వెన్నెల నా కవిత్వమంటూ" ప్రకటించి,
కవిత్వాన్నే ఆయుధంగా మలచుకొని,
దాని కేంద్రబిందువుగా స్త్రీని చేసుకొని,
వారి మూకీ భాష్పాలకు నోరిచ్చి,
రచ్చకెక్కించి,ఖడ్గాలుగా మార్చి
మూఢాచారాలపై తిరగబడి,
కవిత్వానికి ఒక తత్వముండాలి,
దానికొక అర్థముండాలంటూ
కావ్యశిల్పంకన్నా
అభిప్రాయ ప్రకటననే పరమావధిగా
చేసుకొని,
సంఘసంస్కరణ కావ్యలక్షణంగా,
మానవత్వం, హేతువాద, కరుణరసాలు
కవితావస్తువులుగా కలిగి,
సామాజిక ప్రయోజనం ఆశించి
తన ఆవేదనల్ని,అనుభవసంవేదనల్ని
కవిత్వంగా రంగరించిన
సహనశీలి, శాంతమూర్తి,
మధుర శ్రీనాధ "జాషువా" కవితామాధుర్యం
ఆస్వాదించాలంటే, ఆ మందాకినిలో
మునకలేయాల్సిందే,అనుభవించాల్సిందే.
పేదరికం,కులమతభేదాల్ని గురువులుగా,
సౌర్యం,స్థైర్యం,ఆత్మాభిమానం
సొత్తులుగా కలిగి,
ఛీత్కారాలు ఎదురైన చోటే
సత్కారాలొంది
సాహితీ అపరబ్రహ్మగా పేరొంది,
ఆచరణలో నాస్తికుడుగా దృగ్గోచరమైనా
కావ్య రచనలో ఆస్తికుడుగా దర్శనమిచ్చి,
పరిణామదశలో "విశ్వనరుడైన"
"గుర్రం జాషువా"
ఎందరో కవులకు "దివిటీ" "బావుటా".

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**

## నాన్న.. నాన్న



ఓ మంచి నాన్న
త్యాగలెన్నో చేసిన నాన్న
నీ చేతితో నడక నేర్పావు
నీ కళ్ళతో ప్రపంచాన్ని చూపావు
నీ కౌగిలి మాకు దేవాలయ లోగిలి
నీ తనువు మా ఉన్నతికి సోపానం
నీవు నింగిలో సూరుడవి
నేలపై నడిచే నక్షత్రనవు,
ప్రత్యక్ష దైవానవి
నాన్న అన్న నీ పిలుపు
ముక్కోటి దేవతల తలపు
నీ నెత్తురు మా జీవితచమురు
మా హృదయ ద్వారపు దేవుడువు
మా కష్టాలకు నీ కంటిలో చెమ్మ
మా సంతోషమే నీ పంచ భక్ష్య పరమాన్నలు
మా ఆనందం నీకుచిరాయువు
మా ఎదుగుదలే నీకు ప్రాణం
మా సుఖమే నీకు ఊపిరి
మా వికాసమే నీకు విశ్వం
మా ఆశే నీకు పంచప్రాణాలు
చీకుచింత లేని మా ప్రయాణం నీ వరం
నువ్వే మా ఆశ, శ్వాష, ఘోష, భాష
నీ నడక మా నడత
నీ నమ్మకం మా జీవితం
నువ్వు మా సర్వం, స్వరం
నువ్వే మా ఆత్మవిశ్వాసం
నువ్వే మా అమ్మకు చిరునామా
నువ్వే లేని ఈ నేల సూర్యుడు లేని ఆకాశం
నీ చింత మాకు శాపం
విలువలకు ప్రతిరూపం
సంస్కారమూర్తివి
గ్రంధానివి, సుగంధానివి
మా పాఠశాలకు ప్రధాన పంతులవి
మా బతుకు బాటవి
మా ప్రఖ్యాతివి, విఖ్యాతివి
నీ నరాన పొంగు రక్తం
మా అభివ్యక్తం
నీ తనువు మా అణువణువూ
బ్రహ్మ బొమ్మకు ప్రాణం పోసిన దేవదేవుడువు
ఆది దేవుడువు, జీవుడువు
అనాది ప్రపంచానవు
మా బతుకు పుస్తకంలో ప్రతీ అక్షరం నీవు
మా నవ్వు పువ్వు నువ్వు
మా హాసపు ధ(ద )రహాసనివి
మా శక్తివి, యుక్తివి నువ్వు
మా తటాక ప్రతిబింబం నువ్వు
నువ్వే నువ్వు నీ లాంటి మనిషి
ఈ జగతిన లేదు
నాన్న.... నాన్న....
నీ చల్లని చూపే
కోటి వరాల మోపు
నాన్న.... నాన్న...
నీ బిడ్డలం మన్నించు, క్షమించు,
దీవించు, ఊగించు, పాలించు, లాలించు,
ఆడించు, పాడించు, గెలిపించు,
నవ్వించు,కవ్వించు,
మరు జన్మనీయు
నీ సేవలో తరిస్తాం, మురుస్తాం.
ఆనందపు జల్లు కురుపిస్తాం.

**రాళ్లబండి సంగం నాయుడు**
**9490935258**

## శ్రమ మొగ్గలు



అహం వల్ల ఏర్పడే అంధకారం
అసలు చీకటికన్నా ప్రమాదకరం
మస్తిష్కపు కాంతిని వెలిగించాలి
మనం ముందుకు వెళ్ళాలంటే
నిన్నటి బరువు మోయకూడదు
కాలమనే గడియారమే గుణపాఠం
నీటిని వీడితే చేపకు బ్రతుకుండదు
నీతిని వీడితే మనిషికి విలువుండదు
బ్రతకాలని కోరిక బలంగా ఉండాలి
నీరెండు చేతుల ప్రార్థన కన్న
ఒక్కచేతితో దానం మిన్న
సేవచేయాలని దృక్పథం
అలవర్చుకోవాలి
నిజం చెప్పాలంటే నీతి ఉండాలి
మంచి చేయాలంటే మనసుండాలి
నీ ఆలోచనలే మొదటి విజయం

**డాక్టర్ పగిడిపల్లి సురేందరు**
**8074846063**

# వత్సాసుర, బకాసుర, అఘాసుర రాక్షసుల సంహారం

## శ్రీ మహాభాగవత కథ-54





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం|| చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతరుచి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

ఒకరోజున యశోదాదేవి పెరుగు చిలికే నిమిత్తం, స్తంబం దగ్గర కదలకుండా పెట్టిన కడవలో మీగడ పెరుగు పోసి, తాడును కవ్వానికి తగిలించి చిలకడం మొదలుపెట్టింది. సరిగ్గా అదే సమయంలో బాలకృష్ణుడు ఆమె చుట్టూ తిరుగుతూ, ఏడుస్తూ, పాలు కావాలని మారాము చేస్తూ, కవ్వం పట్టుకున్నాడు. అప్పుడు యశోదాదేవి బాలుడిని ఎత్తుకుని పాలివ్వసాగింది. పొయ్యి మీద పెట్టిన పాలు పొంగడం గమనించిన యశోద చిన్నికృష్ణుడిని దింపి, లోపలి వెళ్లి వచ్చేలోపు, పెరుగు కుండను పగలకొట్టి, వెన్నతిని, పరుగెత్తిపోయాడు. అతడిని వెతుకుతూ పోయిన యశోదకు, వేరొక ఇంటిలో ఉట్టిలో వున్న వెన్నను ఒక కోతికి తినిపిస్తున్న కొడుకు కనిపించాడు. ప్రత్యక్షంగా కొడుకు అల్లరిని చూసిన యశోద, ఒక బెత్తం చేతిలో తీసుకుని అతడిని బెదిరించింది. భయపడ్డట్లు నటిస్తూ కృష్ణుడు వేగంగా పరుగెత్తసాగాడు. యశోదాదేవి అతడి వెంట పరుగెత్తింది.

మొత్తానికి వెన్న దొంగ కాస్తా పట్టుబడ్డాడు. అతడిని కట్టివేయాలని భావించింది తల్లి. అందరూ చూస్తుండగా అక్కడే వున్న ఒక రోటికి కట్టేసింది. అలా తల్లైన యశోద చేతిలో రోటికి చిక్కుకున్నాడు లీలామానుష విగ్రహుడు కృష్ణుడు. తన ముద్దుల కొడుకును కట్టివేయడానికి తెచ్చిన తాడు నడుముకు చుట్టితే రెండు అంగుళాలు తక్కువైంది. ఎన్ని తాళ్లు తెచ్చినా రెండు అంగుళాలు తక్కువే వుంది. తల్లి పడుతున్న శ్రమకు, ఆమె వళ్లంతా చెమటలు పోయడం గమనించిన కృష్ణుడు ఆమెను కరుణించాడు. అలా యశోదాదేవి చిన్నికృష్ణుడిని కట్టేసి తిరిగి ఇంటి పనుల్లో మునిగి పోయింది.

బాలుడు తమ పెరటిలో వున్నా మద్దిచెట్లవైపు చూశాడు. నారద శాపం వల్ల జంట మద్ది చెట్లుగా వున్న నలకూబర, మణిగ్రీవులను చూసి, వారివైపుకు రోలును ఈడ్చుకుంటూ వెళ్లాడు. వాళ్లకు శాపవిమోచనం చేయాలనుకున్న కృష్ణుడు మద్దిచెట్లను కూలదోయాలని నిర్ణయించుకుని, ఆలశ్యం చేయకుండా అక్కడికి రోటిని లాక్కుంటూ వెళ్లాడు. ఆ రెండు చెట్ల మధ్యగా వెళ్లాడు. అలా వెళ్లి రోలును అడ్డంగా లాగేసరికి, శాపం తొలగిన మద్దిచెట్లు వేళ్లతో సహా పెకిలించబడి, భయంకర ధ్వనితో నేలకూలాయి. ఆ క్షణంతో వారి శాపం తీరిపోయింది. వాటిలో నుండి ఇద్దరు సిద్ధపురుషులు బయటకొచ్చారు. బాలకృష్ణుడికి నమస్కారం చేసి, స్తుతించారు. నారద మహర్షి అనుగ్రహం వల్ల తన దర్శనం వారికి లభించిందని అన్నాడు కృష్ణుడు. కృష్ణుడి ఆజ్ఞ తీసుకుని ఇద్దరు వెళ్ళిపోయారు.

ఈ విధంగా కృష్ణుడు అనేక విధాలుగా తన లీలలను ప్రదర్శిస్తూ, తోటి పిల్లల తో కాలం గడుపుతున్నాడు. వ్రేపల్లెకు చేరువన వున్న బృహద్వనం కలిసిరాలేదని, ఇంకొక క్షేమకర ప్రదేశానికి పోదామని గొల్లపెద్దలు నిర్ణయించారు. బృందావనానికి వెళ్లితే బాగుంటుందనుకున్నారు. పెద్దలు, పురోహితులతో కలిసి అంతా పావనమైన బృందావనానికి బయల్దేరి, అక్కడికి చేరారు. బృందావనం చేరిన బలరామకృష్ణులు ఉత్సాహంగా తమ ఈడు పిల్లలతో కలిసి దూడలను కాయసాగారు. బాల్యక్రీడలు యథావిధిగా కొనసాగించారు. ఇలా కొంతకాలం గడిచాక ఒకరోజున యమునా నదీతీరం లో బలరామకృష్ణులు దూడలను మేపుతుండగా, వాళ్లను సంహరించడం కోసం ఒక రాక్షసుడు దూడ రూపంలో అక్కడికి వచ్చి చేరాడు. మంచిదూడ అన్నట్లుగా సంచరించాడు. కృష్ణుడు ఆ రాక్షసుడిని గుర్తుపట్టి బలరాముడికి చెప్పాడు. దాని కాళ్లను, తోకను గట్టిగా పట్టుకుని పైకెత్తి, అక్కడే వున్న వెలగచెట్టుకేసి ఒక్కసారి కొట్టగా ఆ దెబ్బకు ఆ రాక్షసుడు చచ్చిపోయాడు. ఆ విధంగా ఆడుతూ-పాడుతూ వత్సాసుర వధ చేశాడు. మరో రోజున గోపకుమారులంతా ఒక కొలనులో నీరు తాగి వస్తుంటే, ఒక కొంగ కనిపించింది. కొంగ వేషంలో వున్న బకాసు-రుడనే ఆ రాక్షసుడి ఉద్దేశం కృష్ణుడిని సంహరించడమే! బాలకృష్ణుడు దగ్గరికి రాగానే అమాంతంగా ఒడిసి పట్టి మింగేశాడు ఆ రాక్షసుడు. అలా మింగబడ్డ కృష్ణుడు పూర్తిగా కడుపులోకి పోకుండా గొంతు దగ్గరే వుండిపోయాడు. తాపాన్ని భరించలేని రాక్షసుడు కృష్ణుడిని బయటకు నెట్టి, తన ముక్కుతో చంపడానికి ప్రయత్నం చేశాడు. దాని ముక్కుపుటాలను పట్టుకుని గడ్డిపోచను చీల్చినట్లు రెండుగా చీల్చాడు కృష్ణుడు. అలా బకాసురుడి వధ జరగగానే గోపబాలకులు అతడికి కౌగలించుకున్నారు.

ఒకనాడు గోపబాలకులతో చెట్టాపట్టాలేసుకుని బాలకృష్ణుడు ఆడుతున్నాడు. ఆ సమయంలో కంసుడు పంపగా, కృష్ణుడు చంపిన బకాసురుడి తమ్ముడు అఘాసురుడు, అన్నను చంపినవాడిని చంపాలని బయల్దేరాడు. అతడు భయంకరమైన కొండ చిలువ రూపాన్ని ధరించాడు. చిన్నికృష్ణుడిని మింగాలని కాచుకుని దారిలో వేచిచూడసాగింది. గోపబాలురు దాన్ని చూశారు. కృష్ణుడి చేతిలో అది కూడా చావడం ఖాయమని వారంతా అనుకున్నారు. అంతా ఆ కొండచిలువ నోటిలో చేరుకున్నారు. అందరినీ లోపలి లాగి మింగడానికి ప్రయత్నిస్తున్న ఆ కొండచిలువ గొంతు దగ్గర తన శరీరాన్ని విపరీతంగా పెంచాడు. దానితో దానికి ఉపిరి అందలేదు. భయంకర శబ్దం చేస్తూ కొండచిలువ చనిపోయింది. గోపబాలకులంతా దాని నోట్లో నుండి బయటకు వచ్చారు.

అఘాసురుడిని చంపిన తరువాత అంతా కలిసి చాలా దూరం వెళ్లారు. అక్కడ ఒక కొలను చూసి దాంట్లో నీళ్లు తాగుదామనుకున్నారు. దూడలకు కూడా ఉత్సాహంగా నీళ్లు తాగించారు. ఒకచోట కూర్చుని, వారు తెచ్చుకున్న చల్ది చిక్కాలను తినడానికి విప్పారు. కృష్ణుడు వారందరితో కలిసిమెలిసి నవ్వుతూ, నవ్విస్తూ, వినోదంగా భుజించాడు. అప్పుడు దూడలన్నీ పరుగెత్తిపోయి ఎక్కడో మేస్తున్నాయి. వాటిని వెతికి తీసుకువస్తానని చెప్పి శ్రీకృష్ణుడు బయల్దేరాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# "సరస్వతీపుత్రుడు" బాలల కథా సంపుటి




పిల్లల హృదయాలు కల్మషం లేనటువంటివి . పసి వయసులో నైతిక విలువలతో కూడిన కథలు గేయాలు పెద్దల పట్ల గౌరవం ఉపకారం ఇలాం టివి నేర్పగలిగితే భావి జీవితంలో వారికి ఉపకరిస్తాయి. పిల్లలకు ఎక్కువగా పంచతంత్రం సాహస కథలు మహిమలతో కూడిన కథలు అంటే చాలా ఇష్టం. అంతే కాకుండా కథకు తగినటువంటి బొమ్మలు ఉం టే చాలా ఇష్టం గా చదువుతారు. పిల్లలు మాత్రమే కాదు పెద్దలు కూడా చదివే విధంగా కథలు ఉండాలి .వారి వారి వయసును బట్టి అంశం ఇతి వృత్తాన్ని ఎన్నుకుంటే బాగుంటుంది. అలాంటి ప్రయత్నం చేశారు కందర్ప వెంకట సత్యనారాయణ మూర్తి గారు. అందరూకందర్ప మూర్తిగా పిలుస్తారు. సుమారు 40 సంవత్సరాలు భారత సైనిక మెడికల్ విభాగము సివిల్ వైద్య రంగంలో సుదీర్ఘ సేవలందించి ప్రస్తుతం హైదరాబాద్ కూకట్ పల్లిలో విశ్రాంతి జీవితం కొనసాగిస్తూ ఈ విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలకే కాకుండా పెద్దలకు కూడా ఆసక్తిని కలిగించే కథలను రాయడంలో సిద్ధహస్తులు మూర్తి గారు. 37 కథలతో సరస్వతి పుత్రుడు బాలల కథా సంపుటినే వెలువరించారు . బాలలకు చక్కటి సందేశాన్ని ఇస్తూ వారిలో మానవీయ విలువలను పెంచే ప్రయత్నం చేశారు మూర్తి గారు .

ఇందులో మొదటి కథ "సరస్వతీ పుత్రుడు". ఇందులో మంచి సందేశాన్ని అందించే ప్రయత్నం చేశారు మూర్తి గారు. స్కూల్ అటెండర్ సైదులు తను ప్రత్యక్షంగా ఎక్కువ చదువుకోకపోయినా, పరోక్షంగా ఊరిలో ఎందరినో విద్యా వంతుల్ని చేసి సరస్వతి పుత్రుడు అయిన విధానం ఈ కథలో ఆసక్తికరంగా మలిచాడు. ఈ కథ ఆద్యంతం ఆసక్తి రేపుతుంది .ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదవాల్సిన కథ ఇది.

మరో చక్కటి కథ "ముందు చూపు". ఇందులో మనం నివసించే పరిసరాల్లో ఫలవృక్షాలు నీడను గాలిని ఇచ్చే చెట్లను పెంచితే అవి భావితరాలకు ఉపయోగ పడతాయి. అంతేగాక పక్షులకు ఆవాసాలుగా ఉపయోగపడతాయి. పర్యావరణానికి వినియోగపడతాయి. అంటూ రాఘవయ్య మాస్టారు పాత్ర ద్వారా చెట్ల పెంపకం పర్యావరణ గురించి వివరించిన తీరు బాగుంది.కృషి ఉంటే పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అనే మంచి నీతిని కుమారి నాగమణి పాత్ర ద్వారా "కల నిజమాయేగ" కథ లో సమాజానికి రచయిత స్ఫూర్తి ఇచ్చారు. రిక్షా నడిపే తండ్రికి ,ఇళ్లల్లో పాచి పనులు చేసే తల్లికి విశ్రాంతిని ఇచ్చే ఒక గొప్ప కూతురు కథ. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఐఏఎస్ గా ఉద్యోగం పొంది , తల్లి దండ్రులను వృద్ధాప్యంలో ఆదుకున్న కూతురు నాగమణి . చక్కటి కథ అందించిన రచయిత అభినందనీయులు.

మాతృభాష మమకారాన్ని మాతృభాష గొప్పతనాన్ని చాటి చెప్పే మరో కథ "తాతయ్య పాఠశాల చదువు ముచ్చట్లు" తాతయ్య పాత్ర ద్వారా పదవ తరగతి వరకు తెలుగులోనే చదువుకున్న ఆనాటి తరం చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు బుజ్జాయి , భాస్కర శతకం, సుమతీ శతకం ,తెలుగు వారాలు, నక్షత్రాలు నెలలు సంవత్సరాలు ఇలా నేర్చుకునే వారమని తాతయ్య చెప్పే కబుర్లను ఏవో అద్భుత విషయాలు విన్నట్టు మనవడు ఆశ్చర్య పోవడం, వేసవి సెలవుల్లో మనవళ్ళకి తెలుగును నేర్పుతాను అనడం చాలా బాగుంది. పాఠకులను ఆలోచింప చేసే కథ ఇది.ఇలా ప్రతి ఒక కథ ఒక మంచి సందేశాన్ని తన అనుభవం రంగరించి రచయిత మూర్తి గారు నిజంగా సరస్వతి పుత్రుడు అని చెప్పవచ్చు. ప్రతి విద్యార్థి చదవాల్సినటవంటి చదవాల్సినటువంటి పుస్తకం ఇది .ఇందులో మొత్తం కథలను చదివితే పంచభక్ష పరమాన్నాలతో భోజనం చేసినట్టు అనిపిస్తుంది .అందుకే ప్రతి ఒక్కరు ఈ కథల పుస్తకాన్ని చదివే ప్రయత్నం చేద్దాం. ఇలాంటి పుస్తకాలు కథలు మరెన్నో మూర్తి గారి కలం నుండి జాలువారాలని ఆశిద్దాం. రచయితకు అభినందనలు తెలియజేద్దాం. ఈ పుస్తకం లోని మొత్తం పేజీల సంఖ్య 99 .పుస్తకం ధర 150 రూపాయలు పుస్తకం ముఖచిత్రం అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

పుస్తక ప్రతులకు: కె వి ఎస్ మూర్తి , వివేకానంద నగర్ , కూకట్ పల్లి సెల్ 8374540331

**పుస్తక సమీక్షకులు : యాడవరం చంద్రకాంత్ గౌడ్,**
**9441762105**

# 'గరం గరం చాయ్'

## పుస్తక ఆవిష్కరణ




పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా, తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో ఆర్.సి.కృష్ణస్వామి రాజు 50 పొట్టి కథల 'గరం గరం చాయ్' పుస్తక ఆవిష్కరణ 01/10/2025, బుధవారం సాయంత్రం 4.30 గంటలకు వేమన విజ్ఞాన కేంద్రం, యశోద నగర్, తిరుపతిలో జరుగనున్నది. ఆచార్య ఎం. పి. నరసింహ రాజు, ఉపకులపతి, దమ్మ దీప అంతర్జాతీయ బౌద్ధ విశ్వ విద్యా లయం, త్రిపుర, పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. డాక్టర్. జి.శైలమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం సమీక్ష చేయనున్నారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ తిరునగరి శరత్ చంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్, కవి, సినీ గేయ రచయిత నిజాం కళాశాల, హైదరాబాద్, మరియు కవి, రచయిత, డాక్టర్ ఎన్.ధర్మయ్య పాల్గొంటారని చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ జి.ఎస్.ప్రసాద్, కార్యదర్శి డి.చంద్రమోహన్, కోశాధికారి కాపా మధుసూదన్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# ప్రశాంతతకై సాగే అక్షరయాత్ర




ఒక శతకం, వందల సత్యాలు: జీవన పోరాటము. సమాజానికి హితాన్ని బోధించే సాహిత్యమే నిజమైన సాహిత్యం. అటువంటి ఉన్నత లక్ష్యంతో శ్రీమతి వడ్లపట్ల శ్యామలాదేవి గారి కలం నుండి జాలువారిన పద్య రత్నాల పేటిక 'జీవన పోరాటము'. ఈ పుస్తకం కేవలం పద్యాల సంపుటి కాదు. ఇది నేటి సమాజ వికృత రూపా న్ని, మానవ అత్యాశను నిశితంగా ప్రశ్నించే ధైర్యవాణి. ఉపాధ్యాయురాలిగా శ్యామలమ్మ గారి సుదీర్ఘమైన అనుభవం, నిత్య సంఘసేవ, ఈ కావ్యాన్ని జీవిత సత్యాలకు చిరునామాగా మార్చాయి.అది తన బాధ్యతగా భావించారు అనక తప్పదు.

ఈ శతకంలో మొత్తం 216 ఆటవెలది పద్యాలు ఉన్నాయి. 'శతకం' అనే ప్రక్రియ సరళంగా ఉంటూ, సామాన్య పాఠకుడికి సైతం సులభంగానే అర్థమవు తుంది. రచయిత్రి భాష సరళ సుందరమైన తేటతెలుగు. క్లిష్టతకు తావులేకుండా, అత్యంత లోతైన భావాన్ని అల్పాక్షరాలతో చెప్పడం ఈ శతకపు ప్రధాన సౌందర్యం. అది వారికి మాత్రమే సాధ్యం అనిపిస్తుంటుంది.

ప్రతి పద్యం చివర "శ్యామలమ్మమాట శాంతిబాట" అనే మకుటం, ఈ కావ్యం యొక్క పరమార్థాన్ని చాటి చెబు తుంది. శ్యామలమ్మ గారి మాట శాంతి వైపు నడిపే మార్గం. ఇది ఆమె జీవిత అనుభవం నుండి పొందిన స్పష్టమైన సందేశం. ఈ పద్యాలు హృదయానికి హత్తుకొనేలా ఉన్నాయి.సృజనాత్మకత లోతైన ఇతివృత్తాలు తీసుకుని వ్రాసిన పద్యాలు,ఒకే అంశానికి పరిమితం కాకుండా, దాదాపు అన్ని సామాజిక అంశాలను స్పృశించింది.తల్లిదండ్రులను బరువుగా భావించి వృద్ధాశ్రమాలకు పంపేవారికి ఇది గుండెల్ని తాకే హితవు చెబుతుంది. తల్లిదండ్రులు కాలు కదపలేని స్థితిలో వారికి కరంతో సేవ చేయమని, ముదిమిలో వారిని ముదముతో చూడ మని రచయిత్రి చేసిన విజ్ఞప్తి, నేటి యాంత్రిక జీవితానికి ఒక హెచ్చరిక. "పెద్దవారి మాట చద్ది మూట" అనే అంశాన్ని చక్కటి పద్యం రూపంలో గుర్తుచేస్తారు.

రచయిత్రి వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుండి రావడంతో, అన్నదాత యొక్క ఔదార్యాన్ని మరియు ప్రస్తుతం రైతు పడుతున్న కష్టాలను లోతుగా వివరించారు. అడవుల నరికివేత వల్ల అడవి జంతువులు జనావాసాల్లోకి రావడం, చిరుతపులుల సంచారం వంటి నేటి ఉదాహరణలను ప్రస్తావించడం విశ్లేషణాత్మకం. 'కాలుతున్న అడవిని చూసి పులి కలత చెందడం' అనే భావన, పర్యావరణ పరిరక్షణ పట్ల ఆమెకున్న ఆర్తికి నిదర్శనం. ఇది అత్యంత సృజనాత్మకమైన ఊహ.

అత్యాశ దుఃఖానికి మూలమని, కోరికలను అదుపులో ఉంచుకుంటే తృణంతో తృప్తిపడేవాడే కోటీశ్వరుడని రచయిత్రి స్పష్టం చేస్తారు. కపటత్వం, త్రికరణశుద్ధి లేని మనుషుల గురించి వివరిస్తూ, ధార్మిక జీవన మార్గాన్ని బోధించిన విధానం బాగుంది.

సమకాలీన సమాజంలో మహిళాశక్తి, గో సంరక్షణ, కనీసం కూడూ, గుడ్డలు మాత్రమే ఆశించే తల్లిదండ్రుల నిస్సహాయత, భారతం నేర్పే బ్రతుకు పోరాటం వంటి అంశాలతో 'జీవన పోరాటము' ఒక సమగ్ర జీవిత పాఠం. తెలుగు భాషాభిమానులు, నీతి కథలు-పద్యాలు ఇష్టపడే పాఠకులు తప్పక చదవవలసిన పుస్తకం ఇది. సరళమైన పద్యాలలో లోతైన జీవన సత్యాన్ని చెప్పిన 'సాహితీ శిరోమణి' వడ్లపట్ల శ్యామలాదేవి గారికి అభి నందనలు. ఈ శతకం చదివి, శాంతి సౌఖ్యాలతో జీవి తంలో విజయాన్ని సాధించేందుకు ప్రయత్నించడం పాఠకుల కర్తవ్యం. శ్యామలమ్మ మాటను శాంతి బాటగా స్వీకరిద్దాం.

**ఇతిహాసం నుండి ఇంటి పట్టుదాకా.** ఈ శతకంలో రచయిత్రి చూపిన మరొక విశిష్టత, భారతీయ ఇతిహాసాల తత్వాన్ని మూడు పద్య పాదాలలో సంక్షిప్తీకరించడం.

**భాగవతము గరపు భక్తితత్పరతను / రామకథలు దెల్పు రమ్య భక్తి /భారతమ్ము నేర్పు బ్రతుకు పోరాటము** ఈ పద్యం, సాధారణ పాఠకుడికి వేదాల సారాన్ని సులభంగా అర్థమయ్యేలా వివరిస్తుంది. పురాణాలను విడమరిచి చెప్పడంలో రచయిత్రి నైపుణ్యం కనిపిస్తుంది. అంతేకాక, ఈ పోరాటంలో మహిళల పాత్ర ను, వారి శక్తిని శ్యామల మ్మ గారు గొప్పగా కీర్తించారు. **వెలదినేర్వనట్టి విద్య లేదిల లోన / ప్రమద జేయలేని పనులు లేవు / ఆరితేరె నారి అన్ని రంగములందు / శ్యామలమ్మమాట శాంతిబాట".**

ఈ పద్యం స్త్రీల పట్ల నేటికీ ఉన్న చిన్నచూపు సరికాదని హితవు చెబుతుంది. మరొక అద్భుతమైన సృజనాత్మక అంశం పర్యావరణం గురించి రాసిన పద్యాలు. మనిషి స్వార్థం వలన అడవిని కోల్పోయి, పులి సైతం మోడువారిన చెట్టుపై నిలబడి, అడవి పలుచనైనందుకు కలత చెందడాన్ని వర్ణించడం కవిత్వంలో అద్భుతమైన ఊహ. పులి లాంటి క్రూరమృగానికి కూడా ప్రకృతిపై ఆర్తిని ఆపాదించడం, రచయిత్రిలో ఉన్న మానవీయ కోణాన్ని, పర్యావరణ స్పృహను తెలియజేస్తుంది. ఈ పద్యాలు సమాజానికి సూటిగా మేలుకొలుపు నిస్తాయి.

**"అక్షరాలు నేర్వ అసలువిద్యయగునే? / వినయమునను విద్య వెల్లివిరియు / సంస్కరించి మనలో సాంస్కృతినేర్పించు శ్యామలమ్మమాట శాంతిబాట".**

ఈ పద్యం విద్య యొక్క నిజమైన లక్ష్యాన్ని సూటిగా ప్రశ్నిస్తుంది, కేవలం అక్షరాలు నేర్చుకోవడమే అసలైన విద్య కాదని స్పష్టం చేస్తుంది. నిజమైన జ్ఞానం మనిషిలో వినయాన్ని (నమ్రతను) పెంపొందించి, దానిని వెల్లివిరియజేయాలి. విద్య మనిషిని సంస్కరించి, అతని నడవడికను, స్వభావాన్ని శుద్ధి చేస్తుంది. అంతేకాక, మన సాంస్కృతిక విలువలను, సంస్కారాన్ని అంతర్గతంగా నేర్పించి, ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దుతుంది.

కాబట్టి, విద్య అంటే వినయం, సంస్కారం, శాంతికి సోపానమని ఈ పద్యం నిరూపిస్తుంది. నిజమైన చదువు వ్యక్తిని లోకానికి మేలు చేసే విధంగా మార్చాలని అద్భు తమైన సందేశం పద్యరూపంలో అందించిన శ్యామల గారు భావితరాలకు వెలుగు నీడలు అనక తప్పదు.

**ఆ.వె,నారికేళములను నడినెత్తిపై కొట్టి/ భక్తిముక్తియని కుయుక్తితోడ మ్రొక్కుదీర్చుకొనిరి మూఢభక్తులు నేడు శ్యామలమ్మమాట శాంతిబాట.**

నారికేళాలను (కొబ్బరికాయలను) నడినెత్తిపై కొట్టుకునే విచిత్రమైన ఆచారం గురించి, దానిని కొందరు భక్తి లేదా ముక్తి మార్గంగా భావించే మూఢభక్తుల గురించి వివరిస్తుంది. అంటే, మూఢాచారాలను పక్కనపెట్టి, సరైన జ్ఞానాన్ని, శాంతిని అనుసరించమని చెప్పే ప్రయత్నం కనిపిస్తోంది. పుస్తకంలో ప్రతి పద్యం ఏదో ఒక సందే శాన్నినిగూఢంగా నింపుకుని పాఠకుల మస్తిష్కం సమాధానాలను శోధించమని ప్రేరేపిస్తుంది.ఇటు వంటి రచనలు ప్రతిఒక్కరు చదవాలి చదివించాలని మనసారా కోరుకుంటూ...జీవన పోరాటం పుస్తకం కావాల్సిన వారు రచయిత్రిని సంప్రదించగలరు.

**రచయిత్రి : వడ్లపట్ల శ్యామలాదేవి , 9441552992.**
**-రాము కోలా.దెందుకూరు.ఖమ్మం. 98490001201.**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# చిత్తూరు జిల్లా మట్టి వాసనల జక్కదొన




సహజమైన 21 కథల సమాహారం ఈ జక్కదొన పుస్తకం. సామాజిక స్పృహ కల్గిన కథలను ఒక చేయి తిరిగిన రచయిత అయిన ఆర్.సి.కృష్ణస్వామి రాజు చక్కటి పుస్తకంగా తెచ్చారు.

చదువుతున్నంతసేపూ చిత్తూరు జిల్లా మట్టి వాసనలు మనల్ని స్పృశిస్తూ ఉంటాయి. సామాజిక సేవా భావాన్ని, మూగజీవుల పట్ల భూత దయను, దాతృత్వ గుణాలను ప్రజల హృదయాల్లో పెంపొందించే ప్రయత్నం చేశారు రచయిత.

కొన్ని కథలు పాఠకుల కళ్ళల్లో నీళ్ళు తెప్పిస్తాయి. మరికొన్ని హృదయాన్ని ద్రవింపజేస్తాయి. సాహిత్యం సమాజానికి దర్పణం అని రుజువు చేస్తాయి. గింజగింజకు ఆరోగ్యం 'ఐశ్వర్య బియ్యం' అని సుమీ చెప్పినట్లు రచయిత ప్రతి కథకూ మానవత్వపు పరిమళాలను అద్దినారు. రాయలసీమ యాస, భాష, సామెతలు, జాతీయాలు పుస్తకం నిండా కనిపిస్తాయి.సానుకూల దృక్పథాన్ని అలవరుచుకోమంటాయి రాయలసీమ సిన్నోడిగా పేరుగాం చిన పులికంటి కృష్ణారెడ్డికి రచయిత ఈ పుస్తకాన్ని అంకితం ఇవ్వడం విశేషం. అలాగే పులికంటి కృష్ణారెడ్డి గారి స్వంత ఊరు జక్క దొన పేరుతో పుస్తకం తీసుకు రావడం కూడా ఆయనకు రచయిత ఇచ్చిన గొప్ప నివాళి.

ం చ ం ు ు త :
ఆర్.సి.కృష్ణస్వామి రాజు, పేజీలు: 168/ అచ్చంగా తెలుగు ప్రచురణలు, ప్రతులకు: 9393662821, ధర: 140/-

**-డాక్టర్ కె.నటరాజ నాయుడు 9441919014**

# శ్రీ రామ మార్గయానము!!

జయం జయం జయం
దశరథ రామ జయం
పితృవాక్యపరిపాలకా జయం
మాతృహృదయ పరితోషకా జయం
శత్రువర్గ సమ్మోహితా జయం
మిత్రదళ సర్వశ్రేష్ఠా జయం
నీ త్రోవలో నడయాడితే ఓ రామా
మాకిక జయమే జయమే జయమే!

వరం వరం వరం
కౌసల్య రామ వరం
మందహాసా వరం
మధురవచనా వరం
మనోహరుడా వరం
నీవంటి పుత్రిని
పొందగలిగితే ఓ రామా
మాకది వరమే వరమే వరమే!

ఫలం ఫలం ఫలం
వశిష్ఠ రామ ఫలం
శిష్యచూడామణీ ఫలం
భవ్య సుగుణాలగనీ ఫలం
నిత్య సన్మార్గవర్తీ ఫలం
నీ వినయ విధేయతలు
వీసమైనా వరిస్తే ఓ రామా

మా సుకర్మలన్నీ
సఫలమే సఫలమే సఫలమే!

శుభం శుభం శుభం
సీతారామ శుభం
ఆజానుబాహుడా శుభం
అరవిందాక్షుడా శుభం
ఆనందకారకుడా శుభం
నీ సౌశీల్య సౌందర్యాలు
సుంతైనా సొంతమైతే ఓ రామా
మాకంతా శుభమే శుభమే శుభమే!

విజయం విజయం విజయం
కోదండ రామ విజయం
గుణవంతుడా విజయం
రణతంత్రుడా విజయం
స్థితప్రజ్ఞుడా విజయం
నీ సందర్భ సహిత సంభాషణలు
అనుసరిస్తే ప్రయత్నమేదైనా ఓ రామా
సదా విజయమే విజయమే విజయమే!

**రవి కిషోర్ పెంట్రాల,**
**లాంగ్లీ, లండన్!**
**0044-07703327908**

# పుస్తకాల తోటలో (58)

**డా: అమ్మిన @ 77298 83223**




కాసింత మెచ్చుకోలు కూసింత ప్రోత్సాహం కలగలిస్తే బోలెడు ఉత్సాహం వచ్చి ఎన్నో అద్భుతాలు చేయవచ్చు, ఈ పనులు పిల్లల విషయంలో చాలా అవసరం, అందుకే భావి రచయితలైన పిల్లల సృజనాత్మకతకు పదునుపెట్టే సత్ సంకల్పంతో ఖమ్మం కు చెందిన ఉరిమళ్ళ ఫౌండేషన్ తెలుగు ప్రాంతాలలోని చిన్నారులకు కథల పోటీలు నిర్వహించగా సుమారు 600 కథలు పోటీ కోసం వచ్చాయి, అంటే నేటితరం పిల్లల్లో కథా రచన పట్ల ఎంతటి ఆసక్తి ఉందో అర్థం అవుతుంది.

అలా వచ్చిన కథలకు వాటి వాటి స్థానాలను బట్టి బహుమతులు అందించి వదిలేయకుండా మేలైన 30 కథలను ఏర్చి కూర్చి "తీరొక్క పూలు" పేరుతో పుస్తకంగా ప్రచురించారు ఉరిమళ్ళ ఫౌండేషన్ వారు.

ఈ బహుమతుల కథలు రాసిన పిల్లలంతా ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే చిన్నారులే! వీరంతా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వాళ్ళ మనసులకు కలిగిన భావాలను ఎదుటివారితో పంచుకునే ప్రయత్నం చేశారు.

వస్తు వైవిధ్యంతో అచ్చంగా పిల్లల భాషలో రాయబడ్డాయి అనడం కన్నా చెప్పబడ్డాయి అనడం సబబు ఎందుకంటే వీరంతా భావ సంపన్నులే కానీ... భాషా సంపన్నులు కారు.

అదృష్టం కన్నా కష్టం మిన్న అనే సామెత అనుసరించి బద్ధకం వల్ల కలిగే అనంతల గురించి వివరించే ప్రయత్నంలో భాగంగా జాహ్నవ యాదవ్ రాసిన "స్నేహితుడి సలహా" కథ, బద్ధకస్తుడైన చంద్రయ్యలో అతని మిత్రుడు శివరాం తీసుకువచ్చిన మార్పు ఏమిటో తెలియాలి అంటే ఆ కథ చదవాల్సిందే!!

విష్ణువిజ్ఞ వ్రాసిన "డబ్బులు స్వర్గానికి తీసుకుపోవడం ఎలా?" అనే కథ సరికొత్త ఆలోచనతో పెద్దవారిని సైతం ఆలోచింపజేస్తుంది, సంపాదించే డబ్బు ఒక్కటే కానీ దేశాలు ప్రాంతాలను బట్టి దాని పేరు, విలువ, ఎలా మారతాయో అలాగే మనం చేసే మంచి పని అనే డబ్బు స్వర్గ లోకంలో "పుణ్యం" అనే ధనంగా మారుతుందనే సత్యాన్ని ఈ కథలో వివరించాడు చిన్నారి రచయిత.

"మొక్క ఎదగాలంటే కావలసింది ఖరీదైన కుండీ కాదు నాణ్యమైన మట్టి" అనే జీవిత సత్యాన్ని ఆధునిక విద్యార్థుల జీవితాలకు అన్వయించి నేటి నాగరిక అమ్మానాన్నలను ఆలోచింపజేసేటట్టు రాసిన "పల్లె నేర్పిన పాఠం" కథలో... చిన్నారి "దీక్షిత" శైలి ఆలోచన తీరు అబ్బురపరుస్తుంది.

కె .నవీన అనే అమ్మాయి రాసిన "చెట్టు మేలు" కథ మర్రి విత్తనంలా చిన్నదే అయినా దానిలోని సందేశం మర్రి చెట్టు అంత పెద్దది,ఆ అద్భుత సందేశం ఏమిటో తెలియాలంటే ఆ కథ చదివి తీరాలి.

స్నేహం అవసరం, విలువ, చాటి చెప్పిన మరో చక్కని కథ "ఒకే మాట ఒకే బాట" నేటి ఆధునిక పిల్లల ఆలోచన, సెల్ ఫోను, ఇంటర్నెట్, తదితర ఆధునిక వైజ్ఞానిక విషయాలు ఉంటేనే జీవితం ముందుకు సాగుతుంది లేకపోతే జీవితం వృథా అనే స్థాయికి దిగజారిపోయింది,

మనిషి జీవితానికి ఆధునిక వైజ్ఞానికత అవసరమే కానీ అదే జీవితం కాకూడదు అనే మంచి సందేశం పంపిన కథ "గొప్ప తెలివైనవాడు" ఈ కథ వ్రాసిన చిన్నారి అర్చన ఆలోచన తీరుకు హేట్సాఫ్..!!

ఇందులోని కథలన్నీ మూస పద్ధతిలో కాక ఆధునిక కాలానికి అన్వయించబడి కొత్త వాతావరణంలో కొనసాగాయి, దీనిని బట్టి గమనిస్తే నేటితరం పిల్లల ఆలోచన తీరు ఎంత ముందుచూపుతో ఉందో తెలుస్తుంది.

చిన్న వయసులోనే ఇంతటి మేధా సంపద అలవర్చుకున్న ఈ చిన్నారుల భావి సృజన జీవితం మనం ఎంతో ముందుకు సాగాలని ఆశిద్దాం అందుకోసం వీరి ఆలోచనల కథలను మనమంతా దాచు"కొని" చదువుకొందాం.

తీరొక్క పూలు బాలల కథలు , పేజీలు:72, వెల:50/-రూ,
ప్రతులకు: సాహితీ లోగిలి ఖమ్మం, సెల్:94947 73969.

# అర్ధపట్టణ, గ్రామీణ ప్రాంతాల క్రెడిట్ వృద్ధి స్థిరంగా కొనసాగుతోంది



2025 జూన్ త్రైమాసికానికి భారతీయ రిటైల్ క్రెడిట్ మార్కెట్ మిశ్రమ ధోరణులు చూపింది. 18%–%35 సంవత్సరాల వయస్సు గల యువ వినియోగదారుల నుండి వచ్చిన క్రెడిట్ డిమాండ్ క్షీణించినప్పటికీ, అర్ధపట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మద్దతు నిలకడగా ఉంది. గ్రామీణ, అర్ధపట్టణ ప్రాంతాల్లో రుణాల ఉద్భవం సంవత్సరానికొకసారి 9% పెరుగగా, యువ వినియోగదారుల డిమాండ్ పెరుగుదల 6%కి తగ్గింది. దీంతో క్రెడిట్ మార్కెట్ సూచిక 98కి చేరింది. రుణాల డిమాండ్ మరియు సరఫరా పరిమితంగా ఉండటంతో ఉత్పత్తుల మధ్య సంతులనం మారి, ధర్తత కలిగిన రుణాలవైపు మరలింది. వైద్యుడు రుణాలు, స్వర్ణ రుణాలు వంటి భద్రత కలిగిన ఉత్పత్తులు వేగంగా పెరుగుతుండగా, వ్యక్తిగత రుణాలు, వినియోగదారుల సరుకుల రుణాలు, క్రెడిట్ కార్డులు వంటి భద్రత లేని ఉత్పత్తుల వృద్ధి మందగించింది. ముఖ్యంగా భవనంపై రుణాలు సంవత్సరానికొకసారి 23% పెరిగాయి. అదే సమయంలో, యువ వినియోగదారుల క్రెడిట్ కార్యకలాపాల్లో నెమ్మదిగా వృద్ధి కొనసాగుతోంది. 2025 జూన్ త్రైమాసికంలో భద్రత లేని రుణాల్లో మందగమనం కనిపించింది. ఈ రుణదాతలు అధిక రిస్క్‌కి బదులుగా భద్రత కలిగిన రుణాలవైపు మళ్లిన దశను సూచిస్తోంది. సామాన్యంగా రుణ పోర్ట్‌ఫోలియో పనితీరు మెరుగుపడినప్పటికీ, ద్విచక్ర వాహనాలు, వాణిజ్య వాహనాలు, నిర్మాణ వ్యాపార రుణాల వంటి కొన్ని విభాగాల్లో మొండిబాకీ పెరుగుతోంది. రుణదాతలు ఈ విభాగాల్లో పారదర్శకతగా పర్యవేక్షణ పెంచాలని, వినియోగదారుల క్రెడిట్ ప్రయాణాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వ్యూహాత్మక చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ పేర్కొంది. పండుగల కాలంలో రుణాల డిమాండ్ పెరిగే అవకాశంతో, వడ్డీ రేట్ల తగ్గింపు మరియు జీఎస్టీ తగ్గింపు వంటి చర్యలు వినియోగానికి ప్రోత్సాహించే అవకాశం ఉంది. ఈ రుణ మార్కెట్ పరిణామాలు భారతదేశంలోని క్రెడిట్ వ్యవస్థ పరిపక్వతను ప్రతిబింబిస్తున్నాయి. యువ వినియోగదారుల డిమాండ్ తక్కువగా ఉండటం తాత్కాలికంగా కనిపించినా, గ్రామీణ మరియు అర్ధపట్టణ ప్రాంతాల్లో స్థిరమైన వృద్ధి, దేశవ్యాప్తంగా క్రెడిట్ యొక్క లోతైన చొచ్చుకుపోవాన్ని సూచిస్తుంది. భవిష్యత్తులో స్థిరత మరియు జాగ్రత్తతో కూడిన వృద్ధికి ఇది బలమైన ఆధారంగా నిలుస్తుంది.

## శాప్సీ గ్రాండ్ మేళా: పండుగల శాపింగ్‌కు భారత్ సిద్ధం

శాప్సీ గ్రాండ్ మేళా సందర్భంగా పండుగల సంబరాలను ముందుగానే ఆరంభించిన షాప్సీ ఉత్సాహం సృష్టించింది. ముఖ్యంగా టియర్ 3 మరియు టియర్ 4 పట్టణాల నుండి 70%కు పైగా ఆర్డర్లు మరియు యాప్ ఇన్‌స్టాల్‌లు నమోదు కావడం, బహుళ వినియోగదారుల వృద్ధి కొనుగోళ్లు జరపడం ద్వారా ఈ మేళా విజయవంతమైంది. మిల్లినియల్స్ మరియు జెన్ జెడ్ యంగ్ షాపర్లు గృహోపయోగ వస్తువులు, మెన్స్ ఫ్యాషన్ మరియు ఫుట్‌వేర్ విభాగాల్లో కొనుగోళ్లకు ఉత్సాహించారు. అత్యధిక డిమాండ్ గల ఉత్పత్తుల్లో మహిళల కుర్తా-ప్యాంట్ సెట్లు,మరియు మెన్స్ వాచీలు ఉన్నాయి. అలాగే మహిళా వినియోగదారులు మొత్తం ఆర్డర్లలో 57% వాటాతో ముందంజలో నిలిచారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా దుర్గాపూజా, దీపావళి వంటి పండుగల సందర్భంగా ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఉత్పత్తులతో షాప్సీ వినియోగదారుల మనసు గెలుచుకుంది. ఈ విజయానికి దోహదపడిన మరో ముఖ్యాంశం స్థానిక వ్యాపారులను ఉత్సాహపరిచే చర్యలే. షాప్సీ తన కొత్త సెల్లర్ రివార్డ్ ప్రోగ్రామ్ ద్వారా ఉత్తమ సేల్లర్లకు గుర్తింపు ఇవ్వడం, మరిన్ని కొత్త సేల్లర్లను భారత్ నలుమూలల నుండి ఆహ్వానించడం వంటి చర్యల ద్వారా ఈ ఫెస్టివ్ సీజన్‌ను అభివృద్ధి చెందే అవకాశంగా మలిచింది. అంబాజోగై (మహారాష్ట్ర), శ్యాంపూర్ (పశ్చిమబెంగాల్), గౌచర్ (ఉత్తరాఖండ్), ఫెకమారి (అస్సాం), బిలాస్పూర్ (హిమాచల్ ప్రదేశ్) వంటి పట్టణాల నుండి భారీ ఆర్డర్లు వచ్చాయి. టియర్ 2 పట్టణాల నుండి 56.3% మరియు టియర్ 3, 4 పట్టణాల నుండి 50.9% కొనుగోళ్లతో షాప్సీ భారత్‌లో తన డిజిటల్ ఈ-కామర్స్ పాదముద్రను మరింత బలోపేతం చేసింది. ఫెస్టివల్ కాలం అంతటా వినియోగదారులకు అధిక విలువ కలిగిన, అద్భుతంగా ఎంపిక చేసిన ఉత్పత్తులతో షాప్సీ ఆనందాన్ని అందించనుంది.

## అబ్బాట్ ప్రాజెక్ట్ క్షీరసాగర్: పాలరైతుల శక్తీకరణకు మద్దతు



హెల్త్‌కేర్ దిగ్గజం అబ్బాట్ భారత్‌లో పోషకాహార ఉత్పత్తులకు నాణ్యమైన పాల సరఫరా అవసరాన్ని గుర్తించి, 2022లో టెక్నోసర్వ్ అనే అంతర్జాతీయ సేవా సంస్థతో కలిసి "ప్రాజెక్ట్ క్షీరసాగర్"ను ప్రారంభించింది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడులలో అమలవుతున్న ఈ ప్రాజెక్ట్ దాదాపు 12,000 పాలరైతులను, 51,000 పశువులను లక్ష్యంగా పెట్టుకుని సాగుతుంది. రైతులకు ఆర్థిక అక్షరాస్యత, డెయిరీ ఫార్మ్ నిర్వహణ, వ్యాపార పద్ధతులపై శిక్షణ ఇవ్వడంతో పాటు బ్యాంక్ ఖాతాల ప్రారంభం, ఉద్యోగావకాశాల ద్వారా ఆదాయాన్ని రెట్టింపు చేసింది. ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి పాలు ఉత్పత్తిలో 55% పెరుగుదల కనిపించగా, వెటర్నరీ ఖర్చులు 60% తక్కువయ్యాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతులు సరైన పశువుల పోషణ, స్వచ్ఛ డెయిరీ అభ్యాసాలు, మరియు మందుల వాడకాన్ని తగ్గించడం ద్వారా ముద్దుపైన, నాణ్యమైన పాలు అందించగలిగారు. గ్రామాల్లో 130 డెయిరీ కలెక్షన్ సెంటర్ల ఏర్పాటుతో పాల శీతీకరణ, నిల్వ, రవాణా సౌలభ్యం ఏర్పడింది. అబ్బాట్ తాము అవసరమైన పాల పాడి యొక్క 60% భాగాన్ని ఈ రైతుల నుండి పొందుతున్నది, ఇది స్థానిక రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, భారత వినియోగదారులకు శాస్త్ర ఆధారిత పోషకాహారాన్ని అందించడంలో కీలకంగా మారుతుంది. ప్రాజెక్ట్ క్షీరసాగర్ భారతదేశంలో పాల ఆధారిత వ్యవసాయ వ్యవస్థను బలోపేతం చేస్తూ, రైతులకు, పశువులకు, వినియోగదారులకు సమగ్ర లాభాలను అందిస్తోంది.

## ఎస్‌బిఐ లైఫ్ థ్యాంక్స్-ఏ-డాట్‌తో క్రికెట్ ద్వారా అవగాహన



గుండెకు హత్తుకునే సందేశంతో, ఎస్‌బీఐ లైఫ్ మరియు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కలిసి "థ్యాంక్స్-ఏ-డాట్" అనే ఆరోగ్యపై దృష్టిసారించిన ప్రాముఖ్యమైన ఉద్యమాన్ని అంతర్జాతీయ వేదికపై తీసుకువచ్చాయి. భారత మహిళల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే మ్యాచ్‌లో ప్రత్యేక పింక్ జెర్సీలు ధరించి, గాఢమైన సామాజిక సందేశాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమం మూలంగా మహిళల ఆరోగ్యం పట్ల చర్చలు, ముఖ్యంగా ప్రాథమిక దశల్లోనే బ్రెస్ట్ క్యాన్సర్‌ను గుర్తించే అలవాట్ల పట్ల అవగాహనను పెంపొందించడమే. "థ్యాంక్స్-ఏ-డాట్" కార్యక్రమంలో భాగంగా, బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ గురించి మహిళలను ధైర్యంగా చేయడమే లక్ష్యంగా తీసుకున్న ఈ ప్రయత్నం, మహిళలకు జీవితం మీద నియంత్రణ కలిగించడమే కాకుండా, ఆత్మవిశ్వాసాన్ని కూడా అందిస్తోంది. ఈ ఉద్యమాన్ని బలపర్చే క్రమంలో, మహిమా చౌదరి వంటి క్యాన్సర్ నిర్మూలించిన ప్రముఖులు భాగస్వామ్యం కావడం, "హగ్ అఫ్ లైఫ్" పేరిట 32 డాట్ డిజైన్ ఉన్న హెల్ వాటర్ బ్యాగ్‌లను విడుదల చేయడం, మ్యాచ్ సందర్భంగా పింక్‌పై డీవీ లోగోను ఉంచడం వంటి విన్నూత్న చర్యలు చేపట్టారు. ప్రతి 50 డాట్ బాల్‌లకు 200 మంది అవసరమైన మహిళలకు థ్యాంక్స్-ఏ-డాట్ కిట్లు అందించడం ద్వారా, ఈ ఉద్యమాన్ని క్రికెట్ అభిమానులతో కూడా అనుసంధానించారు. ఈ కిట్ల పంపిణీకి ప్రధాన అనే స్వచ్ఛంద సంస్థ మద్దతుగా నిలుస్తోంది. "అప్నే లియే, అప్నోం కే లియే" అనే తత్వాన్ని నిలబెట్టుకుంటూ, ఎస్‌బీఐ లైఫ్ మహిళల ఆరోగ్యంపై సంభాషణలు మొదలయ్యేలా చేయడం, ముందస్తు జాగ్రత్తతో భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పించడం వంటి అభిమతాలతో ముందుకు సాగుతోంది.

## స్కోడా ఆక్టావియా ఆర్ఎస్ తిరిగి రోడ్లెక్కనుంది - రాకింగ్ లీటర్స్



శక్తివంతమైన పెర్ఫార్మెన్స్, క్లాసిక్ డిజైన్, మోటార్‌స్పోర్ట్ స్పిరిట్‌కు నిదర్శనంగా నిలిచిన స్కోడా ఆక్టావియా ఆర్ఎస్ 2025లో భారత్‌లో తిరిగి ప్రవేశించనుంది. అక్టోబర్ 6 నుండి స్కోడా ఆటో ఇండియా అధికార వెబ్‌సైట్‌లో ప్రీ-బుకింగ్స్ ప్రారంభమవనున్నాయి. పరిమిత మొత్తంలో మాత్రమే అందుబాటులో ఉండే ఈ గ్లోబల్ ఐకాన్, పూర్తిగా తయారుచేసిన యూనిట్ (సీబీయూ) రూపంలో భారత్‌కు దిగుమతి కానుంది. బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా ప్రకారం, ఇది కేవలం ఒక కారు మాత్రమే కాదు ఇది ఒక ఎమోషన్, డ్రైవింగ్ ఆనందాన్ని రాబోయే తరం వారికి అందించేందుకు స్కోడా చేసిన ప్రతిష్ఠాత్మక పునరాగమనం. ఆర్ఎస్ బ్యాడ్జ్ (రేసింగ్ స్పోర్ట్) స్కోడా యొక్క ర్యాలీ విజయాల నుండి జన్మించి, ప్రపంచవ్యాప్తంగా మోటార్‌స్పోర్ట్ ప్రేమికుల అభిమానానికి చిహ్నంగా నిలిచింది. 2004లో భారతదేశంలో తొలిసారిగా ప్రవేశించిన ఆక్టావియా ఆర్ఎస్, దేశంలోని టర్బో పెట్రోల్ స్పోర్టింగ్ కార్లకు ఆద్యంతమయ్యింది. అప్పటి నుండి ప్రతి తరం ఆర్ఎస్ మోడల్, డ్రైవింగ్ లవర్స్ మధ్య క్రేజ్‌ను సంపాదించుకుంది. అత్యుత్తమ యూరోపియన్ ఇంజనీరింగ్‌కు అనుగుణంగా, ఇది రోజువారీ వాడకాన్ని, వేగాన్ని, కంఫర్ట్‌ను సమపాళ్లలో సమన్వయం చేస్తుంది. ఇప్పుడు ఇది మరింత పదునుగా, బోల్డ్‌గా, ఎక్స్‌క్లూజివ్‌గా తిరిగి వస్తుండగా, దానికి జతగా ఉన్న రేస్ స్పోర్ట్ బ్యాడ్జ్ దాని లెజెండరీ స్టేటస్‌ను మరింత బలపరుస్తుంది.

## జిగ్లీ ఉచిత రేబిస్ టీకా డ్రైవ్‌తో అవగాహన పెంచింది

జాగ్రత్తలు ఇప్పుడే మొదలుపెట్టాలి అనే ప్రపంచ రేబిస్ సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) యొక్క వరల్డ్ రేబిస్ డే థీమ్‌ను అనుసరిస్తూ, ఇండియాలో మొట్టమొదటి టెక్ ఆధారిత ఓమ్నిచానెల్ పెట్ కేర్ బ్రాండ్ జిగ్లీ, సెప్టెంబర్ 28న దేశవ్యాప్తంగా తన పెట్ కేర్ కేంద్రాల్లో ఉచిత రేబిస్ టీకా డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా పెట్స్ (స్ట్రీట్ డాగ్స్) మరియు వాటి సంరక్షకులు రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించడం, ముందస్తు జాగ్రత్తల ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకుంది. జిగ్లీ సీఈఓ పంకజ్ పోద్దార్ తెలిపినట్లుగా, ఇది బాధ్యతాయుతమైన పెట్ పేరెంటింగ్‌కు, ఆరోగ్యకరమైన కమ్యూనిటీల నిర్మాణానికి తీసిన నిబద్ధతతో కూడిన చర్య. 2024లో భారతదేశంలో 37 లక్షల కుక్క కాటు కేసులు, 54 మానవ రేబిస్ మరణాలు నమోదయ్యాయని నివేదికలు తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్‌లో ఎక్కువ కేసులు నమోదయ్యాయి. బాధితుల్లో 15 ఏళ్ల లోపు వయస్సు కలిగిన పిల్లల శాతం దాదాపు 20%. ఈ నేపథ్యంలో, జిగ్లీ ఫౌండేషన్ పలు ప్రాంతాల్లో కమ్యూనిటీ డాగ్స్‌కు టీకాలు వేసే డ్రైవ్‌లను కూడా చేపట్టింది.

## హైదరాబాద్‌కు చెందిన ఆర్వీ ఇంజనీరింగ్ ఐపీఓ దిశగా అడుగులు



హైదరాబాద్‌కు చెందిన ఆర్వీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్, మల్టీ-సెక్టోరల్, మల్టీ-డిసిప్లినరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్సల్టెన్సీ కంపెనీ, సెబీ వద్ద తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. కంపెనీ రూ.202.5 కోట్ల విలువైన తాజా షేర్లను విడుదల చేయనుండగా, ప్రమోటర్ వెంకటాచల చక్రవర్తి రెడ్డి వాటాలో భాగంగా 67.5 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎస్) రూపంలో ప్రవేశపెట్టనుంది. తాజా ఇష్యూలో వచ్చిన నిధులను కంపెనీ రూ.76 కోట్ల వరకు రుణాల చెల్లింపుకు, రూ.21.9 కోట్లు భారతీయ అనుబంధ సంస్థలో డిజిటల్ ఇంజినీరింగ్ అభివృద్ధికి, రూ.34.8 కోట్లు ఆస్ట్రేలియా అనుబంధ సంస్థలో, రూ.20.8 కోట్లు యూకే అనుబంధ సంస్థలో పెట్టుబడి పెట్టనుంది. మిగిలిన భాగాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నారు. ఈ సంస్థ ఇప్పటికే అమరావతి క్యాపిటల్ సిటీ ప్రాజెక్ట్, హైస్పీడ్ రైల్ ప్రాజెక్ట్ (బులెట్ ట్రెన్), డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్, ఒఖా-బేట్ ద్వారక కేబుల్ స్టేడ్ బ్రిడ్జ్ వంటి ప్రఖ్యాత ప్రాజెక్టులపై పనిచేసింది. ఆర్థిక సంవత్సరం 25లో కంపెనీ రూ.567 కోట్ల ఆదాయాన్ని, రూ.51 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. ఆర్వీకి ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల నుంచి అనేక ప్రాజెక్టులున్నాయి. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, రైల్వేలు, మెట్రో, గ్రీన్కో, టాటా ప్రాజెక్ట్స్, మేఘా ఇంజనీరింగ్ వంటి సంస్థలు క్లయింట్లుగా ఉన్నాయి. ఈ ఐపీఓకు సెంట్రం క్యాపిటల్ మరియు ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## ఆర్‌ఎకేసీపీఎల్ ఐపీఓకు సెబీ అనుమతి కోరుతూ దాఖలు



దేశవ్యాప్తంగా ఉన్నత స్థాయి నిర్మాణ ప్రాజెక్టులపై అనుభవం ఉన్న నిర్మాణ సంస్థ ఆర్‌ఎకేసీపీఎల్ లిమిటెడ్ రూ.1,250 కోట్ల విలువైన ప్రారంభ ప్రజా ఆఫర్ (ఐపీఓ) కోసం సెబీకి తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. ఈ ఐపీఓలో రూ.700 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్ల జారీతో పాటు, ప్రమోటర్ మరియు ఇతర షేర్ హోల్డర్ల రూ.550 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎస్) రూపంలో విక్రయించనున్నారు. ఈ నిధులను సంస్థ నిర్మాణ యంత్రాల కొనుగోలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, గత రుణాల చెల్లింపు, అనుబంధ సంస్థలైన జతిందా- లుధియానా హైవే, పొంటా సాహెబ్ హైవే, అంబాలా రింగ్ రోడ్ హైవే ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల రుణాల చెల్లింపుకు మరియు ఇతర సాధారణ వ్యాపార అవసరాలకు వినియోగించనుంది. ఆర్‌ఎకేసీపీఎల్ ఎలివేటెడ్ రోడ్లు, బ్రిడ్జులు, రోడ్ ఓవర్ బ్రిడ్జులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, డ్రైనేజ్ మరియు కాల్వ వ్యవస్థల నిర్మాణంలో విశేష అనుభవం ఉంది. ఈ జారీకి ఈక్విరస్ క్యాపిటల్ మరియు ఆనంద్ రాఠీ అడ్వైజర్స్ లిమిటెడ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

## టీవీఎస్ మోటార్ గ్లోబల్ డిజైన్ కేంద్రంగా ఇటలీలో కొత్త అధ్యాయం



టీవీఎస్ మోటార్ కంపెనీ తన అంతర్జాతీయ విస్తరణ వ్యూహంలో భాగంగా, ఇటలీలోని బొలొనియా నగరంలో గ్లోబల్ డిజైన్ %అ% ఇంజినీరింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా, టీవీఎస్ మోటార్ ఇటలీకి చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ డిజైన్ కంపెనీ "ఎంజిన్స్ ఇంజినీరింగ్ ఎస్పీఏ"ను 100% వాటాతో స్వాధీనం చేసుకుంది. ఈ సంస్థ మోటార్‌సైకిల్ రేసింగ్ అనుభవం, అధునాతన ప్రోటోటైప్ తయారీ, హై-పర్ఫార్మెన్స్ మోటార్‌సైకిళ్ల అభివృద్ధిలో ఖ్యాతి గాంచింది. ఈ కొత్త కేంద్రం టీవీఎస్‌కు భవిష్యత్‌కు తగిన, ప్రీమియం వాహనాలను రూపొందించడంలో వేగాన్ని పెంచి, మార్కెట్‌పై ప్రభావాన్ని పెంచనుంది. ఈ కేంద్రం టీవీఎస్ యొక్క బ్రిటిష్ బ్రాండ్ "నార్టన్ మోటార్‌సైకిల్స్"కు సైతం విన్నూత్న డిజైన్, అధిక నాణ్యత కలిగిన మోటార్‌సైకిళ్లను తయారు చేసే దిశగా మద్దతుగా నిలుస్తుంది. సుదర్శన్ వేణు వ్యాఖ్యానిస్తూ, "ఇటలీలోని ఈ కొత్త కేంద్రం భవిష్యత్ మొబిలిటీపై మా దృష్టిని బలపరిచే కీలక మెట్టు. ఇది టీవీఎస్ మోటార్ మరియు నార్టన్‌ల ప్రపంచ స్థాయి మోటార్‌సైకిళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల రూపొందించే సామర్థ్యాన్ని పెంచుతుంది" అని చెప్పారు. ఈ కేంద్రం ఆధునిక డిజైన్, మద్యులర్ ప్లాట్‌ఫామ్‌లు, ఏఐ ఆధారిత టూల్స్, అధునాతన పదార్థాల వినియోగం వంటి భవిష్యత్ వాహన సాంకేతికతలపై దృష్టి సారిస్తుంది. యూనివర్సిటీలతో, స్టార్టప్‌లతో, సాంకేతిక భాగస్వాములతో కలిసి పనిచేసే ఈ కేంద్రం టీవీఎస్ అభివృద్ధిని మరింత వేగవంతం చేయనుంది.

## హెచ్డీ ఫైర్ ప్రొటెక్ట్ డీఆర్‌హెచ్‌పి దాఖలు



భారతదేశానికి చెందిన అగ్ని నిరోధక పరికరాల తయారీదారుడు మరియు సరఫరాదారు అయిన హెచ్డీ ఫైర్ ప్రొటెక్ట్ లిమిటెడ్, మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వద్ద తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. ఈ కంపెనీ వాటర్, ఫోమ్, గ్యాస్ ఆధారిత అగ్ని నివారణ వ్యవస్థలతో కూడిన విస్తృత ఉత్పత్తి శ్రేణిని అందిస్తుంది. కంపెనీ అధిక శాతం ఉత్పత్తులను స్వయంగా అభివృద్ధి చేసి, జాతీయ-అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందిస్తుంది. భారీ పరిశ్రమలతో పాటు, వాణిజ్య మరియు నివాస అవసరాలను తీరుస్తూ దేశీయంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయంగా కూడా నిలదొక్కుకుంది. ఫిస్కల్ 2024లో కార్యకలాపాల ఆదాయ పరంగా భారతదేశంలో రెండవ అతిపెద్ద అగ్ని నివారణ పరికరాల తయారీ సంస్థగా, ఎక్స్‌పోర్ట్ విలువ పరంగా అగ్రస్థానంలో నిలిచిన ఈ సంస్థ, ఫిస్కల్ 2025 నాటికి 90 కంటే ఎక్కువ దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఈ ఐపీఓలో మొత్తం 2,62,84,500 ఈక్విటీ షేర్లను పెట్టుబడిదారుల విక్రయానికి అందుబాటులో ఉండగా, సంస్థకు ఈ ఇష్యూకి సంబంధించిన ఎలాంటి నిధులు లభించవు. ప్రమోటర్ అమ్మకాలలో హరిష్ నర్సీ ధరంశీ 89,83,700 షేర్లు, కుసుమ్ హరిష్ ధరంశీ 1,73,00,800 షేర్లు విక్రయించనున్నారు. షేర్ లిస్టింగ్ ద్వారా మార్కెట్‌లో కంపెనీకి మరింత ప్రజా విశ్వాసం, నమ్మకాన్ని పొందాలనే లక్ష్యంతో ఈ ఆఫర్ చేపట్టబడుతోంది. ఈ ఐపీఓకు ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్, ఆనంద్ రాఠీ అడ్వైజర్స్ లిమిటెడ్ మరియు ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## టాటా డ్యూరెకోకు "ప్రెస్టేజియస్ బ్రాండ్స్ ఆఫ్ ఇండియా 2025" గౌరవం



టాటా డ్యూరెకో (గ్రౌండ్ గ్రాన్యులేటెడ్ బ్లాస్ట్ ఫర్నేస్ స్లాగ్), భారతదేశంలోని అత్యంత విశ్వసనీయమైన బ్రాండ్లలో ఒకటిగా ఎంపికై "ప్రెస్టేజియస్ బ్రాండ్స్ ఆఫ్ ఇండియా 2025" అవార్డు గెలుచుకుంది. టాటా స్టీల్‌కు చెందిన ఇండస్ట్రియల్ బై-ప్రోడక్ట్స్ మేనేజ్‌మెంట్ డివిజన్ (ఐబీఎమ్‌డీ) ద్వారా సమర్పించబడిన ఈ బ్రాండ్, సుస్థిరతకు, బ్రాండ్ విశ్వరూపం మరియు ఉత్పత్తి నాణ్యత పరంగా ఈ గుర్తింపును పొందింది. ఈ అవార్డును సెప్టెంబర్ 21న ముంబయిలోని ఐటీసీ మరాఠా హోటల్‌లో దీ హెరాల్డ్ గ్లోబల్ మరియు బార్క్ ఏషియా సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో టాటా స్టీల్ తరఫున అమిత్ రంజన్ (చీఫ్ ఆఫ్ మార్కెటింగ్ అండ్ సేల్స్,ఐబీఎమ్‌డీ) మరియు అమిత్ కుమార్ మహాతో (హెడ్, మార్కెటింగ్ అండ్ సేల్స్ ప్లానింగ్, ఐబీఎమ్‌డీ) అందుకున్నారు. టాటా డ్యూరెకోను జాతీయ రహదారుల నిర్మాణం, గ్రీన్ కన్‌స్ట్రక్షన్, మరియు మౌలిక వసతుల అభివృద్ధిలో విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఇది బృందావన చంద్రోదయ మందిరం, పాట్నాలో గంగా నది పైన బ్రిడ్జ్, ఒడిశాలో బ్రైట్ల పవర్ ప్లాంట్ వంటి అనేక ప్రాజెక్టుల్లో ఉపయోగించబడింది. ఫర్నేస్ వేడిని నుండి ఏర్పడే ఉప ఉత్పత్తి ఆధారంగా చేసుకుని రూపొందించబడిన ఈ పోర్ట్‌ఫోలియో ఉత్పత్తి, టాటా స్టీల్ యొక్క పర్యావరణ అనుకూల దృష్టిని సూచిస్తుంది.టాటా స్టీల్ వ్యర్థాల నిర్వహణ, ఉప ఉత్పత్తుల వాడకం మరియు సుస్థిర నిర్మాణ సాధనాల ప్రోత్సాహానికి కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి.

## మొట్టమొదటి స్త్రీ ఆధ్వర్యంలోని మ్యూచువల్ ఫండ్‌గా ది వెల్త్ కంపెనీ చరిత్ర



ముంబయి: పాంటోమాత్ గ్రూప్‌కు చెందిన ది వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ తన ప్రారంభానికి నాలుగు యాక్టివ్ ఫండ్లతో (ఎన్ఎఫ్ఓలు) రూపకల్పలు ఇచ్చి భారతదేశంలో మొట్టమొదటి స్త్రీ-నేతృత్వంలోని ఏఎంసీగా చరిత్ర సృష్టించింది. ఇందులో "ఫ్లెక్సీ క్యాప్ ఫండ్, ఆర్బిట్రాజ్ ఫండ్, ఎథికల్ ఫండ్ మరియు లిక్విడ్ ఫండ్ లాంచ్ చేయబడినది. ఈ నాలుగు ఫండ్ల ప్రారంభంతో పాటు, ఇది ఎన్ఎఫ్ఓ మాదిరిగా (ఓపెన్ ఎండెడ్ ఫర్ డిజిటల్ కామర్స్) పై లాంచ్ అయిన దేశంలో తొలి ఎన్ఎఫ్ఓలు కావడం మరో కీలక ఘట్టం.ఈ నూతన ఫండ్ల లక్ష్యం %-% పెరుగుదల, స్థిరత్వం, నైతికత మరియు లిక్విడిటీ వంటి విభిన్న పెట్టుబడిదారుల అవసరాలను తీర్చడమే. ముఖ్యంగా, ది వెల్త్ కంపెనీ ఎథికల్ ఫండ్ 'సాత్విక' సిద్ధాంతాల ఆధారంగా రూపొందించబడి, మాంసాహార, మద్యం, పొగాకు, జూదం, ప్రాణుల పైన దొడ్డంగాలతో కూడిన పరిశ్రమలపై పూర్తిగా నిషేధం విధించి, ధర్మం మరియు ధనం మధ్య సామరస్యం కలిగిన పెట్టుబడి మార్గదర్శి నిలుస్తుంది.ప్రారంభ తేదీ సెప్టెంబర్ 24, ముగింపు అక్టోబర్ 8. కనిష్ఠ పెట్టుబడి రూ. 1000, సిప్ ప్రారంభం రూ. 250 నుంచి. మధు లుణావత్ (సిఇఒ), అభ్య శంకర్ (సిఐఓ %-% ఈక్విటీ), ఉమేష్ శర్మ (సిఐఓ %-% డెట్) వంటి స్త్రీలు మరియు నిపుణుల నేతృత్వంలో సంస్థ అధిక ప్రమాణాలతో, వ్యూహాత్మక దృక్పథాలతో ముందుకు సాగుతోంది. ఈ సంస్థ ప్రైవేట్ ఈక్విటీ రంగంలో పరిశీలన, రిస్క్ మేనేజ్‌మెంట్ డాక్టరీన్లు, డిస్ట్రిబ్యూటర్-ఫస్ట్ మోడల్ వంటి ప్రత్యేకతలతో భారత మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో కొత్త ప్రమాణాలను స్థాపిస్తోంది.వీటితో పాటు, ఒఎన్‌డిసి భాగస్వామ్యంతో, సైట్రిల్లా టెక్నాలజీస్ ద్వారా నేరుగా ఫండ్లను డిజిటల్‌గా అందుబాటులోకి తేవి, విస్తృత పెట్టుబడిదారుల సముదాయాన్ని చేరుకుంటుంది. ప్రస్తుతం సంస్థ 110కి నగరాల్లో 450కి పైగా ప్రాంఛైజ్ భాగస్వాములతో వ్యాప్తి సాధించింది.

## హెక్సాగన్ న్యూట్రిషన్ షేర్ల విక్రయానికి డీఆర్‌హెచ్‌పి దాఖలు



హెక్సాగన్ న్యూట్రిషన్ లిమిటెడ్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి తమ డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. ఈ సంస్థ సమగ్ర పోషకాహార రంగంలో కీలకంగా పని చేస్తూ, మూడు ప్రధాన విభాగాల్లో సేవలందిస్తోంది — బ్రాండెడ్ న్యూట్రిషన్ (బి2సి), ప్రీమిక్స్ ఫార్ములేషన్లు (బి2బి2సి), థెరప్యూటిక్ న్యూట్రిషన్ ఉత్పత్తులు (ఎ.సి.జి ఏజెన్సీ). పరిశోధన నుండి ఉత్పత్తి తయారీ, మార్కెటింగ్ వరకు మొత్తం విలువ చైన్‌ను నియంత్రించే సామర్థ్యం కంపెనీకి ఉంది. దేశీయంగా ప్రముఖ ఎఫ్ఎంసీజీ సంస్థలకు విటమిన్, ఖనిజ ప్రీమిక్స్‌లను సరఫరా చేయడంలో ఈ సంస్థ అగ్రగామిగా నిలిచింది. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి కార్యక్రమాల కింద మైక్రోన్యూట్రియంట్ పౌడర్లను సరఫరా చేసే అగ్రగణ్య లైసెన్స్ కలిగిన కంపెనీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.ఈ సంస్థను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ప్రాథమిక పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ద్వారా నిధులను సమీకరించబోతోంది. మొత్తం షేర్ల విక్రయం ద్వారా 3,08,59,704 ఈక్విటీ షేర్లు అమ్మకానికి ఉంచబడుతున్నాయి. ఈ ఆఫర్ ఫర్ సేల్ రూపంలో మాత్రమే ఉండడం వల్ల కంపెనీకి నేరుగా ఎలాంటి నిధులు రావు. ఇందులో 15,36,477 షేర్లు అరుణ్ పురుషోత్తమ్ కెల్కర్, 2,41,88,993 షేర్లు సుభాష్ పురుషోత్తమ్ కెల్కర్ అమ్మకానికి ఉంచారు. అలాగే ప్రమోటర్ గ్రూప్ సభ్యులైన నూతన సుభాష్ కెల్కర్ 36,08,142 షేర్లు, అదిత్య కెల్కర్ 15,26,092 షేర్లను అమ్మబోతున్నారు. ఈ ఆఫర్‌కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఇక్విరస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇంటెన్సివ్ క్యాపిటల్ పార్ట్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహరిస్తున్నాయి. ఈ లిస్టింగ్ ద్వారా కంపెనీకి మార్కెట్‌లో విశ్వసనీయత పెరగడం, వ్యాపార విస్తరణకు దారితీసే అవకాశాలు ఉన్నాయి.

### ఐదవ తరం యుద్ధ విమానాల కోసం ఎల్అండ్‌టీ, బీఈఎల్ భాగస్వామ్యం



భారత వాయుసేన కోసం అభివృద్ధి చేస్తున్న అధునాతన మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు మద్దతుగా లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్అండ్‌టీ), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)లు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. భారత ప్రభుత్వ ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ విడుదల చేసిన "ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్" ప్రకటనకు ఈ భాగస్వామ్యాలు ప్రతిస్పందనగా దరఖాస్తు చేయనున్నాయి. ఈ కలయిక ద్వారా ఎల్అండ్‌టీ యొక్క వ్యూహాత్మక రక్షణ మరియు అంతరిక్ష వ్యవస్థల అనుభవం, బీఈఎల్ యొక్క రక్షణ ఎలక్ట్రానిక్స్ నైపుణ్యం కలసి, భారతదేశ ఐదవ తరం యుద్ధవిమాన అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందించనుంది.

## ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేడే సేల్‌తో భారీ డిస్కౌంట్లు



ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తమ ప్రయాణికుల కోసం పేడే సేల్ ప్రకటించింది, ఇందులో దేశీయ టికెట్లు ₹1,200 నుండి, అంతర్జాతీయ టికెట్లు ₹3,724 నుండి ప్రారంభమవుతున్నాయి. ఈ ఆఫర్ సెప్టెంబర్ 27 నుండి మొదలై అక్టోబర్ 1, 2025 వరకు బుకింగ్‌కు అందుబాటులో ఉంటుంది. ప్రయాణాలు అక్టోబర్ 12 నుండి నవంబర్ 30 మధ్య జరగాలి. ప్రయాణికులు "ఫ్లాయిక్స్" అనే ప్రోమో కోడ్‌ను ఉపయోగించి డిస్కౌంట్ ధరలలో టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఎక్స్‌ప్రెస్ లైట్ టికెట్లతో ప్రయాణించేవారికి 15 కేజీల చెక్-ఇన్ లగేజ్ (డొమెస్టిక్) ₹1,500కి, 20 కేజీల ఇంటర్నేషనల్ లగేజ్ ₹2,500కి అందుబాటులో ఉంటుంది.ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యాప్ ద్వారా బుక్ చేసుకునే వారికి కన్వీనియెన్స్ ఫీజు లేదు. న్యూ ఫ్లాన్ లో భాగంగా, బిజినెస్ క్లాస్ సీట్లపై 20% డిస్కౌంట్, గౌర్మెయిర్ హాట్ మీల్స్, ఎక్కువ లగేజ్ అలవెన్స్, ప్రియారిటీ చెక్-ఇన్ వంటి లాభాలు ఉన్నాయి. బిజినెస్ క్లాస్ సీట్లు 40 కొత్త బోయింగ్ 737-8 విమానాల్లో అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, సైనికుల కుటుంబాలకు ప్రత్యేక డిస్కౌంట్లు, ఇంకా ఈఎంఐ, ఇప్పుడే కొనండి తర్వాత చెల్లించండి లాంటి ఫ్లెక్సిబుల్ పేమెంట్ ఆప్షన్స్ ఉన్నాయి. మాస్టర్‌కార్డ్ వినియోగదారులకు డొమెస్టిక్ ఫ్లైట్స్‌పై ₹250, అంతర్జాతీయ ఫ్లైట్స్‌పై ₹600 డిస్కౌంట్ అదనంగా లభిస్తుంది.

## జీఎస్టీ తగ్గింపు, స్వదేశీ ఉత్పత్తులకు గోద్రెజ్ భరోసా కొనసాగుతుంది



గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ అప్లయన్సెస్ విభాగం వ్యాపార నేత మరియు కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు కమల్ నంది పేర్కొనగా, ప్రధానమంత్రి పిలుపునిచ్చిన "స్వదేశీ - భారత్‌లో తయారు చేసిన ఉత్పత్తులు" వినియోగాన్ని గోద్రెజ్ పూర్తిగా మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇది భారతీయ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించడంలో గోద్రెజ్ చూపుతున్న దీర్ఘకాలిక నిబద్ధతకు సరిపోతుందని పేర్కొన్నారు. సంస్థ ఉత్పత్తుల్లో 99 శాతం పైగా దేశీయంగా తయారవుతున్నాయి, ముఖ్యంగా ఎయిర్ కండీషనర్లు పూర్తిగా భారత్‌లో తయారు అవుతున్నాయని తెలిపారు. గృహోపయోగ వస్తువులపై జీఎస్టీ తగ్గింపు వల్ల కండీషనర్లు, డిష్‌వాషర్లపై సుమారు 8 శాతం ధర తగ్గింపు జరుగుతుందని, ఈ లాభాన్ని పూర్తిగా వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ చర్యలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న పండుగ మార్కెట్ అవసరాలకు సరిపోయేలా, వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచుతాయి. ఈ పండుగ సీజన్‌లో మొత్తం అమ్మకాలు 40 శాతం వృద్ధిని, ప్రత్యేకంగా ఎయిర్ కండీషనర్ల అమ్మకాల్లో 100 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ధరల సౌలభ్యం, లభ్యత, ఉత్పత్తుల విభిన్నత ద్వారా మార్కెట్‌లో తమ స్థానం మరింత బలపడుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.

## క్రోమా ఫెస్టివల్ 35% తగ్గింపు ఆఫర్లు ప్రారంభం




టాటా గ్రూప్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ రిటైల్ సంస్థ క్రోమా, ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ పేరిట దసరా, ధన్తెరాస్, దీపావళి, ఛాట్ పూజ వంటి పండుగల సందర్భంగా భారీ ఆఫర్లను ప్రకటించింది. అక్టోబర్ 23 వరకు కొనసాగనున్న ఈ వేడుక మహోత్సవం ద్వారా టీవీలు, స్మార్ట్‌ఫోన్లు, ఏసీలు, ల్యాప్‌టాప్‌లు, వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లు, హోం ఆడియో, కిచెన్ ఉపకరణాలు వంటి విభాగాల్లో 15% నుండి 45% వరకు ఫ్లాట్ తగ్గింపులు అందిస్తోంది. అంతేకాకుండా, ఎంపిక చేసిన బ్రాండ్లపై 20% వరకు క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, ఎంబిఐ సౌకర్యాలు కూడా ఉన్నాయి. ఇటీవల జీఎస్టీ తగ్గింపుల వల్ల టీవీలు మరియు ఏసీలపై అదనంగా 10% తగ్గింపు లభిస్తోంది. 560కు పైగా స్టోర్లు, 200కు పైగా నగరాల్లో విస్తృత నెట్‌వర్క్, www.croma.com మరియు టాటా న్యూ యాప్‌లో కూడా ఈ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. పండుగ సందర్భంగా వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో పరిశీలించి, నేరుగా స్టోర్‌లో తీసుకెళ్లడం, నిపుణుల సలహాలు, పేపర్‌లెస్ చెక్అవుట్ వంటి అనేక సౌకర్యాలతో క్రోమా కొనుగోళ్ల అనుభవాన్ని మరింత సౌకర్యవంతం చేసింది. 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' ద్వారా ప్రతి కుటుంబంలో ఆనందం పంచేందుకు క్రోమా కట్టుబడి ఉందని సంస్థ ప్రతినిధి తెలిపారు.

## ఆక్స్‌ఫర్డ్ సమర్విల్లేలో నటరాజన్‌కు ఫౌండేషన్ ఫెలోషిప్ గౌరవం



టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌ను ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని సమర్విల్ కాలేజ్ ఫౌండేషన్ ఫెలోగా గౌరవించింది. ఇది సమర్విల్ కాలేజ్ అందించే అత్యున్నత గౌరవం కాగా, సామాజిక సంక్షేమం మరియు విద్యా అభివృద్ధిలో దోహదపడిన గొప్ప దాతృత్వానికి గుర్తింపుగా ప్రదానం చేయబడుతుంది. 2025 సెప్టెంబర్ చంద్రాను కాలేజ్ గవర్నింగ్ బాడీ మరియు అప్పటి ప్రిన్సిపాల్ అయిన బారోనెస్ జాన్ రాయల్ ఎన్నుకున్నారు. సెప్టెంబర్ 23న జరిగిన అధికారిక కార్యక్రమంలో, ఆక్స్‌ఫర్డ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఐరీన్ ట్రేసీ, భారత హై కమిషనర్ అతను విక్రమ్ దొరైస్వామి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. రతన్ టాటా గౌరవార్థం నిర్మించనున్న నూతన 'రతన్ టాటా భవనం'కు చంద్ర ఇచ్చిన మద్దతును గుర్తించి, ఈ ఫెలోషిప్‌ను అందించారు. ఈ భవనం ఒక్స్‌ఫర్డ్ ఇండియా సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌కు శాశ్వత కేంద్రంగా నిలవనుంది. ఇది భారత సహా ప్రపంచ దేశాలకు సంబంధించిన స్థిరమైన అభివృద్ధిపై పరిశోధనల కేంద్రంగా పనిచేస్తోంది. చంద్ర మాట్లాడుతూ సమర్విల్ కాలేజ్ దశాబ్దాలుగా నిశ్శబ్దంగా ప్రపంచంలో అత్యవసరమైన సమస్యలపై పని చేస్తూ ముందడుగు వేస్తోందని, రతన్ టాటా చూపిన విలువలతో ఇది అన్నుసంధానించబడిందని చెప్పారు. తాను, టాటా గ్రూప్ ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

## ఫామ్ పీస్ ఐపీఓ దాఖలాపై బీఎస్ఈ ఎస్ఎంఈకు ప్రకటన

అహ్మదాబాద్‌కు చెందిన ఇంటిగ్రేటెడ్ కాంట్రాక్ట్ ఫార్మింగ్ సంస్థ ఫామ్ పీస్ లిమిటెడ్ తన ప్రాథమిక ప్రజాపత్ర ఆఫర్ (ఐపీఓ) కోసం బీఎస్ఈ ఎస్ఎంఈ వద్ద డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఈ ఐపీఓ ద్వారా ₹10 ముఖ విలువ కలిగిన 54,24,000 ఈక్విటీ షేర్లను విడుదల చేయనున్నారు. కంపెనీ గుజరాత్‌లో 5,100 ఎకరాల విస్తీర్ణంలో 763 రైతులతో భాగస్వామ్యంగా 55,000 మెట్రిక్ టన్నుల ఫ్రెంచ్ ఫ్రైస్ గ్రేడ్ బంగాళాదుంప ఉత్పత్తిని చేపడుతోంది. సంస్థ సంతాణా, గ్రిసోనా, ఇన్నోవేటర్, లేడీ రోసెట్టా, డివోసానా వంటివంటి ప్రాసెసింగ్ రకాల బంగాళాదుంపలను వినియోగదారులకు సరఫరా చేస్తోంది. ఆర్థిక సంవత్సరం 25లో ₹79.24 కోట్ల ఆదాయంతో ₹6.66 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. వచ్చే ఫండ్స్‌లో ₹23 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు వినియోగించనున్నారు. సంస్థ 100% బైబ్యాక్ మోడల్‌లో రైతుల పంటలను ముందుగానే ఖరారు చేసిన ధరలకు కొనుగోలు చేస్తూ, ధరల అస్థిరతను తగ్గిస్తుంది. దీని ద్వారా రైతులకు పెట్టుబడి భద్రత, నాణ్యతకు ప్రోత్సాహం లభిస్తోంది. తమ సొంత మొబైల్ యాప్ ద్వారా సాగు చక్రాన్ని పర్యవేక్షిస్తూ పారదర్శకత, ట్రేసబిలిటీ కల్పిస్తోంది. నీటి వినియోగాన్ని 50% తగ్గించే డ్రిప్ సిస్టమ్, సోలార్ ఎనర్జీ ఉపయోగం, మట్టి ఆరోగ్య పరిరక్షణ, కీలక మందులపై ఆధారాన్ని తగ్గించే సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తోంది. వ్యవసాయం, ప్రాసెసింగ్, ఆర్థిక రంగాల్లో అనుభవం కలిగిన నిపుణుల బృందం సంస్థను నడిపిస్తోంది. ఈ ఐపీఓ ద్వారా సంస్థ మరింత విస్తరణకు మద్దతుగా నిలవనుంది.

## జాకీ 'డిజైన్డ్ టు డిసఅపియార్'తో మహిళల లోదుస్తుల విస్తరణ




పేజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ద్వారా అమెరికా ఆధారిత జాకీ బ్రాండ్ భారతదేశంలో కొత్తగా మహిళల కోసం రూపొందించిన లోదుస్తుల సేకరణను ప్రారంభించింది. 'డిజైన్డ్ టు డిసఅపియార్' అనే ప్రచారంతో భాగంగా విడుదలైన ఈ కలెక్షన్, అత్యాధునిక బాండింగ్ సాంకేతికతతో తయారుచేయబడింది. ఇది దుస్తుల అడుగున కనిపించకుండా మృదువైన, సౌకర్యవంతమైన అనుభూతిని ఇస్తుంది. టీషర్ట్ బ్రాలు, స్ట్రాప్‌లెస్ బ్రాలు, లౌంజ్ బ్రాలు వంటి మల్టీ-ఒకేషన్ శైలులు అందుబాటులో ఉన్నాయి. పేవర్ తరహాలో ఉన్న ఉత్పత్తుల బాండెడ్ కన్‌స్ట్రక్షన్ అందించడంతో పాటు రేఖలు లేకుండా సరిపోయే డిజైన్‌ను కలిగి ఉంటాయి. నూతన శైలిలో ఉండే న్యూట్రల్ కలర్ ప్యాలెట్, ఆధునిక మహిళల అవసరాలకు తగినదిగా రూపొందించబడింది. ఈ కొత్త కలెక్షన్ నిత్య జీవితం నుండి పండుగ వేడుకల దాకా ఉపయోగపడేలా రూపొందించబడింది. బ్రాండ్ యొక్క మార్కెటింగ్ అధికారి నిహాల్ రాజన్ ప్రకారం, ఈ ఉత్పత్తులు గౌరవాన్ని కాకుండా మెరుగుపరిచేలా ఉండాలన్న లక్ష్యంతో రూపొందించబడ్డాయి. అంతేకాక, జాకీ తమ "సైజ్ చెక్" ఇన్-స్టోర్ సేవ ద్వారా సరైన సైజును ఎంచుకునే అవకాశాన్ని మహిళలకు కల్పిస్తోంది.



"మన లక్ష్యం ఎంత బలంగా ఉంటే, ఆ దిశగా జరగడం అంత వేగంగా జరుగుతుంది.
జా పవన్ కళ్యాణ్



"భయం నీలో ఉందని గుర్తించు, అది నిన్ను కట్టు పడేస్తుంది
- విక్టర్ ఫ్రాంక్ల్



"మంచి చేయడం ఎప్పటికీ వృధా కాదు."
మహాత్మా గాంధీ

# ఆర్ఎస్ఎస్ నిజమైన బలాలు నిస్వార్ధం, క్రమశిక్షణలే

- 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ
- విజయదశమి రోజునే ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం
- ఆ ప్రయాణం అపూర్వం, స్ఫూర్తిదాయకం
- భారతీయ బానిస సంకెళ్లు తొలగించేలా స్ఫూర్తి దాయక పోరాటం
- ఆత్మన్యూనతా భావం రూపు మాపి స్వతంత్ర సమరం
- 126వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : నిస్వార్ధ సేవా స్ఫూర్తి, క్రమశిక్షణలే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నిజమైన బలాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆర్ఎస్ఎస్ వలంటీర్లు ప్రతీ పనిలోనూ 'నేషన్ ఫస్ట్'కే ప్రాధాన్యత ఇస్తారని కొనియాడారు. 100వ వ్యవస్థాపక దినోత్సవాలను ఆర్ఎస్ఎస్ ఘనంగా నిర్వహించుకుంటున్న వేళ ఆదివారం రోజు 126వ 'మన్ కీ బాత్'లో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

**విజయదశమి రోజునే ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం :** "ఇంకొన్ని రోజుల్లో మనం విజయ దశమిని జరుపుకోబోతున్నాం. ఓ కారణం వల్ల ఈసారి విజయదశమి చాలా స్పెషల్గా నిలువనుంది. సరిగ్గా 100ఏళ్ల క్రితం విజయదశమి పండుగ రోజునే ఆర్ఎస్ఎస్ ఆవిర్భ వించింది. ఈ విజయదశమి రోజునే ఆర్ఎస్ఎస్ శత వార్షికోత్సవం కూడా జరగనుంది. ఆ సంస్థ వందేళ్ల ప్రస్థానం అపూర్వమైంది మాత్రమే కాదు, స్ఫూర్తిదాయ కమైంది కూడా. వందేళ్ల క్రితం ఆర్ఎస్ఎస్ ఏర్పాటైన సమయానికి మన దేశం బానిస సంకెళ్లలో ఉంది. శతాబ్దాల తరబడి బానిస సంకెళ్లలో బందీ అయినందు వల్ల భారతీయుల ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవాలకు మానిపోని గాయమైంది. దేశ ప్రజల్లో ఆత్మన్యూనతా భావం ఏర్పడింది. అందుకే దేశానికి స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో, సైద్ధాంతిక బానిసత్వం నుంచి స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యం." అని ప్రధాని మోదీ అన్నారు.

**వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం :** వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం స్వదేశీ తయారీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 126వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాని అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి ధరించాలని కోరారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారని గుర్తు చేశారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ గత 11 ఏళ్లుగా మళ్లీ పెరుగుతోందని అన్నారు. ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని కోరారు.

"రానున్న రోజుల్లో వరుసగా పండుగలు ఉన్నాయి. ప్రతి పండుగకి మనం వస్తువు లను కొనుగోలు చేస్తాం. ఈసారి జీఎస్టీ ఆదా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఒక బలమైన సంకల్పంతో పండుగలను మరింత ప్రత్యేకంగా మార్చొచ్చు. ఈ దఫా పండు గలను స్వదేశీ ఉత్పత్తులతోనే జరుపుకుంటామని నిర్ణయించుకుంటే, పండుగ తాలుకా సంతోషం మరింత రెట్టింపు అవుతుంది. షాపింగ్ చేసే సమయంలో ఓకల్ ఫర్ లోకల్ మంత్రాన్ని గుర్తుంచుకోవాలి. దేశంలో తయారైన వస్తువులనే కొనండి. చేనేత, హస్తకళాకారులు రూపొందించిన ఉత్పత్తులనే ఇంటికి తీసుకెళ్లండి. భారత పౌరులు కష్టపడి తయారు చేసిన వస్తువులనే వినియోగించండి. వీటిని పాటించడం ద్వారా మనం కేవలం వస్తువులను మాత్రమే ఇంటికి తీసుకెళ్లడం లేదు. ఒక విశ్వాసాన్ని తీసుకెళుతున్నాం. ఆత్మ నిర్భర భారత్ సాకారం కావాలంటే అందుకు స్వదేశీ ఒక్కటే మార్గం" అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

**యునెస్కో జాబితాలోకి 'ఛట్ పూజ' :** "మన పండుగలే మన సంస్కృతిని కలకాలం సజీవంగా ఉంచుతాయి. 'ఛట్ పూజ' సందర్భంగా మనం అస్తమిస్తున్న సూర్యుడిని పూజలతో గౌరవిస్తాం. 'యునెస్కో అపూర్వ సాంస్కృతిక వారసత్వ జాబితా'లో 'ఛట్ పూజ'ను చేర్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ చేరిక జరిగితే, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజలు ఈ పండుగ ప్రాధాన్యం గురించి తెలుసుకోవడం మొదలుపెడతారు. అంతర్జాతీయ పండుగగా 'ఛట్ పూజ' మారుతుంది. కొంతకాలం క్రితం మా ప్రభుత్వం చొరవ వల్లే కోల్కతా దుర్గాపూజను యునెస్కో జాబితాలో చేర్చారు" అని మోదీ తెలిపారు.




**ప్రతీ భారతీయుడికి స్ఫూర్తిప్రదాత భగత్ సింగ్ :** "అమర్ షహీద్ భగత్ సింగ్ ప్రతీ భారతీయుడికి స్ఫూర్తిప్రదాత. ప్రత్యేకించి దేశ యువతకు ఆయనంటే చాలా ఇష్టం. భగత్ సింగ్ జయంతిని(సెప్టెంబరు 27) పురస్కరించుకొని దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను మనమంతా గుర్తుకు తెచ్చుకోవాలి. ప్రఖ్యాత గాయకురాలు దివంగత లతా మంగేష్కర్ ఆలపించిన దేశభక్తి గీతాలు నేటికీ అందరికీ గుర్తున్నాయి. ఆదివారం రోజున ఆమె జయంతి జరుగుతోంది. భగత్ సింగ్, లతా మంగేష్కర్లకు నా నివాళులు. " అని – ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

**దిల్నా, రూపలతో సంభాషించిన ప్రధాని :** లతా మంగేష్కర్ పాడిన దేశభక్తి గీతాలను ప్రధాని మోదీ కొనియాడిన తర్వాత, ఆమె ఆలపించిన 'జ్యోతి కలశ్ ఛల్కే' పాటను ప్లే చేశారు. ఇక ఈ ప్రసారం సందర్భంగా మహిళా నేవీ అధికారులు లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపలతో ప్రధాని మోదీ సంభాషించారు. 'ఐఎన్ఎస్వీ తరిణి' అనే బోటులో సాహసోపేతంగా, ఎంతో పట్టుదలతో నావికా సాగర్ పరిక్రమను నిర్వహించినందుకు వారిద్దరిని ఆయన అభినందించారు.

# రెండేళ్లుగా యుద్ధం

### 66 వేలు దాటిన మృతుల సంఖ్య



గాజా : అంతర్జాతీయంగా తీవ్రస్థాయి లో విమర్శలు ఎదురవుతున్నప్పటికీ.. గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆపడం లేదు. దాదాపు రెండేళ్లుగా కొనసా గుతున్న ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం కారణంగా గాజాలో మృతుల సంఖ్య 66 వేలు దాటింది. మరో 1.68 లక్ష ల మంది గాయపడ్డారని స్థానిక ఆరో గ్యశాఖ వెల్లడించింది. మృతుల్లో దాదాపు సగం మంది మహిళలు, చిన్నారులేనని అంచనా వేసింది. శిథిలాల కింద వేలాది మంది చిక్కుకున్నట్లు భావిస్తోంది. గత 24 గంటల్లోనే 79 మంది మరణిం చినట్లు తెలిపింది. అయితే.. మొత్తం మృతుల సంఖ్యలో సామాన్య పౌరులు, యుద్ధం లో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్పై హమాస్ ఉగ్రవాదులు మెరుపుదాడులకు పాల్పడిన విష యం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా హమాస్ నెట్వర్క్ అంతమే లక్ష్యంగా టెల్అవీవ్ విరుచుకుపడుతోంది. ఫలితంగా గాజా జనాభాలో దాదాపు 90 శాతం మంది నిరాశ్ర యులుగా మారారు. మరణాలతోపాటు పెద్దఎత్తున విధ్వంసం, మానవతా సంక్షోభం, కరవుతో పరిస్థితులు మరింత దుర్భరంగా మారాయి. కొన్నిరోజులుగా గాజా సిటీ లక్ష్యంగా ఇజ్రాయెల్ తన దాడులను ముమ్మరం చేసింది. మరోవైపు.. ప్రపంచ దేశా లు నెతన్యాహు సర్కారు తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి. ఇటీవల ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి.

# భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం: రష్యా



మాస్కో: ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్లో పర్యటించనున్నట్లు ఆ దేశ విదే శాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ పేర్కొన్నా రు. ఐక్యరాజ్యసమితి జన రల్ అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యారు.అనంతరం భారత విలేకరులతో మాట్లాడారు. డిసెంబరు లో పుతిన్ భారత్లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకే తికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాది లో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్లో పర్యటిస్తానని తెలిపారు. వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానా లపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.

# ఇరాన్మీద ఆంక్షలు పునరుద్ధరించిన ఐరాస!



ఇరాన్క్: ఇరాన్ అణు కార్యక్రమంపై ఆంక్షలను ఐరాస పునరు ద్ధరించిం ది. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఇవి అమ ల్లోకి వచ్చాయి. దీంతో ఇప్ప టికే ఆహా రం, నిధుల కొరత ఎదుర్కొం టున్న ఆ దేశం మరింత కష్టాల్లోకి జారనుంది. ఆంక్షలను ఆపేందుకు చివరి నిమిషం వరకు ఇరాన్ ప్రయత్నిం చినా విఫల మైంది. ఐరాస ఆంక్షల ప్రకారం.. ఇరాన్కు విదేశాల్లో ఉన్న ఆస్తులను స్తంభింప జేయడం, ఆయుధ డీల్సను నిలిపివే యడం వంటివి చేయనున్నారు. ఇరాన్ బాలిస్టిక్ మిసైల్ ప్రోగ్రామ్పై చర్యలు తీసుకో వడం కూడా ఈ జాబితాలో ఉంది. నిజానికి అక్టోబర్ 18తో ఈ ఆంక్షలు శాశ్వతం గా తొలగిపోవాల్సి ఉంది. అయితే గతంలో జరిగిన జాయింట్ కాంప్రిహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ (జేసీపీవోఏ) ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించింది. దీంతో ఆంక్షలు ఎదుర్కో వాల్సి వచ్చింది. జేసీపీవోఏ ఒప్పం దం ప్రకారం.. అందులో సంతకం చేసిన ఏ దేశమైనా అవసర మైతే ఆంక్షలను పున రుద్ధరించవచ్చు. ఈ నేపథ్యంలో టెహ్రాన్ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఐరోపా దేశాల ప్రతినిధులు ఆగస్టులోనే ఐరాసకు వెల్లడించారు. జర్మనీ, యూకే 30 రోజుల క్రితమే ఆంక్షలను పునరుద్ధరిం చాలని నిర్ణయించాయి. దీనికి తోడు ఈ ప్రక్రియను ఐరాస భద్రతా మండలి వీటో చేయడానికి వీల్లేకుండా డిజైన్ చేశారు. దీంతో చైనా, రష్యా ఈ విషయంలో ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండ గా రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ మాట్లాడుతూ ఈ ఆంక్షలు ఇరాన్కు ఉచ్చు గా అభివర్ణించారు.

# విజయ్‌ను నేతగా యూత్ ఎలా స్వీకరిస్తుంది?

- 'కరూర్' బాధితలను పరామర్శించరా?
- - తొక్కిసలాట తో సంబంధం లేదన్నట్టు విజయ్ ప్రవర్తన
- తమిళనాడు బీజేపీ నేతల ఆగ్రహం



చెన్నై : కరూర్ తొక్కిసలాట బాధిత కుటుంబాలను టీవీకే అధినేత విజయ్ పరామర్శించకపోవడాన్ని తమిళనాడు బీజేపీ నేత వినోజ్ పి సెల్వం తప్పుపట్టారు. ఒక్క విజయ్ తప్ప అన్ని పార్టీల నేతలు రాత్రికి రాత్రి కరూర్కు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారని ఆయన తెలిపారు. తొక్కిసలాట ఘటనలో గాయాలపాలైన, చనిపోయిన వారితో సంబంధమేం లేదు అన్నట్టుగా విజయ్ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. కరూర్లో తొక్కిసలాట జరిగిన తర్వాత విజయ్ కారులో తిరుచ్చికి, విమానంలో చెన్నైకు, మళ్లీ కారులో పనైయ్యూర్కు వెళ్లారని వినోజ్ పి సెల్వం చెప్పారు. కరూర్లో ఏం జరిగిందో తెలియనట్టుగా విజయ్ మౌనంగా ఇంట్లో ఉంటున్నారని పేర్కొన్నారు. దీంతో విజయ్ జవాబుదారీతనంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి వ్యక్తిని తమిళనాడు యువత తమ నేతగా ఎలా స్వీకరిస్తుందని ఆయన ప్రశ్నించారు. విజయ్ లాంటి వ్యక్తిని నేతగా స్వీకరించడం సిగ్గుచేటు అంశమని ధ్వజమెత్తారు. కాగా, నటుడు విజయ్కు చెందిన టీవీకే పార్టీ తమిళనాడులోని కరూర్లో శనివారం రాత్రి నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాటపై అంతటా చర్చ జరుగుతోంది. దీనిపై బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే పార్టీల అగ్ర నేతలు తాజాగా స్పందించారు.

**దర్యాప్తు నివేదిక వచ్చే వరకు వేచి చూద్దాం : తమిళిసై**
కరూర్ బాధిత కుటుంబాలను తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి ఆమె భరోసా ఇచ్చారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. గాయాలపాలైన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తమిళిసై చెప్పారు. ఈ ఘటనపై జరుగుతున్న దర్యాప్తు నివేదిక వచ్చే వరకు వేచి చూడాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై సంచలనాల కోసం పాకులాడటం కంటే హేతుబద్ధంగా, వాస్తవిక కారణాల ప్రకారం స్పందిస్తే బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. క్షతగాత్రులు కోలుకున్న తర్వాత, ఏం చేయాలనేది చూస్తామన్నారు.

**ప్రభుత్వం, పోలీసుల నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట : కే అన్నామలై**
తమిళనాడు ప్రభుత్వం, పోలీసుల నిర్లక్ష్యం వల్లే కరూర్లో తొక్కిసలాట జరిగిందని బీజేపీ నేత కే అన్నామలై ఆరోపించారు. అదొక షాకింగ్ ఘటన అని, దాన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పిల్లలు, మహిళలు సహా దాదాపు 40 మంది చనిపోవడం బాధాకరమన్నారు. ఎంతోమంది గాయాలతో చికిత్స పొందుతున్నారు. రాజకీయ పార్టీ సభకు హాజరయ్యే జనం సంఖ్యను బట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడం పోలీసుల బాధ్యతని అన్నామలై తెలిపారు. జనం సంఖ్యకు సరిపడే సభా వేదికకే పోలీసులు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సభాస్థలిలో తగిన సంఖ్యలో పోలీసులను మోహరించాల్సి ఉండగా, అలా జరగలేదన్నారు.

**బాధిత కుటుంబాల రోదనలు గుండె లోతులను తాకాయి : తమిళనాడు సీఎం స్టాలిన్**
"కరూర్లో జరిగిన ఘటన నన్ను కలచివేసింది. బాధిత కుటుంబాల రోదనలు, కన్నీరు నా గుండె లోతులను తాకాయి. చాలా బాధగా అనిపించింది. తొక్కిసలాటలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్సపొందుతున్న వారికి రూ.1 లక్ష చొప్పున చేయూతను అందిస్తాం. వారంతా త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని తమిళనాడు సీఎం స్టాలిన్ 'ఎక్స్' వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.

**జనం రద్దీ నిర్వహణలో ఏదో లోపముంది : కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్**
కరూర్లో జరిగిన తొక్కిసలాట ఘటనతో దేశంలో జనం రద్దీని నిర్వహించడంలో ఉన్న లోపాలు మరోసారి బయటపడ్డాయని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. గతంలోనూ ఇలాంటి పలు విషాదాలు జరిగాయన్నారు. బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటన అందరికీ గుర్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా విషాదాల్లో ప్రజలు విలువైన ప్రాణాలను కోల్పోతుండటాన్ని చూస్తే చాలా బాధ కలుగుతుందని థరూర్ చెప్పారు. భారీ సంఖ్యలో జనం గుమిగూడే ప్రదేశాల్లో అమలు చేసేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు, నియమ నిబంధనలను రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తద్వారా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. భారీ జనం రద్దీ నిర్వహణ విషయంలో దేశంలో ఏదో లోపం జరుగుతోందన్నారు. ప్రజల విలువైన ప్రాణాలను కాపాడేందుకు, దీనిపై జాతీయ స్థాయి పాలసీని రూపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాజకీయ ప్రముఖులు, మూవీ స్టార్స్, క్రికెటర్ల కార్యక్రమాలకు భారీగా తరలి వచ్చే జనం ప్రాణాలను కాపాడేందుకు కఠినమైన రూల్స్ను అమలు చేయాలన్నారు.

# ఫార్మా ఎగుమతులపై సుంకం ఎత్తివేత

- భారత్ కు గుడ్ న్యూస్ చెప్పిన చైనా
- 30 శాతం నుంచి సున్నాగా నిర్ణయించినట్టు ప్రకటన

### ట్రంప్ 100 టారిఫ్స్ తర్వాత చైనా సర్కారు సంచలన నిర్ణయం..

న్యూఢిల్లీ : అమెరికన్ సుంకాలు, ట్రంప్ తీరుతో భారత్, చైనాలు తమ సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల చైనాలో జరిగిన షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్ సీ ఓ) సమావేశంలో మోడీ, జిన్ పింగ్ మధ్య సమావేశాలు ప్రపంచాన్ని ఆకర్షించాయి. ప్రధాని మోడీకి చైనా ఘన స్వాగతం పలికింది. ఇదే సమయంలో పుతిన్, మోడీ, జిన్ పింగ్ ఉన్న ఫోటో వైరల్గా మారింది. ఇదిలా ఉంటే, తాజాగా చైనా భారత్కు గుడ్ న్యూస్ చెప్పింది. అమెరికా భారతీయ ఫార్మాను దెబ్బతీసే విధంగా 100 శాతం సుంకాల విధింపు ప్రకటన తర్వాత, చైనా భారతీయ ఫార్మా ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని 30 శాతం నుంచి సున్నాకు తగ్గించింది. భారతీయ ఔషధ తయారీదారులు ఎలాంటి కస్టమ్స్ సుంకాలు చెల్లించకుండా చైనాకు మందుల్ని ఎగుమతి చేయడానికి వీలు కలుగుతుంది. ఈ నిర్ణయం రాబోయే ఏళ్లలో భారతీయ ఫార్మా ఎగుమతులను బిలియన్ డాలర్లకు పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔషధ దిగుమతులపై 100 శాతం సుంకాన్ని విధించిన వెంటనే ఈ ప్రకటన వచ్చింది. ట్రంప్ నిర్ణయం భారతీయ ఫార్మాను దారుణంగా దెబ్బతీస్తుంది. ఇప్పుడు చైనా నిర్ణయం వల్ల భారతీయ కంపెనీలకు సరసమైన ధరలకు ప్రత్యామ్నాయంగా చైనీస్ మార్కెట్ని అందిస్తుంది. భారతదేశాన్ని 'ప్రపంచ ఫార్మసీ'గా పిలుస్తారు, ఇది ప్రపంచవ్యాప్తంగా సరసమైన జనరిక్ మందులు మరియు వ్యాక్సిన్లను సరఫరా చేస్తుంది. ఇప్పుడు చైనా సున్నాకు



సుంకాన్ని తగ్గించడంతో భారీ జనాభా ఉన్న ఆ దేశ మార్కెట్ని ఇండియన్ కంపెనీలు అందిపుచ్చుకోనున్నాయి. ఈ చర్య భారత్, చైనా వాణిజ్య సంబంధాలను సమతుల్యం చేయడానికి సహాయపడుతుందని వాణిజ్య విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఉగ్రవాదాన్ని ఫ్యాక్టరీల్లా నడుపున్నారు

### ఇది ప్రపంచ శాంతికి అతిపెద్ద ముప్పు

### ఐరాసలో విదేశాంగ మంత్రి జైశంకర్ పాక్ పై ఫైర్..



ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత విదే శాంగ మంత్రి ఎస్ .జైశంకర్, పాకిస్థాన్పై నిప్పులు చెరిగారు. పేరు ప్రస్తావించకుండానే, ఓ దేశం ఉగ్రవాద కేంద్రా లను ఫ్యాక్టరీల్లా నడుపు తోందని, అని అన్నారు. న్యూఢిల్లీః ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ , పాకిస్థాన్ పై నిప్పులు చెరి గారు. పేరు ప్రస్తావించకుండానే ఓ దేశం ఉగ్రవాద కేంద్రాలను ఫ్యాక్టరీల్లా నడుపు తోందని, ఇది ప్రపంచ శాంతికి అతిపెద్ద ముప్పు అని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఉగ్రవాద నిర్మూలనకు కృషి చేస్తుంటే, కొన్ని దేశాలు మాత్రం ఉగ్రవాదాన్ని విదేశాంగ విధానంగా మార్చుకున్నాయని జైశంకర్ ధ్వజమెత్తారు. ఉగ్రవాదంపై మనం కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రవాదాన్ని సమర్థించే లేదా అండగా ఉండే దేశాలను పూర్తిగా ఏకాకిని చేయాలని ఆయన ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. జైశంకర్ మాట్లాడుతూ, ఉగ్రవాదం కేవలం ఓ ప్రాంతానికి సంబంధించిన సమస్య కాదని, ప్రపంచవ్యాప్తంగా శాంతి, భద్రతలకు ఇది సవాలు విసురుతోందని పేర్కొన్నారు. "ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే దేశాలు, తమ ఉగ్రవాద కేంద్రాలను భారీ స్థాయిలో, వ్యవస్థీకృతంగా నడుపుతున్నాయి. ఈ కేంద్రాలు కేవలం శిబిరాలు మాత్రమే కాదు, అవి నిజంగా ఒక ఓ ఉగ్రవాద పరిశ్రమలా పనిచేస్తున్నాయి" అని ఘాటుగా విమర్శించారు. ఈ ఉగ్రవాద ఫ్యాక్టరీలు అంతర్జాతీయ సమాజానికి తక్షణ ముప్పుగా ఉన్నాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా, ఐరాస భద్రతా మండలిలో సంస్కర ణలు తేవాల్సిన ఆవశ్యకతను కూడా జైశంకర్ ప్రస్తావించారు. ప్రస్తుత ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవాలంటే, ఐరాస మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం భద్రతా మండలి విస్తరణ తప్పనిసరని భారత్ వాదనను ఆయన పునరుద్ఘాటించారు. మొత్తం మీద, జైశంకర్ ప్రసంగం ప్రపంచ వేదికపై ఉగ్రవాదం పట్ల భారత్ యొక్క కఠిన వైఖరిని, సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలపై ఉన్న ఆగ్రహాన్ని మరోసారి చాటి చెప్పింది.

# విజయ్ ట్వీట్ తర్వాతే పెరిగిన జనం

- ఆహారం, నీరు అందకపోవడం వల్లే తొక్కిసలాట
- డీజీపీ జి వెంకటరామన్ ప్రకటన



చెన్నై : తమిళనాడులోని కరూర్లో విజయ్ ప్రచారసభలో జరిగిన తొక్కిసలాట ఘటనపై డీజీపీ జి వెంకటరామన్ స్పందించారు. టీవీకే అధినేత విజయ్ ఆలస్యంగా రావడం వల్లే జనం పెరిగారని అన్నారు. విజయ్ కోసం ఎండలోనే వేచి ఉన్నారని, వారికి తగినంత ఆహారం, నీరు అందకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని విలేకర్ల సమావేశంలో తెలిపారు.

'ఒక దురదృష్టకరమైన, బాధాకరమైన ఘటన జరిగింది. ట్వీట్ సమాచారం తర్వాతే జనసందోహం పెరిగింది. విజయ్ మధ్యాహ్నం 12 గంటలకు వేదికకు వస్తారని టీవీకే పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో ప్రకటించారు. ఉదయం 11 గంటల నుంచే జనాలు తరలివచ్చారు. సభకు అనుమతి సాయంత్రం 3 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉంది. విజయ్ రాత్రి 7.40కు వచ్చారు. ఆ సమయానికి జనాలు తగిన ఆహారం, నీరు లేక ఎండలో ఇబ్బంది పడ్డారు' అని వెంకటరామన్ తెలిపారు.

**పోలీసులు ఎవరినీ నిందించడంలేదు :** అయితే తమ ఉద్దేశం ఎవరినీ నిందించాలని కాదని, వాస్తవాలను మాత్రమే చెబుతున్నామని డీజీపీ వెంకటరామన్ అన్నారు. 'విజయ్ వేదికకు చేరుకున్నప్పుడు పెద్ద ఎత్తున ప్రజలు ఆయన వెంట నడిచారు. ఆయనను పోలీసులు సురక్షితంగా వేదిక వద్దకు తీసుకువెళ్లారు. విజయ్ కూడా పోలీసులను అభినందించారు. కానీ జనాలు ఇంకా పెరుగుతూనే వచ్చింది. సుమారు 10,000 మంది వస్తారని నిర్వాహకులు అంచనా వేశారు. కానీ వాస్తవానికి 27,000 మంది అభిమానులు విజయ్ను చూడటానికి వచ్చారు. సుమారు 20,000 మంది వస్తారని ఊహించి పోలీసులు రక్షణ కల్పించారు. సభ ప్రదేశం పబ్లిక్ రోడ్ కావడం వల్ల ఎక్కువమంది పోలీసులను నియమిస్తే ప్రజలకు తగినంత స్థలం ఉండదు. రెండు రోజుల క్రితం ఇదే ప్రదేశంలో మరో పెద్ద పార్టీ(అన్నాండీఎంకే) సభ జరిగింది' అని డీజీపీ తెలిపారు. బందోబస్తు కోసం కేవలం 500మంది పోలీసులు మాత్రమే ఉన్నారా? అనే అడిగినా ప్రశ్నకు ఈ మేరకు బదులిచ్చారు.

**భద్రతా లోపాలపై దర్యాప్తు** ఈ విషాద ఘటనకు భద్రతా లోపాలే కారణమా అనే ప్రశ్నకు డీజీపీ వెంకటరామన్ స్పందిస్తూ, ప్రభుత్వం ఇప్పటికే విచారణ కమిషన్ను నియమించిందని తెలిపారు. ' ఈ విషాద ఘటనకు గల కారణాలు విచారణ తర్వాతే వెల్లడిస్తాం. అప్పటి వరకు దీనిపై వ్యాఖ్యలు చేయడం సరికాదు. జనం భారీగా వస్తారని, సంబంధిత సమస్యల గురించి నిర్వాహకులకు మేం స్పష్టంగా చెప్పాం. పోలీసులు కేవలం అదనపు సహాయం మాత్రమే అందిస్తారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుందని ముందే ఊహించి అదనపు బలగాలను నియమించడం సాధ్యం కాదు. ఇక ఇప్పటికే ఏడీజీపీ డేవిడ్సన్ దేవసిర్వాతం, ముగ్గురు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు, 10 మంది ఎస్పీలు, పోలీసులు సిబ్బంది కరూర్కు వెళ్లారు' అని డీజీపీ పేర్కొన్నారు.

**'ఇద్దరి పరిస్థితి విషమం'** మరోవైపు ఇప్పటివరకు 38 మృతదేహాలను గుర్తించామని దిండిగల్ జిల్లా కలెక్టర్ ఎస్ శరవణన్ తెలిపారు. ప్రస్తుతం మృతదేహాలను బంధువులకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక మహిళను గుర్తించాల్సి ఉందని ప్రస్తుతం శవపరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మృతులలో ఇప్పటివరకు 14 మందిని వారి బంధువులకు అప్పగించినట్లు శరవణన్ పేర్కొన్నారు. ఇదిలా చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ సుగంధి రాజకుమారి తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టులు మృతి



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల కు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాంకేర్, గరియాబంద్ జిల్లాల సరిహద్దులోని రావాస్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో డీఆర్జీ బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఉదయం నుంచి ఇరువైపుల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు అధి, కారులు పేర్కొన్నారు. మృతుల్లో మావోయిస్టుల ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్న ట్లు గుర్తించామన్నారు. కాల్పులు ముగిసిన తర్వాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందన్నారు. ప్రస్తుత ఆపరేషన్‌తో కలిపి.. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 252 మంది మావోయిస్టులు హతమయ్యారని తెలిపారు



"విజయం కోసం కృషి చేయడం ఒక వృత్తి కాదు ఒక జీవితం."

- వీరు పోట్లూరి



"అసలు సాహసం అనే పదం గెలిచేవాళ్లే కాదు, ప్రయత్నించే వాళ్లదీ."

- సినారె



"ప్రతి సమస్యకీ ఒక పరిష్కారం ఉంది. మనకు దాన్ని కనుగొనాల్సిన సమయమే లేదు."

- కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



# 42 శాతం బీసీ రిజర్వేషన్లను తక్షణమే ఆమోదించాలి

● బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, రామచంద్రారావు గవర్నర్‌తో భేటీ కావాలి ● రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును మొదట ఆమోదించి అదే అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఇప్పుడు ఎందుకు ఆమోదించడం లేదు

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు 42% రిజర్వేషన్లను తక్షణమే ఆమోదించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర గవర్నర్కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సచివాలయ మీడియా పాయింట్ వద్ద జాజుల మాట్లాడారు. బీసీల పై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు కేసు దరిమిల రాష్ట్ర గవర్నర్ ను బిజెపి నేతలు కిషన్ రెడ్డి రామచంద్రరావు భేటీ కావాలి. 42 శాతం బీసీ రిజర్వేషన్ల రాష్ట్ర గవర్నర్ రక్షణమే ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.రాష్ట్ర అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ల బిల్లును మొదట ఆమోదించి ఇప్పుడు అదే అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఇప్పుడు ఎందుకు ఆమోదించడం లేదు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించకుంటే రెండు రోజుల్లో బీసీ సంఘాల సమావేశం ఏర్పాటు చేసి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతాం. బీసీ రిజర్వేషన్లు బిల్లుకు మద్దతు తెలిపి రాజభవన్ మీద ఒత్తిడి పెంచడానికి రేపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలుస్తాం. బీసీల పై రెడ్డి సమాజానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి హైకోర్టు వేసిన పిటిషన్ తక్షణమే ఉపసంహరించుకోవాలి. బీసీలపై అగ్రకులాల కుట్రలను ఎండగట్టడానికి బీసీలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

**బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలనే వారి కుట్రలను సాగనివ్వం**

తెలంగాణ రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కోర్టుల ద్వారా అడ్డుకోవాలని చూస్తున్నారని, బీసీ రిజర్వేషన్లను అడ్డుకొని బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని, బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల కుట్రలను సాగనివ్వమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు బీసీలు ఏ సామాజిక వర్గానికి వ్యతిరేకం కాదని, అయినప్పటికీ బీసీల మీద అనేక కుట్రలు కుతంత్రాలు చేస్తూ బీసీలకు న్యాయబద్ధంగా తగ్గాల్సిన వాటాను దక్కకుండా చేయడానికి రెడ్డి జాగృతికి చెందిన వారు ప్రయత్నించడం చాలా అన్యాయమని ఆయన అన్నారు 42 శాతం పెంచుకుంటే దానిని ఓర్వలేని వారు హైకోర్టుల వారు హైకోర్టుకు సెలవులు ఉన్నప్పటికీ హౌస్ మోషన్ వేసి రిజర్వేషన్లను ఆపాలని చూడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు బీసీల పక్షాన న్యాయం ధర్మం ఉన్నందుకే ఈరోజు గౌరవ హైకోర్టు వారు రెడ్డి జాగృతి చెందిన మాధవరెడ్డి ఆయనకు తెర వెనుక మద్దతు ఇస్తున్న వారి కుట్రలకు బ్రేకు పడినట్లు అయిందని ఆయన అన్నారు. బీసీలపై రెడ్డి సామాజిక వర్గానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రెడ్డి జాగృతి వారిని ఒప్పించి మెప్పించి హైకోర్టులో వేసిన పిటిషన్



ఉపసంహరించుకునేలా రెడ్డి సంఘం పెద్దలు ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఏ డబ్ల్యు సి ద్వారా రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వారు రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పటికీ బీసీలు వ్యతిరేకించడం లేదని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్యంలో అన్ని కులాలకు వర్గాలకు సమాన వాటా సామాజిక న్యాయం అమలు కావడానికి రెడ్డి సామాజిక వర్గం సహకరించాలని అప్పుడే రెడ్డి బీసీల మధ్య మరింత సోదరా భావం పెరుగుతుందని ఆయన తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపు ఇది బీసీల పోరాట విజయంగా భావిస్తూ ఈ రిజర్వేషన్ల పెంపు కోసం చిత్తశుద్ధి వ్యవహరించిన సీఎం రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు క్యాబినెట్ మంత్రులకు అలాగే బీసీ రిజర్వేషన్లకు మద్దతు పలికిన టిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం సిపిఐ పార్టీలకు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

సౌర విద్యుత్ గ్రామంగా

# సీఎం స్వగ్రామం కొండారెడ్డిపల్లి

● దేశంలో రెండో గ్రామం, దక్షిణ భారత దేశంలో మొదటి గ్రామం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గుర్తింపు పొందనుంది. నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలో అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామం ఉంది. దేశంలో రెండో గ్రామంగా, దక్షిణ భారతదేశంలో మొదటి గ్రామంగా తీర్చిదిద్దుటకు చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. టీజీ రెడ్ కో ద్వారా రూ 10.53 కోట్లతో 514 ఇండ్లతో , పాటు 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి ఇంటికి 3 కేడబ్ల్యూ స్థాపిత సామర్థ్యంతో 480 ఇండ్లకు సౌర విద్యుత్ వసతిని కల్పించారు. అలాగే 60 సామర్థ్యం కలిగిన 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ పరికరాలు బిగించారు. మొత్తం సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 1,500 కే డబ్ల్యూ ఉన్నది. మట్టి గోడలతో ఉన్న 34 ఇండ్ల కుటుంబాలు కూడా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇండ్ల పైన సౌర విద్యుత్ పరికరాలు బిగించనున్నట్లు టీజీ రెడ్ కో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ కె. మనోహర్ రెడ్డి తెలిపారు.కొండారెడ్డిపల్లి గ్రామం సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 10.53 కోట్లు . అందులో రూ.7.96 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు కేటాయించారు. సౌర విద్యుత్ కు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.3.56 కోట్లు , పలు కంపెనీ నుండి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల నుండి రూ 4.092 కోట్లు భరించారు. మరో రూ 2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేశారు.ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.(ప్రతి కేడబ్ల్యూ కు 120 యూనిట్స్ అవుతుంది) ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను , ఇంటి వినియోగానికి పోగా,మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. గ్రిడ్ కు పంపే విద్యుత్ యూనిట్ కు రూ 5.25 చొప్పున చెల్లించుటకు లబ్దిదారులతో విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకున్నది. సెప్టెంబర్ నెలలో విద్యుత్ గ్రిడ్ కు గ్రామం మొత్తం నుండి సుమారు ఒక లక్ష యూనిట్స్ విద్యుత్ ఎగుమతి అయింది. తద్వారా రూ 5 లక్షలు ఆదాయాన్ని గ్రామస్తులు ఒక నెలలోనే ఆర్జించారు.



# బీసీ రిజర్వేషన్‌లు అడ్డుకుంటే ఖబర్దార్

● 42 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో వేసిన పిటీషన్‌ను రెడ్డి జాగృతి విరమించుకోవాలి

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో 60 శాతం జనాభాను కలిగిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వ ఆర్డర్ను హైకోర్టులో సవాలు చేసిన రెడ్డి జాగృతి పిటిషన్ను వెంటనే విరమించుకోవాలి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు ఈ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్రలకు, రెడ్డి సమాజం సహకరించకూడదని ఆయన ప్రకటనలో స్పష్టం చేశారు.తెలంగాణలో బీసీలు ఏ సామాజిక వర్గానికి వ్యతిరేకం కాదని, అయితే రెడ్డి జాగృతి చెందినవారు బీసీలపై కుట్రలు చేస్తూ వారికి తగ్గాల్సిన హక్కులను దక్కడంలో అడ్డంకులు సృష్టిస్తున్నారని గుజ్జ సత్యం తీవ్రంగా ఖండించారు. "గత 22 నెలలుగా మేము ప్రభుత్వంతో పోరాడి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నాం. తాజాగా, తెలంగాణ హైకోర్టు 42 శాతం బీసీ కోటా జీఓపై ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. ఈ జీఓలో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని దాటడం వల్ల రాజకీయంగా వివాదాస్పదమైందని కోర్టు సూచించింది. ఈ కేసును అక్టోబర్ 8న విచారించనున్నారు. అయితే, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) హైకోర్టు ప్రశ్నలు ఉన్నప్పటికీ లోకల్ బాడీల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయవచ్చని సూచనలు ఇస్తోంది. ఈ జీఓ లోకల్ బాడీల్లో మొత్తం రిజర్వేషన్లను 67 శాతానికి (42% బీసీలు, 15% ఎస్సీలు, 10% ఎస్టీలు) పెంచింది.బీసీలపై రెడ్డి సామాజిక వర్గానికి చిత్తశుద్ధి ఉంటే, రెడ్డి జాగృతి నాయకులను ఒప్పించి పిటిషన్ను ఉపసంహరించుకునేలా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈడబ్ల్యుసి ద్వారా రెడ్డి సామాజిక వర్గం రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పటికీ, బీసీలు వ్యతిరేకించడం లేదు. ప్రజాస్వామ్యంలో అన్ని కులాలు, వర్గాలకు సమాన వాటా, సామాజిక న్యాయం అమలు కావడానికి రెడ్డి సామాజం సహకరించాలి. అప్పుడే రెడ్డి–బీసీల మధ్య సోదర భావం పెరుగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.ఈ 42 శాతం రిజర్వేషన్ పెంపు బీసీల పోరాట విజయమని భావిస్తూ, దీనికి చిత్తశుద్ధితో వ్యవహరించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్కు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, బీసీ రిజర్వేషన్లకు మద్దతు పలికిన టీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సిపిఐ పార్టీలకు కూడా గుజ్జ సత్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గుజ్జా సత్యం అధ్యక్షతనఅ అభినందన గ్రాండ్ లో ప్రెస్ మీట్ జరిగింది ఈ కార్యక్రమం లో జెల్ల నరేందర్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మరపంగు వెంకన్న కర్నాటి లోకేష్ గారు దేగల రమ ముషీరాబాద్ బీసీ సంగం జనరల్ సెక్రటరీ,పూస యమున రాణి మల్కాజ్గిరి బీసీ సంగం మహిళా అధ్యక్షురాలు, కే వరలక్ష్మి వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో

# ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి

● మతోన్మాద శక్తులను ఓడించడమే భగత్ సింగ్‌కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు.షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ భగత్ సింగ్ కటౌట్ కు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సల్మాన్ బేగ్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షులు హేమంత్, శబుద్దేన్, మహేష్,అనీల్ కుమార్,విజయ్,రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే అడ్డుకోకుండా రేవంత్ రెడ్డి ఇంట్లో దాక్కున్నాడు

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ● రేవంత్ రెడ్డి నల్లమల్ల పులి కాదు..పిల్లి ● హామీలు మరిచిన కాంగ్రెస్‌కు బాకీ కార్డులతో బుద్ధి చెప్పాలి ● కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం ● స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి ● అచ్చంపేట 'జన గర్జన' సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫైర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి పాలమూరును ఎడారి గా మార్చే కర్నాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులి అని చెప్పుకొనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిల్లిలాగా ఇంట్లో కూర్చున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు మండిపడ్డారు. 70 వేల కోట్లతో ఆల్మట్టి డ్యాం ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్నాటక కాంగ్రెస్ కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చుక్క కృష్ణా నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన 'బీఆర్ఎస్ జన గర్జన' భారీ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత విధానాలను ఆయన ఎండగట్టారు. ఆల్మట్టి ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యాం నిరుపయోగంగా మారతాయని కేటీఆర్ హెచ్చరించారు. రాజోలిబండ కోసం 2001లో కేసీఆర్ పాదయాత్ర చేసినప్పుడు సుంకేసుల తూములను బాంబులతో పేలుస్తామన్న రాయలసీమ ఎమ్మెల్యేకు, వెయ్యి బాంబులతో మొత్తం బరాజ్‌ను తునాతునకలు చేస్తామని కేసీఆర్ ధీటుగా బదులిచ్చారని గుర్తుచేశారు. అలాంటి దమ్ము, తెగువ రేవంత్ రెడ్డికి లేవా అని ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణను ఎండబెట్టే కుట్రలపై ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ, ఇక్కడ ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకునేందుకే రేవంత్ మౌనంగా ఉన్నారని చెప్పారు. ఏ రోజుకైనా తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కర్ణాటక ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి రాహుల్ గాంధీతో మాట్లాడించి, ఆల్మట్టి ఎత్తు పెంపును ఆపించాలని సవాల్ విసిరారు. లేదంటే గులాబీ దండే స్వయంగా వెళ్లి అడ్డుకుంటుందని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి నల్లమల్ల పులి కాదని, ఆయనో నల్లమల్ల నక్క అని ఎద్దేవా చేసిన కేటీఆర్, కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో బీఆర్ఎస్ హయాంలో 90% పూర్తైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనపెట్టిండన్నారు. మిగిలిన 10% పనులను పూర్తి చేయడం లేదని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతో ఏ సంబంధం లేని జైపాల్ రెడ్డి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తో అచ్చంపేట నియోజకవర్గంలోని 90 వేల ఎకరాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీళ్లిచ్చిందన్న కేటీఆర్, మరో 70 వేల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు 1350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని కూడా మంజూరు చేసిందన్నారు. అచ్చంపేట బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ఆ పథకాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్, రేవంత్ రెడ్డి తెలంగాణలోని ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేశారని కేటీఆర్ విమర్శించారు. అత్తకు రూ.4000, కోడలికి రూ.2,500 ఇస్తానని చెప్పి కుటుంబాల్లో చిచ్చుపెట్టారని, వృద్ధులకు రూ.4000 పెన్షన్ ఇవ్వకుండా రెండు నెలలు ఎగ్గొట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ దోఖాను ప్రజలకు గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బకాయి కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కల్యాణలక్ష్మి కింద 8 లక్షల మంది ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి 8 లక్షల తులాల బంగారం బాకీ పడ్డారని చెప్పారు. దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.44 వేలు బాకీ ఉన్నారని తెలిపారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని, ఇదే ప్రజల చేతిలోని బ్రహ్మాస్త్రమని అన్నారు. రియల్ ఎస్టేట్ దందాలతో వందల కోట్లు సంపాదిస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5000 ఇచ్చినా, బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు డబ్బులిచ్చి ప్రమాణాలు చేయించినా, ఉత్తుత్తి ప్రమాణాలు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయిన తెలంగాణ ప్రజలు నేడు గోస పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కనుమరుగైన యూరియా బస్తాల క్యూ లైన్లు మళ్లీ వచ్చాయని, లైన్లలో నిలబడి రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. యూరియా ఇవ్వకుండా, రైతుబంధు వేయకుండా, వడ్లకు బోనస్ ప్రకటించకుండా రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్–బీజేపీ జాయింట్




వెంచర్ ప్రభుత్వమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది సెప్టెంబర్ 27న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు చేసి, నోట్ల కట్టలు దొరికాయని ప్రచారం చేశారని, కానీ ఆయన కాంగ్రెస్‌లో చేరాక ఏడాది గడిచినా ఈడీ నోరు మెదపడం లేదని, ఇదే వారి అవగాహనకు నిదర్శనమని అన్నారు. ఈ రెండు పార్టీలను స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి తన పిచ్చి చేష్టలతో, దిగజారిన భాషతో తెలంగాణ పరువు తీస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒకరోజు పేద రైతుబిడ్డ అని, మరోరోజు పోలీస్ పటేల్ మనవడినని చెప్పే రేవంత్ రెడ్డిలో ఒక అపరిచితుడు ఉన్నాడని ఎద్దేవా చేశారు. 'గుడ్లు పీకి గోటీలాడుతా', 'పేగులు తీసి మెడలో వేసుకుంటా' అంటూ ఆయన మాట్లాడుతున్న భాష చూస్తే అసహ్యం వేస్తుందన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూ తెలంగాణ పరువును బజారుకీడుస్తున్నారని, హామీలపై నిలదీస్తే 'నన్ను కోసుకు తింటారా?' అని మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. మాట తప్పిన రేవంత్ రెడ్డిని ఎన్నికల్లో రాజకీయంగా బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, అడ్డగోలు మాటలతో తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ సర్కార్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అచ్చంపేటలో ఎవరో పార్టీ వీడారని బాధపడాల్సిన అవసరం లేదని, ప్రజల అభిమానం ఉన్న నాయకుడిని కేసీఆర్ త్వరలోనే పంపిస్తారని భరోసా ఇచ్చారు. తిరిగి కేసీఆర్ సీఎం కావాలంటే అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు బయలుదేరిన కేటీఆర్‌కు దారి పొడవునా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# మూసీ నదికి తగ్గిన వరద ఉద్ధృతి

తేరుకుంటున్న ఎంజీబీఎస్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : మూసీ నదికి వరద ఉద్ధృతి తగ్గింది. దీంతో నెమ్మదిగా ఎంజీబీఎస్ తేరుకుంటోంది. ఇక్కడికి వచ్చే మార్గంలోని శివాజీ బ్రిడ్జి, ఎంజీబీఎస్లోని ప్లాట్ఫాం 56, 58, 60 వద్ద బురద భారీగా పేరుకుపోయింది. దీన్ని తొలగించేందుకు ఆర్టీసీ సిబ్బంది శ్రమిస్తున్నారు. బురద శుభ్రం చేసిన తర్వాత మధ్యాహ్నం నుంచి ఇక్కడికి బస్సులను అనుమతించే అవకాశం ఉంది. పలు ప్రాంతాల నుంచి జిల్లాలకు ఆర్టీసీ.. బస్సులు నడుపుతోంది. ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని ఆర్టీసీ సిబ్బంది సూచిస్తున్నారు. ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ నుంచి జిల్లాలకు బస్సులు నడుస్తున్నాయి. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ఎంజీబీఎస్ ద్వారా బస్సుల రాకపోకలు తిరిగి ప్రారంభించాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరింది. ప్రస్తుతం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి కలిపి 4,847 క్యూసెక్కుల నీటిని మూసీలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. శుక్రవారం రాత్రి అత్యధికంగా జంట జలాశయాల నుంచి 36 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేశారు. జంట జలాశయాలకు ఎగువ నుంచి వస్తున్న ఇన్ఫ్లో తగ్గడంతో.. అవుట్ ఫ్లోను అధికారులు తగ్గించారు. ఉస్మాన్ సాగర్కు 1100 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి 884 క్యూసెక్కుల నీటిని మూసీకి విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్కు 4 వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి 3,963 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి విడుదలవుతున్న అవుట్ ఫ్లో తగ్గడంతో మూసీ పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇళ్లలోకి బురద చేరడంతో శుభ్రం చేసుకుంటున్నారు.

# లండన్‌లో కవితకు జాగృతి నేతల ఘన స్వాగతం

● బతుకమ్మ సంబురాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కవిత

● నేడు ప్రవాస తెలుగువారితో కలిసి పండుగ నిర్వహణ



లండన్: తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మూడు దేశాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఖతార్, మాల్టా, లండన్లలో జరగనున్న వేడుకల్లో ఆమె పాల్గొననున్నారు.ఈ పర్యటనలో భాగంగా ఆమె లండన్ చేరుకున్నారు. తెలంగాణ జాగృతి యూకే శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబురాల్లో పాల్గొనేందుకు ఆదివారం లండన్ కు చేరుకున్న కవితకు ఎయిర్ పోర్టులో జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. 28న లండన్లో జాగృతి శాఖలు ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని ప్రవాస తెలుగువారితో కలిసి పండుగను జరుపుకుంటారు. ఈ కార్యక్రమాల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అంతర్జాతీయ వేదికపై ప్రచారం చేయడంతో పాటు, విదేశాల్లో స్థిరపడిన తెలుగు వారి మధ్య ఐక్యతను పెంపొందించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలుస్తోంది. తన పర్యటన ముగించుకుని కవిత సెప్టెంబర్ 29న తిరిగి హైదరాబాద్కు చేరుకుంటారు.

# బీసీలు రాజ్యాధికార సాధనకై నడుం బిగించాలి

మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం ఛైర్మన్ టి చిరంజీవులు రచించిన హిస్సా ఇజ్జత్ హుకుమత్ బీసీ రాజ్యాధికార సిద్ధాంతం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.బీసీలు రాజ్యాధికార సాధన పోరాటానికి నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు ఆదివారం నాడు హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ ఆఫీసర్స్ ఇన్స్టిట్యూట్ లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం ఛైర్మన్ టి చిరంజీవులు రచించిన హిస్సా ఇజ్జత్ హుకుమత్ బీసీ రాజ్యాధికార సిద్ధాంతం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయ ఆర్థిక రంగంలో బీసీలు అణిచివేత గురవుతున్నారని వివరాలను గణంకాలతో సహా ఈ పుస్తకంలో పొందుపరిచారని ఆయన తెలిపారు. శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి మాట్లాడుతూ బీసీలు చైతన్య తెచ్చుకోని అధికారం కోసం హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలలో పాటు కులంతో పాటు డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేయాలని ఆర్థిక రంగంపై దృష్టి సారించాలని ఆయన కోరారు. మాజీ పార్లమెంటు సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ రచన సమయంలో నుంచి ఇప్పటివరకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ డా,,బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు ఉన్న విధంగా రాజ్యాంగంలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల చాలా నష్టపోయామని పేర్కొన్నారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ వి. ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీలు రాజ్యాంగపరమైన పరిజ్ఞానం పెంచుకొని చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించేందుకు పోరాటాలు చేయాలని సూచించారు. వకులాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ నేటి తరానికి ఈ పుస్తకం మార్గదర్శకం చేస్తుందని చెప్పారు. జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఈ పుస్తకం రాజ్యాధికారానికి ఆయుధాలుగా మారుతుందని పేర్కొన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు మాట్లాడుతూ తాను ఎంతో అధ్యయనం చేసి ఈ పుస్తకం రాయడం జరిగిందని బిసిలు ఈ పుస్తకాన్ని అధ్యయనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రరావు, బిసి పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ ,అయిలి వెంకన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు గౌడ సంఘాల సమన్వయ కమిటీ,ప్రముఖ రచయిత సంగిశెట్టి శ్రీనివాస్, చామకూర రాజు, కె.వి గౌడ్, గుజ్జ సత్యం, ఎర్రమాద వెంకన్న, దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్ ,చెన్న శ్రీకాంత్, కర్నాటి మనోహర్, బొమ్మ రఘురాం నేత, సింగం నాగేశ్వర్ గౌడ్,లింగేష్ యాదవ్ నకిరెకంటి శ్రీనివాస్, కొండల్ గౌడ్, ఒంటెద్దు నరేందర్, కిరణ్ కుమార్, వసుమతి యాదవ్, గౌలికరు సోనీ, దాసు సురేష్, బైరు శేఖర్, అవ్వారు వేణు, కర్నాటి వెంకటేశం,పెద్ది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంటినెంటల్ హాస్పిటల్స్‌లో బతుకమ్మ సంబురాలు



హైదరాబాద్ : హైదరాబాద్ నానక్ రామ్ గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని కాంటినెంటల్ హాస్పిటల్స్ లో బతుకమ్మ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో హాస్పిటల్ యాజమాన్యంతో పాటు డాక్టర్లు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి.. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ ఆటలాడుతూ సందడి చేశారు.తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పండుగలన్నా .. పూవులను పూజించే పండుగ ఒక్క మన తెలంగాణ బతుకమ్మ పండుగకే సొంతం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బాంబు బెదిరింపు




తెలంగాణ బ్యూరోప్రతినిధి: శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఆదివారం బాంబు బెదిరింపు చేశారు దుండగులు. బాంబు ఉందంటూ ఈమెయిల్ పంపించారు దుండగులు. ఈ నేపథ్యంలో ఎయిర్పోర్టులో సెక్యూరిటీ సిబ్బంది ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎయిర్పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు అధికారులు. ప్రయాణికులను అప్రమత్తం చేశారు ఎయిర్పోర్టు అధికారులు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు అధికారులు. ప్రయాణికులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని పేర్కొన్నారు ఎయిర్పోర్టు అధికారులు. కాగా, ఇటీవల కాలంలో పలు రాష్ట్రాల్లోని ఎయిర్పోర్టులకు దుండగులు మెయిల్స్ ద్వారా బెదిరింపులు చేస్తున్నారు. ఢిల్లీలోని పలు పాఠశాలలకు కూడా బెదిరింపు కాల్స్ చేసిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ అధికారులు అలర్ట్ అయ్యారు. ఈ క్రమంలో జనం సామర్థ్యం ఉండే ప్రదేశాల్లో అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





# ధర్మరక్షణకై దుష్టశిక్షణ చేసే
# మహాగౌరీ దుర్గ

మహాగౌరీ నవదుర్గల అలంకారాల్లో ఎనిమి దవ అవతారం

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి దేవీ నవరాత్రులు జరుపుకుంటారు. ఎనిమిదవ రోజు

పాలక గ్రహం: రాహు గ్రహం మహాగౌరి దేవిచే పరిపాలించ బడుతుందని నమ్ముతారు.

సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే,
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే
:మహాగౌరి దేవత ధ్యాన శ్లోకం:
శ్వేతే వృషే సమరూఢా శ్వేతాంబరధరా శుచిః. మహాగౌరీ శుభం దద్యాన్మహాదేవప్రమోదదా॥

**:మహాగౌరి దేవత ఇష్టమైన పువ్వు: రాత్రి వికసించే మల్లె**

**:మహాగౌరి దేవతా మంత్రం: దేవ్యై మహాగౌర్యైనమః**

**:మహాగౌరి రూపం వర్ణన:** మహాగౌరి అనే పేరు గొప్ప తెలుపు అని అర్థం, దుర్గాదేవి తెలుపు రంగులో, చాలా అందంగా ఉంటుంది. మహాగౌరీని సాధారణంగా నాలుగు చేతులతో చిత్రీకరిస్తారు, చేతులు త్రిశూలం, కమలం, ఢమరుకం కలిగి ఉంటాయి, నాల్గవది ఆశీర్వాదం ఇస్తున్నట్టుగా ఉంటుంది. కొన్నిసార్లు కమలం కూడా ఉంటుంది. దుర్గాదేవి తెల్లని బట్టలు ధరించి, తెల్లటి ఎద్దును నడుపుతున్నట్లుగా చూపబడుతుంది. పార్వతీదేవి తన భర్తగా శివుడిని పొందడంకోసం నారదుడు ఇచ్చిన సలహాతో తపస్సు చేయటానికి పూనుకుంది. కాబట్టి, ఆమె రాజ భవనాన్ని, అన్ని సౌకర్యాలను విడిచి, అడవికి వెళ్ళి తపస్సు చేయడం ప్రారంభించింది. ఆమె ఎండ, చలి, వర్షం, కరువు, భయంకరమైన తుఫానులను కూడా లెక్కచేకుండా చాలా సంవత్సరాలు కఠిన తపస్సు కొనసాగింది. దాంతో పార్వతి శరీరం దుమ్ము, ధూళి, నేల, చెట్ల ఆకులతో నిండిపోయింది. అప్పుడు ఆమె తన శరీరంపై నల్లటి చర్మాన్ని ఏర్పాటుచేసుకుంది. చివరికి, శివుడు ఆమెముందు ప్రత్యక్షమై, ఆమెను వివాహం చేసుకుం టానని మాట ఇచ్చాడు. అతను తన ముడి వేసిన జుట్టు నుండి వెలువడే గంగా నది పవిత్ర జలాల ద్వారా ఆమెను తడిపాడు. గంగ పవిత్రమైన జలాలు పార్వతికి అంటుకున్న మురికిని కడిగి వేయడంతో ఆమె మహిమాన్వితమైన తెల్లని రంగులోకి మారింది. ఆ విధంగా తెల్లని రంగును సంపాదించడం ద్వారా పార్వతిని మహాగౌరి అని పిలుస్తాం

## 'శ్రీ సరస్వతీ దేవి'గా



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి దివ్య అలంకారములు కనకదుర్గమ్మకి 11 రోజులు 11 అలంకారములు చేస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 29 సోమవారం ఆశ్వీజ శుద్ధ సప్తమి "శ్రీ సరస్వతీ దేవి" గా 8వ రోజు అలంకారము చేస్తారు.

**అమ్మవారికి నైవేద్యము:** అటుకులు బెల్లం, సెనగపప్పు కొబ్బరి ప్రసాదం

**అమ్మవారి చీర అలంకారం:** తెలుపు రంగు చీర

**:పురాణ గాథ:** మహాగౌరి యొక్క మూలం యొక్క కథ ఈ విధంగా ఉంది. శూంభ మరియు నిశుంభ రాక్షసులు పార్వతి (ఆడపిల్ల) చేత మాత్రమే చంపబడతారు. అందువల్ల, బ్రహ్మ సలహా ప్రకారం, పార్వతి చర్మాన్ని నల్లగా మార్చడానికి శివుడు తన మాయాజాలం ఉపయోగించి పార్వతికి "కాళి" అనే పేరు పెట్టాడు, అంటే "నలుపు". అయితే, "కాళీ" అనే పదానికి "మరణం" అని కూడా అర్థం, ఆమె తన సరసమైన రంగును తిరిగి పొందడానికి బ్రహ్మకు తీవ్రమైన తపస్సు చేసింది. ఆమె తపస్సులో విజయం సాధించింది మరియు హిమాలయలోని మన్సరోవర్ నదిలో స్నానం చేయమని బ్రహ్మ సలహాతో ఆమె స్నానం చేస్తున్నప్పుడు, ఆమె నల్లటి చర్మం ఆమె నుండి విడిపోయి ఒక ఆడ రూపాన్ని తీసుకుంది. పార్వతి చర్మం నుండి పుట్టిన ఆమెను కౌశికీ అని పిలిచేవారు. ఆమె నల్ల చర్మం వేరు చేసిన ఫలితంగా, పార్వతి తన తెల్లని రంగును తిరిగి పొందింది, అందువల్ల ఆమె "మహాగౌరి" అనే పేరును పొందింది. అయినప్పటికీ, రాక్షసులను అంతము చేయుటకు కోసం, ఆమె కౌశికికి తన రంగును ఇచ్చింది మరియు ఆమె (పార్వతి)



మళ్ళీ కాళీ రూపాన్ని పొందింది. కాశీ చండి (చంద్రఘంట) గా రూపాంతరం చెందింది. ధండిలోచన్ అనే రాక్షసుడిని చండి చంపటం. చండి యొక్క మూడవ కన్ను నుండి కనిపించిన చాముండా దేవి చేత చందా మరియు ముండా చంపబడ్డారు. రక్తాబీజాను చంపడానికి చండి మళ్ళీ కాళరా త్రిగా రూపాంతరం చెందటం మరియు కౌశికి శంభ్ మరియు నిషుంబ్లను చంపటం , తరువాత ఆమె కాళీ లో విలీనం అయ్యి ఆమెను తిరిగి గౌరీగా మార్చాడు. అందువల్ల, కౌశికి దేవి కూడా పార్వతితో విలీనం అయ్యింది, అందువల్ల ఆమెకు స్కంద పురాణంలో మహాసరస్వాతి లేదా అంబికా మరియు దేవి మహాత్మ్య (మార్కండేయ పురాణంలో భాగం) వరుసగా బిరుదులు ఇచ్చారు. తల్లి గౌరీ దేవి, శక్తి, మాతృదేవత, దుర్గా, పార్వతి, కాళీ అని అనేక రూపాల్లో కనిపిస్తుంది. ఆమె పవిత్రమైనది, తెలివైనది. చెడు పనులను చేసేవారిని శిక్షించి, మంచి వ్యక్తులను రక్షిస్తుంది. తల్లి గౌరీ మోక్షాన్ని ఇవ్వడం ద్వారా పునర్జన్మ భయాన్ని తొలగిస్తుంది

**:మహాగౌరి పూజ ప్రాముఖ్యత:** దుర్గాష్టమి నాడు దుర్గాదేవిని పూజిస్తే ఈతిబాధలు తొలగిపోతాయని విశ్వాసం. నవరాత్రుల్లోని తొలి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను, తదుపరి మూడు రోజులు లక్ష్మీరూపాన్ని ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులలో సరస్వతి రూపాన్ని ఆరాధించి జ్ఞానాన్ని పొందాలనిఅంటారు

ఈ రోజున వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడినవారు అస్త్ర పూజ చేస్తారు. తమ వృత్తికి సంబంధించిన సామగ్రిని, ముఖ్యమైన పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి పూజ చేస్తారు. దుర్గాష్టమి రోజును ఆయుధాలకు, వాహానాలకు పూజ చేస్తారు. దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపిణి అమ్మవారు దుర్గా దేవి. ఈ రూపంలో అమ్మవారు.మహాష్టమి నాడు దుర్గ పూజ ఆచారాల సమయంలో 64 యోగినిలు మరియు అష్టశక్తి లేదా మాత్రికలును పూజిస్తారు. అష్ట శక్తి అని కూడా భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో భిన్నంగా వివరించబడుతుంది. కానీ చివరికి, ఎనిమిది దేవతలు శక్తి యొక్క అవతారాలు. వారు ఒకే శక్తివంతమైన దైవమునకు సంబంధించిన స్త్రీలింగ, వివిధ శక్తులను సూచిస్తారు. దుర్గా పూజలో పూజించే అష్టశక్తి బ్రాహ్మణి, మహేశ్వరి, కౌమరి, వైష్ణవి, వరాహి, నరసింహి, ఇంద్రాణి మరియు చాముండి.

**:మహాగౌరి మాత ఆలయం:**

ఈ ఆలయం జైత్పురా, వారణాసి నగరంలో ఉంది.

**మహా గౌరీ దేవత స్తుతి**

**యాదేవీ సర్వభూతేషు / మహాగౌరీ రూపేణ**
**సంస్థితా నమస్తస్మై**
**నమస్తస్మై నమస్తస్మై నమో నమః**




**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**
**జ్యోతిష్యము & వాస్తు నిపుణురాలు**


## అమ్మవారి నైవేద్యం



నవరాత్రి ఉత్సవాలలో ప్రతి సంవత్సరం ఎనిమిదోరోజు శుక్లపక్షంలో దీన్ని జరుపుకుంటారు.అమ్మవారిని పూజిస్తారు మీరు ప్రసా దం గా మహాగౌరి దేవికి కొబ్బరికాయను భోగ్ గా భక్తులు అర్పిస్తారు. అష్టమి నాడు బ్రాహ్మ ణులకు కొబ్బరికాయలు దానం చేయడం, సంతానం లేని దంపతులను పిల్లలతో ఆశీరది స్తుందని విస్తృతంగా నమ్ముతారు.

## శ్రీ తుల్జా భవానీ శక్తి పీఠం - ఆధ్యాత్మిక, కళాత్మక, చారిత్రక వారసత్వం



మహారాష్ట్ర నడిబొడ్డున ఉన్న శ్రీ తుల్జా భవానీ ఆలయం విశ్వాసం మరియు భక్తికి ఒక దీప స్తంభంగా మూడున్నర శక్తిపీఠములలో ఒక శక్తి పీఠంగా (మహారాష్ట్రలో మూడున్నర శక్తి పీఠాలు ఉన్నట్లు నివేదించబడింది).

మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్ ధారాశివ్ జిల్లాలోని తుల్జాపూర్‌లోని తుల్జా భవాని ఆలయం, నాందేడ్ జిల్లాలోని మహూర్ (మత్రిపూర్) వద్ద ఉన్న రేణుకా ఆలయం, నాసిక్ జిల్లాలోని వాణి సప్తశృంగి ఆలయం. దీనిని శక్తి దేవి యొక్క అర్ధశక్తి పిఠంగా గౌరవించబడే ఈ ఆలయం భారతదేశ సాంస్కృతిక నిర్మాణంతో ముడిపడి ఉన్న గొప్ప చారిత్రక వారసత్వాన్ని కలిగి ఉంది. శ్రీ తుల్జా భవానీ ఆలయం తుల్జా భవానీ దేవికి అంకితం చేయబడింది. ఇది భారతదేశంలోని మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లాలోని తుల్జాపూర్‌లో ఉంది మరియు 51 శక్తి పీఠాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ ఆలయం సోలాపూర్ నుండి 45 కి.మీ దూరంలో ఉంది. 12వ శతాబ్దంలో నిర్మించబడిన దీనిని కదంబ రాజవంశానికి చెందిన మరాఠా మహామండలేశ్వర్ మారదదేవ స్థాపించారు. మరాఠా ప్రజల గర్వం మరియు ధైర్యానికి ప్రతీకగా తుల్జా భవానీ ఆలయం మరాఠా సామ్రాజ్యంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. తుల్జా భవానీ దేవతకు ప్రముఖ భోంస్ల రాజవంశంతో ఈ మందిరం దగ్గరి సంబంధం కలిగి ఉంది. భోంస్లే వంశీయులు ఈ ఆలయాన్ని క్రమం తప్పకుండా సందర్శించి, శ్రీ తుల్జా భవానీ మాతకు హృదయపూర్వక అర్పణలు అర్పించేవారని చెబుతారు. అదనంగా, ఈ ఆలయం 13వ శతాబ్దంలో మహారాష్ట్రలో ప్రారంభమైన భక్తి ఉద్యమానికి కీలక కేంద్రంగా పనిచేసింది.

శ్రీ తుల్జా భవాని శక్తి మరియు న్యాయం యొక్క దేవత. భవనీ, తులజ, తురజా, త్వరిత, అంబా మరియు జగదాంబ అని కూడా పిలుస్తారు, ఆమె దేవి పార్వతి యొక్క అవతారం . ప్రధానంగా మహారాష్ట్రలో పూజించబడుతున్న ఆమెను ఉత్తర గుజరాత్, ఉత్తర కర్ణాటక, పశ్చిమ రాజస్థాన్ మరియు పంజాబ్‌లోని రాజపుత్రులు కూడా పూజిస్తారు. భవాని అనే పేరుకు "జీవితాన్ని ఇచ్చేది" అని అర్థం, ఇది ప్రకృతి శక్తిని మరియు సృజనాత్మక శక్తికి మూలాన్ని సూచిస్తుంది. ఆమె తన భక్తులను చూసుకునే తల్లిగా మరియు దుష్ట శక్తులను (అసురులను) ఓడించడం ద్వారా న్యాయం అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. శ్రీ తుల్జా భవానీ దుర్గాదేవి రూపంగా పరిగణించబడుతుంది మరియు మహారాష్ట్రలో ప్రత్యేకంగా గౌరవించబడుతుంది. గొప్ప మరాఠా రాజు మరియు ధైర్య యోధుడు శివాజీ, తుల్జా అంబా భవానీ దేవత యొక్క అంకితభావంతో కూడిన అనుచరుడు.

**శ్రీ తుల్జా భవాని విగ్రహాము:** తుల్జా భవాని 8 చేతులతో నిలబడి ఉన్న దేవతగా చిత్రీకరించబడింది, తరచుగా కత్తి మరియు త్రిశూలం వంటి ఆయుధాలను కలిగి ఉంటుంది. ఆమె ప్రశాంతమైన కానీ బలమైన వ్యక్తీకరణను కలిగి ఉంటుంది, పెద్ద, వ్యక్తీకరణ కళ్ళతో ఉంటుంది. సాంప్రదాయ భారతీయ దుస్తులు ధరించి, ఆమె హారాలు మరియు చెవిపోగులు వంటి అందమైన ఆభరణాలతో అలంకరించబడి, ఆమె దైవిక స్థితిని పెంచుతుంది. ఆమెతో పాటు తరచుగా సింహం లేదా పులి ఉంటుంది. శ్రీ తుల్జా భవాని ఆలయంలోని తుల్జా భవాని మూర్తి నల్ల రాయితో తయారు చేయబడింది, ఆమె శక్తివంతమైన భంగిమలో కనిపిస్తుంది మరియు దాని ఆధ్యాత్మిక శక్తికి గౌరవించబడుతుంది.

**స్థలపురాణం:** శ్రీ స్కంద పురాణంలో, దేవత అవతార కథ కృతయుగంలో కర్దమ మహర్షి మరణించిన తర్వాత, అతని అంకితభావంతో ఉన్న భార్య అనుభూతి దుఃఖంలో, మందాకిని నది ఒడ్డున లోతైన తపస్సు చేయడానికి ఎంచుకుంది.ఈ సమయంలో, కుకర్ అనే రాక్షసి ఆమె భక్తి మరియు పవిత్రతను భంగపరచడానికి ప్రయత్నించింది. ఆమె దుఃఖ సమయంలో, శ్రీ భగవతిని పిలిచింది. ఆమె విజ్ఞప్తికి దుష్ట రాక్షసుడిని జయించడానికి శ్రీ భగవతి అవతరించింది. అనుభూతి అభ్యర్థన మేరకు, దేవత పవిత్ర పర్వతం యమునాచల్ (బాల ఘాట్) పై శాశ్వతంగా నివసించాలని ఎంచుకుంది.

**భారతదేశంలో, త్రిగుణ ఆదిశక్తికి చెందిన మూడు గౌరవనీయమైన ప్రదేశాలు ఉన్నాయి:**

1. కలకత్తాలోని మహంకాళి, తమోగుణ మూర్తీభవించిన,
2. రజోగుణానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కొల్హాపూర్‌లోని శ్రీ మహాలక్ష్మి,
3. మహూర్లో మహాసరస్వతి, సత్వగుణం కోసం జరుపుకుంటారు.

శ్రీ తుల్జా భవానీని మూడు గుణాల స్వరూపంగా భావిస్తారు, వారి దైవ శక్తులకు పునాదిగా పనిచేస్తారు.

**పూర్వ కథ:** మరొక కథ మధు-కైటబ్ అనే శక్తివంతమైన రాక్షసుడి గురించి చెబుతుంది, అతను దేవతలకు మరియు మానవులకు ఇబ్బంది కలిగిస్తున్నాడు. వారి అవసరమైన సమయంలో, దేవతలు సహాయం కోసం బ్రహ్మ సహాయం కోరారు.శక్తి దేవి బలాన్ని కోరమని ఆయన వారికి సలహా ఇచ్చాడు. వారి పిలుపులకు ప్రతిస్పందిస్తూ, దేవత ఉగ్రమైన రూపాన్ని సంతరించుకుంది మరియు సప్తమాతృకలు - బ్రాహ్మణి, వైష్ణవి, కౌమారి, ఇంద్రాణి మరియు సాంభవి - సహాయంతో ఆమె రాక్షసుడిని ఓడించి ప్రపంచానికి శాంతిని తెచ్చింది.

మరొక కథ భవానీ మహిషవేషంలో ఉన్న రాక్షసుడిని ఎలా ఎదుర్కొందో చెబుతుంది మరియు బాలఘాట్ పర్వత శ్రేణిలోని యమునాచల కొండపై ఆశ్రయం పొందారు. ఈ పవిత్ర కొండపైనే నేడు శ్రీ తుల్జా భవానీ ఆలయం ఉంది, ఇది దేవత శక్తి మరియు దయకు చిహ్నంగా ఉంది. ఇక్కడ, భక్తులు తుల్జా అంబా భవానీని గౌరవించడానికి, ఆమె విజయాలను జరుపుకోవడానికి మరియు ఆమె ఆశీర్వాదాలను కోరుతూ, ఆమె రక్షణకు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో కలిసి వస్తారు.

**శ్రీ తుల్జా భవానీ ఆలయ నిర్మాణ వైభవం :** శ్రీ తుల్జా భవానీ ఆలయం ఒక నిర్మాణ అద్భుతం, దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతోనే కాకుండా దాని కళాత్మక సౌందర్యానికి కూడా సందర్శకులను ఆకర్షిస్తుంది. క్లిష్టమైన శిల్పాలు మరియు శిల్పాలతో అలంకరించబడిన ఈ ఆలయ సముదాయం కళ్ళకు విందుగా ఉంటుంది. ప్రాథమిక గర్భగుడిలో తుల్జా భవానీ విగ్రహం ఉంది, ఇది లోతైన భక్తిని ప్రేరేపించే ఒక గంభీరమైన విగ్రహం.ఆలయ నిర్మాణం వివిధ శైలుల మిశ్రమాన్ని ప్రతిబింబిస్తుంది,

29 MAIN 9_Layout 1 29-09-2025 00:26 Page 1



## ఐపీఎల్‌కు అర్హత సాధించాలనుకునే యువ ఆటగాళ్లకు.. బీసీసీఐ కొత్త రూల్!

ఐపీఎల్ కోసం బీసీసీఐ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఈ టోర్నీలో యువ ఆటగాళ్లు ఆడాలనుకుంటే.. తప్పనిసరిగా ఒక ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడి ఉండాలనే రూల్ ప్రవేశపెట్టింది. ఈ నిబంధన ప్రకారం అండర్-16, అండర్ -19 ప్లేయర్లు ఐపీఎల్‌కు అర్హత సాధించాలంటే.. రంజీ ట్రోఫీలో ఒక్క మ్యాచ్ అయిన ఆడిన అనుభవం తప్పనిసరి.
ఆదివారం జరిగిన బోర్డు సర్వసభ్య సమవేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వచ్చే ఐపీఎల్ సీజన్ నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. అంటే.. ఇక మీదట యువ ఆటగాళ్లు నేరుగా ఐపీఎల్‌లోకి రావడానికి వీల్లేదు. వారు తమ రాష్ట్రం తరఫున కనీసం ఒక్క ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లోనైనా ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. దేశీయ క్రికెట్‌ను బలోపేతం చేసే దిశగా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



### మరోసారి కుల్‌దీప్ మాయాజాలం..

#### పాక్ 146 ఆలౌట్



దుబాయ్: ఆసియా కప్ ఫైనల్ లో చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాకిస్థాన్ తలపడుతున్నాయి. టాస్ గెలిచిన టీమ్‌ఇండియా బౌలింగ్ ఎంచుకుంది. మరోసారి కుల్‌దీప్ యాదవ్ మాయాజాలం ముందు పాక్ బ్యాటర్లు చేతులెత్తేశారు. ఓపెనర్లు సాహిబ్‌జాదా ఫర్హాన్ (57బీ 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సలు), ఫకార్ జమాన్ (46బీ 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) రాణించడంతో దాయాది జట్టు భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, భారత స్పిన్నర్లు కీలక సమయంలో వికెట్లు పడగొట్టి పాక్‌కు కళ్లెం వేశారు. కుల్‌దీప్ యాదవ్ (4/30) విజృంభించాడు. అతను ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు పడగొట్టడం విశేషం. దీంతో పాక్ 19.1 ఓవర్లలోనే 146 పరుగులకు ఆలౌట్ అయ్యింది. వరుణ్ చక్రవర్తి, అక్షర్, బుమ్రా తలో రెండేసి వికెట్లు తీశారు. పాకిస్థాన్ ఓపెనర్లు ఫర్హాన్, ఫకర్ జమాన్ పవర్‌ప్లేలో నిలకడగా ఆడి వికెట్ నష్టపోకుండా 45 పరుగులు చేశారు. కాస్త దూకుడుగా ఆడి అర్ధ శతకం పూర్తి చేసుకున్న ఫర్హాన్.. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన సైమ్ అయూబ్ (14) కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో 113 పరుగుల వద్ద రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే మహమ్మద్ హారిస్ కూడా పరుగులేమీ చేయకుండా వెనుదిరిగాడు. ధాటిగా ఆడుతున్న మరో ఓపెనర్ ఫకర్‌జమాన్ కూడా వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఇక 17వ ఓవర్లో కుల్‌దీప్ విజృంభించాడు. ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి పాక్‌ను చావుదెబ్బ తీశాడు.

**టాస్ టైమ్‌లో డ్రామా..**

టాస్ సమయంలో కాస్త డ్రామా చోటుచేసుకుంది. టాస్ గెలిచిన టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆ సమయంలో వ్యాఖ్యాతగా ఉన్న రవిశాస్త్రి.. సూర్యతో మాట్లాడాడు. ఆ తర్వాత పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాతో టాస్ ఇంటర్వ్యూ తీసుకునేందుకు ఇష్టపడలేదు. దీంతో మరో వ్యాఖ్యాత వఖార్ యూనిస్.. అఘాతో ఇంటర్వ్యూ కొనసాగించాడు. ఇద్దరు కెప్టెన్లతో మాట్లాడేందుకు ఇద్దరు వ్యాఖ్యాతలు వచ్చారు. ఇలా టాస్ సమయంలో ఇద్దరు వ్యాఖ్యాతలు రావడం ఇదే తొలిసారని పలువురు పేర్కొంటున్నారు.



### ఆసియా కప్ ఫైనల్..

# పాక్‌పై భారత్ విజయం

## తిలక్ వర్మ అదిరే ఇన్నింగ్స్.. ఆసియా కప్ విజేతగా భారత్

దుబాయ్: చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేత గా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. తిలక్ వర్మ (69లి: 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సలు) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. శివమ్ దూబె (33: 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) చెలరేగాడు. 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఈ టోర్నీలో సూపర్ ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5) రెండో ఓవర్ తొలి బంతికి ఔటయ్యాడు. ఫహీమ్ అష్రఫ్ బౌలింగ్ రవూఫ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన సూర్య (1) షహీన్ అఫ్రిది బౌలింగ్‌లో సల్మాన్ అఘాకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇక టీమ్ ఇండియా 20 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది. ఫహీమ్ అష్రప్ బౌలింగ్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి రవూఫ్‌కు క్యాచ్ ఇచ్చి గిల్ (12) పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ నాలుగో ఓవర్లకు ముగిసే సరికి 25/3తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన సంజూ శాంసన్ (24: 21 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్)తో కలిసి తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. అడపాదడపా బౌండరీలతో వీరు స్కోర్‌బోర్డును ముందుకు కదిలించారు. 10 ఓవర్లకు భారత్ స్కోర్ 58 పరుగులుగా ఉంది. ఈ జోడీ ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో జట్టు స్కోర్ 77 పరుగుల వద్ద అబ్రార్ బౌలింగ్‌లో శాంసన్ క్యాచ్ ఔటయ్యాడు. దీంతో 52 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. శాంసన్ అనంతరం కొంచెం స్కోర్ నెమ్మదించింది. అయితే 15వ ఓవర్లో భారత బ్యాటర్లు జూలు విదిలించారు. హారిస్ రవూఫ్ బౌలింగ్‌తో తొలుత దూబె ఫోర్ బాదగా అనంతరం తిలక్ వర్మ ఒక ఫోర్, సిక్స్ కొట్టాడు. దీంతో ఈ ఓవర్లో 17 పరుగులు వచ్చాయి. 15 ఓవర్లు పూర్తయ్యే సరికి భారత్ 100/4తో నిలిచింది. 16వ ఓవర్ తొలి బంతికి దూబె సిక్స్ బాదాడు. ఈ ఓవర్లో చివరి బంతికి తిలక్ సింగిల్ తీసి అర్ధశతకం నమోదు చేశాడు. ఈ ఓవర్లో మొత్తం 11 పరుగులు వచ్చాయి. దీంతో విజయ సమీకరణం 4 ఓవర్లలో 36 పరుగులుగా మారింది. 17వ ఓవర్లో కేవలం 6 పరుగులే రావడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అయితే 18 ఓవర్ చివరి బంతికి దూబె సిక్స్ బాదాడు. దీంతో ఈ ఓవర్లో మొత్తం 13 పరుగులు వచ్చాయి. భారత్ విజయ లక్ష్యం 12 బంతుల్లో 17 పరుగులుగా మారింది. 19 ఓవర్లో చివరి బంతికి దూబె భారీ షాట్ కొట్టగా, షహీన్ అఫ్రిది బౌండరీ వద్ద క్యాచ్ అందుకున్నాడు. ఈ ఓవర్లో కేవలం 7 పరుగులే వచ్చాయి. దీంతో సమీకరణం 6 బంతుల్లో 10 పరుగులు మారింది. తొలి బంతికి రెండు పరుగులు రాగా, రెండో బంతిని తిలక్ సిక్స్‌గా మలిచాడు. నాలుగు బంతికి రింకు సింగ్ ఫోర్ కొట్టడంతో భారత్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. టాస్ గెలిచిన టీమ్‌ఇండియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు సాహిబ్‌జాదా ఫర్హాన్ (57బీ 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సలు), ఫకార్ జమాన్ (46బీ 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) రాణించడంతో దాయాది జట్టు భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ అయితే భారత స్పిన్నర్లు కీలక సమయంలో పాక్ టపాటపా వికెట్లు కోల్పోయింది. కుల్‌దీప్ యాదవ్ (4/30) ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. దీంతో పాక్ 19.1 ఓవర్లలోనే 146 పరుగులకు ఆలౌట్ అయ్యింది. వరుణ్ చక్రవర్తి, అక్షర్, బుమ్రా తలో రెండేసి వికెట్లు తీశారు. పాకిస్థాన్ ఓపెనర్లు ఫర్హాన్, ఫకర్ జమాన్ పవర్‌ప్లేలో నిలకడగా ఆడి వికెట్ నష్టపోకుండా 45 పరుగులు చేశారు. కాస్త దూకుడుగా ఆడి అర్ధ శతకం పూర్తి చేసుకున్న ఫర్హాన్.. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన సైమ్ అయూబ్ (14) కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో 113 పరుగుల వద్ద రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే మహమ్మద్ హారిస్ కూడా పరుగులేమీ చేయకుండా వెనుదిరిగాడు. ధాటిగా ఆడుతున్న మరో ఓపెనర్ ఫకర్‌జమాన్ కూడా వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో ఔటయ్యాడు.





ఆసియా పారా గేమ్స్ స్వర్ణ పతక విజేత, భారత పారా ఆర్చర్ శీతల్ దేవి కొరియాలోని గ్వాంగ్జులో జరిగిన పారా ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో మరో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఉత్కంఠగా సాగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్ ఫైనల్లో టర్కీ స్టార్ క్రీడాకారిణి ఓజ్నూర్ క్యూర్ గిర్డిపై 146-143 తేడాతో విజయం సాధించి స్వర్ణం గెలుచుకుంది. ఈ టోర్నమెంట్‌లో

# భారత్ గోల్డెన్ గర్ల్!

- అద్భుతం సృష్టించిన భారత పారా ఆర్చర్
- పారా వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో శీతల్ దేవికి స్వర్ణం
- ఒకే టోర్నీలో మూడు పతకాలు కాంస్యం, రజతం, ఇప్పుడు బంగారం.

శీతల్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం. ఇంతకుముందు ఆమె తోమన్ కుమార్‌తో కలిసి మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో గ్రేట్ బ్రిటన్‌ను ఓడించి కాంస్య పతకం గెలిచింది. కాంపౌండ్ మహిళల ఓపెన్ టీమ్ ఈవెంట్‌లో శీతల్, సరిత ద్వయం టర్కీ చేతిలో ఓడిపోయి రజత పతకం సాధించింది.
క్రీగత ఫైనల్ మ్యాచ్ చాలా ఉత్కంఠభరితంగా సాగింది. మొదటి రౌండ్‌లో ఇద్దరు క్రీడాకారిణులు 29-29తో సమంగా నిలిచారు. రెండో రౌండ్‌లో శీతల్ మూడు పర్ఫెక్ట్ 10లతో 30-27తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మూడో రౌండ్ మళ్లీ 29-29తో టై అయింది. నాలుగో రౌండ్‌లో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ఓడినా 116-114తో తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. చివరి రౌండ్‌లో శీతల్ మూడు బాణాలను సంధించి 30 పాయింట్లతో పర్ఫెక్ట్‌గా షూట్ చేసి పసిడిని గెలుచుకుంది. అంతకుముందు సెమీఫైనల్‌లో జమ్మూ కాశ్మీర్‌కు చెందిన ఈ ఆర్చర్ గ్రేట్ బ్రిటన్‌కు చెందిన జోడీ గ్రిన్హామ్‌పై 145-140తో విజయం సాధించింది. గతంలో, 2023 పిల్‌సెన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇదే గిర్డి చేతిలో శీతల్ 140-138తో ఓడిపోయింది. కానీ ఈసారి ఆమె విజయం సాధించి గత ఓటమికి బదులు తీర్చుకుంది.
కాంపౌండ్ మహిళల ఓపెన్ టీమ్ ఫైనల్‌లో శీతల్, సరిత ద్వయం ప్రారంభంలో మెరుగ్గానే రాణించారు. కానీ, టర్కీ టీమ్ చేతిలో 148-152 తేడాతో ఓడిపోయారు. మొదటి రౌండ్లో భారత ద్వయం 38-37తో ఆధిక్యంలోకి వచ్చింది. కానీ టర్కీ జట్టు రెండో రౌండ్‌లో పుంజుకుని స్కోరును 76-76తో సమం చేసింది. మూడో రౌండ్‌లో భారత జట్టు ఒత్తిడికి గురై 36 పాయింట్లు మాత్రమే సాధించగా, టర్కీ 37 పాయింట్లను సాధించింది. చివరి రౌండ్‌లో టర్కీ జట్టు దాదాపు పర్ఫెక్ట్‌గా 39 పాయింట్లు సాధించి స్వర్ణం గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఓడిపోయినప్పటికీ, శీతల్ దేవి వ్యక్తిగత ప్రదర్శనతో భారతదేశపు ఉత్తమ పారా ఆర్చర్లలో ఒకరని రుజువు చేసింది.

# బీసీసీఐ అధ్యక్షుడిగా

## మాజీ క్రికెటర్ మిథున్ మన్హాస్



ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డు బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు వచ్చారు. మొన్నటి వరకూ ఈ పదవిలో ఉన్న రోజర్ బిన్నీ స్థానంలో మాజీ క్రికెటర్ మిథున్ మన్హాస్ ఎంపికయ్యారు. ఇవాళ ముంబయిలో జరిగిన బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో 37వ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. దేశవాళీలో దిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మిథున్ మన్హాస్ ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడకపోవడం గమనార్హం. 45 ఏళ్ల మన్హాస్ దిల్లీ తరఫున 157 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడాడు. అతడు 55 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో బరిలోకి దిగాడు.

**అపెక్స్ కౌన్సిల్‌లోకి మరో ఇద్దరు**

బీసీసీఐ అధ్యక్ష, ఉపాధ్యక్షుడి పదవులతోపాటు కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, ట్రెజరర్ స్థానాలకు ఒకే ప్యానెల్ నామినేషన్ దాఖలు చేసింది. దీంతో మిథున్ మన్హాస్ అధ్యక్షుడు కాగా.. బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా మరోసారి ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, కోశాధికారిగా రఘురామ్ భట్ ఎన్నికైనట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అపెక్స్ కౌన్సిల్‌లో ఇప్పటి వరకు జయ్‌దేవ్ నిరంజన్ ఏక సభ్యుడిగా ఉన్నారు. ఇప్పుడు మరో ఇద్దరిని బీసీసీఐ ఏజీఎం ఎంపిక చేసింది. ఐపీఎల్ ఛైర్మన్‌గా ఉన్న అరుణ్ ధుమాల్‌తోపాటు ఖైరుల్ జమాల్ మజుందార్ గవర్నింగ్ కౌన్సిల్‌లోకి వచ్చారు.

**ఆసియా కప్ ఫైనల్‌కు వెళ్లడం లేదు..**

భారత్ - పాకిస్థాన్ జట్ల మధ్య ఆసియా కప్ ఫైనల్ నేటి రాత్రి 8 గంటలకు దుబాయ్‌లో ప్రారంభంకానుంది. అయితే, భారత క్రికెట్ బోర్డు నుంచి ఎవరూ దీనికి హాజరు కావడం లేదు. ఏజీఎం ఉండటంతోపాటు కొత్త కార్యవర్గం పదవీ బాధ్యతలు స్వీకరిస్తుండటంతో దుబాయ్ వెళ్లడం లేదని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

# యువరాజ్, ధావన్, రైనా ఆస్తుల జప్తున?

## ఎక్స్ బెట్ కేసులో కఠిన చర్యలకు ఈడీ రెడీ

ఇప్పటికే క్రికెటర్లపై ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు సంబంధించి ప్రశ్నలు ఈ మనీలాండరింగ్ కేసులో కొంతమంది సినీ తారలను ప్రశ్నిచే అవకాశం ప్రముఖ ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ '1 ఎక్స్ బెట్'తో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్ , శిఖర్ ధావన్ , సురేష్ రైనా సహా పలువురు సెలబ్రిటీల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ త్వరలో జప్తు చేసే అవకాశం ఉంది. ఈ కేసు విచారణలో భాగంగా, అక్రమ ప్రకటనల ద్వారా వీరు పొందిన డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తులను జప్తు చేసేందుకు ఈడీ సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

**కేసు నేపథ్యం: 1 ఎక్స్ బెట్ స్కామ్..**

'1 ఎక్స్ బెట్' ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ వేల కోట్ల రూపాయల మేర ప్రజలను మోసం చేసిందని, భారీ మొత్తంలో పన్నులు ఎగవేసిందని ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ విచారణ కొనసాగిస్తోంది. ఈ క్రమంలో, క్రికెటర్లు, సినీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు సహా పలువురు ప్రముఖులను ప్రశ్నించింది.

**దర్యాప్తులో క్రికెటర్లు..**

గత కొద్ది వారాలుగా ఈడీ.. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, శిఖర్ ధావన్, సురేష్ రైనా, రాబిన్ ఉతప్ప సహా నటులు సోనూ సూద్, మిమీ చక్రవర్తి వంటి వారిని ప్రశ్నించింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన యాప్‌ను ప్రమోట్ చేయడానికి కంపెనీ వీరిని ఎలా సంప్రదించింది, వీరికి డబ్బులు ఏ రూపంలో (హవాలా లేదా బ్యాంక్ ఛానెల్ ద్వారా) అందాయి, వారు అందుకున్న మొత్తాన్ని దేనికి ఉపయోగించారనే విషయాలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది.

**ఆస్తుల జప్తు ఎందుకు?**

ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, 1 ఎక్స్ బెట్ కంపెనీ నుంచి ఎండార్స్‌మెంట్ ఫీజుగా అందుకున్న మొత్తాన్ని ఈ సెలబ్రిటీల్లో కొందరు ఆస్తుల కొనుగోలుకు ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది. మనీలాండరింగ్ చట్టం ప్రకారం, అక్రమ కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని 'ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్' గా పరిగణిస్తారు. ఈ నిధులతో కొనుగోలు చేసిన చర, స్థిర ఆస్తులను జప్తు చేయడానికి ఈడీ త్వరలో ప్రొవిజనల్ అటాచ్‌మెంట్ ఆర్డర్ జారీ చేసే అవకాశం ఉంది. ఈ ఆస్తుల్లో కొన్ని విదేశాల్లో, ముఖ్యంగా యూఏఈలో కూడా ఉన్నట్లు సమాచారం.

**ముందుకు సాగుతున్న ప్రక్రియ..**



ఆస్తుల విలువ, లెక్కింపు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఈడీ ఆస్తులను జప్తు చేసిన తర్వాత, పిఎం ఎల్‌ఏ కింద ఏర్పాటు చేసిన అడ్జ్యుడికేటింగ్ అథారిటీకి పంపి, ధృవీకరణ పొందుతుంది. ఆ తర్వాత, ఈ ఆస్తులను జప్తు చేయాలని కోరుతూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయనుంది.
ప్రభుత్వం ఇప్పటికే అక్రమ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ కేసులో దేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడా ప్రముఖులపై ఈడీ చర్యలు తీసుకోవడం, ఆన్‌లైన్ బెట్టింగ్‌ల విషయంలో చట్టం పటిష్టంగా వ్యవహరిస్తుందనే సంకేతాన్నిస్తోంది.
గమనిక: చట్టపరమైన సంస్థ విచారణ చేయడం లేదా ప్రశ్నించడం అంటే నేరం రుజువైనట్లు కాదు. ఈ వార్త అధికారిక వర్గాల నుంచి అందిన సమాచారం ఆధారంగా రూపొందించాం. కేసు విచారణలో వివరాలు మారే అవకాశం ఉంది.

suryachitramagazine@gmail.com



# నాని కోసం భారీ సెటప్




న్యాచురల్ స్టార్ నాని ది ప్యారడైజ్ సినిమా భారీ ప్లానింగ్ తో వస్తుంది. ఈ సినిమా విషయంలో న్యాచురల్ స్టార్ నాని ఫ్యాన్స్ అయితే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. శ్రీకాంత్ ఓదెల ఈసారి కూడా నాని కెరీర్ బెస్ట్ హిట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ది ప్యారడైజ్ సినిమా అంతా ఒక కొత్త వరల్డ్ లో జరుగుతున్నట్టు ఉంటుందట. నాని క్యారెక్టరైజేషన్ ఐతే నెక్స్ట్ లెవెల్ అని టాక్. ఐతే ఈ సినిమా 2026 మార్చి 26 రిలీజ్ ఫిక్స్ చేశారు. ఈ మూవీ తర్వాత నాని సుజిత్ డైరెక్షన్ లో సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. నాని సుజిత్ ఈ కాంబోలో ఒక క్రేజీ యాక్షన్ మూవీ రాబోతుంది. బ్లడీ రోమియో టైటిల్ తో ఈ సినిమా రాబోతుంది. ఐతే ఈ సినిమాకు సంబందించిన ఒక లీక్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. నాని కోసం సుజిత్ భారీ సెటప్ ప్లాన్ చేస్తున్నాడు. అంటే నానికి విలన్ గా పాన్ వరల్డ్ విలన్ నే సెట్ చేస్తున్నాడట. ఎవరతను అంటే అతనే మలయాళ స్టార్ పృధ్విరాజ్ సుకుమారన్ అని అంటున్నారు. హీరోగా డైరెక్టర్ గా చేస్తూనే తెలుగులో విలన్ గా రాణిస్తున్నారు పృధ్విరాజ్. ఆల్రెడీ సలార్ 1 లో చేశాడు. ప్రస్తుతం మహేష్ రాజమౌళి కాంబో సినిమాలో ప్రతినాయకుడిగా చేస్తున్నారు. ఇప్పుడు సుజిత్ నాని సినిమాలో కూడా విలన్ గా చేయబోతున్నారట. అసలైతే రాజమౌళి సినిమాలో విలన్ గా చేస్తే ఆయన్ను కూడా హీరో మాదిరిగానే మరో రెండేళ్ల పాటు మరో సినిమా చేసే ఛాన్స్ ఇవ్వడు. మరి పృధ్విరాజ్ కి ఏమైనా పర్మిషన్ ఇచ్చారేమో కానీ నాని, సుజిత్ కాంబో సినిమాలో పృధ్విరాజ్ విలన్ అని గట్టిగా చెబుతున్నారు. బ్లడీ రోమియోలో పృధ్విరాజ్.. పృధ్విరాజ్ కూడా తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని చేస్తున్నాడు. నాని తో ఢీ అంటే అది కేవలం కమర్షియల్ గానే కాదు కంటెంట్ పరంగా విలనిజం డిఫరెంట్ గా ఉంటుంది. సో పృధ్విరాజ్ కి బ్లడీ రోమియోలో మంచి రోల్ దొరికినట్టే అని చెప్పొచ్చు. సో నాని, సుజిత్ ప్లానింగ్ చూస్తుంటే ఫ్యాన్స్ అండ్ ఆడియన్స్ కి క్రేజీగా అనిపిస్తుంది. నాని ప్యారడైజ్ సినిమా రిలీజ్ అవ్వగానే సుజిత్ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది. ఈమధ్యనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఓజీ సినిమా చేశాడు సుజిత్.

# నితిన్ ప్లేస్‌లో ఎవరంటే...?

తమ్ముడు తర్వాత నితిన్ చేయాల్సిన ప్రాజెక్ట్స్ అన్నీ కూడా వేరే వాళ్లకి వెళ్తున్నాయి. ఆల్రెడీ వేణుతో చేయాల్సిన ఎల్లమ్మ నుంచి నితిన్ తప్పుకున్నట్టే. ఐతే మేకర్స్ మాత్రం ఆ విషయాన్ని అఫీషియల్ గా చెప్పలేదు. ఈ గ్యాప్ లో నితిన్ వేరే కాంబినేషన్ సినిమా సెట్ చేసుకోవడం ఆ ప్రాజెక్ట్ నుంచి కూడా



ఎగ్జిట్ అవ్వడం జరిగింది. నితిన్‌తో శ్రీను వైట్ల ఒక సినిమా చేయాలని అనుకున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమా నిర్మించేలా ప్లాన్ చేశారు. ఒక యంగ్ హీరోతో శ్రీను వైట్ల.. నితిన్, శ్రీను వైట్ల కాంబినేషన్ లో అంటే కచ్చితంగా ఒక మంచి ఎంటర్టైనర్ సినిమా ఆడియన్స్ ఎక్స్ పెక్ట్ చేశారు. ఐతే ఏమైందో ఏమో కానీ ఆ సినిమా నుంచి నితిన్ బయటకు వచ్చాడు. నితిన్ ఎగ్జిట్ కి రీజన్స్ ఏంటన్నది కూడా తెలియలేదు. ఐతే ఇప్పుడు అదే కథను శ్రీను వైట్ల ఒక యంగ్ హీరోకి చెబితే అతను ఓకే చేశాడట. అంతేకాదు ఆ హీరోకి కథ బాగా నచ్చేసిందట. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లోనే ఆ సినిమా అనౌన్స్ మెంట్ త్వరలో రాబోతుందని తెలుస్తుంది. ఎల్లమ్మ చేజారింది సరే నితిన్ శ్రీను వైట్ల కాంబినేషన్ ఎందుకు బ్రేక్ అయ్యింది అన్నది అందరి డౌట్. నితిన్ ఈమధ్య విక్రం కుమార్ తో సినిమా చేస్తాడన్న టాక్ వచ్చింది. సో అతని సినిమా చేయాలనే ఉద్దేశ్యంతో శ్రీను వైట్ల సినిమా కాదన్నాడా అన్న డిస్కషన్స్ నడుస్తున్నాయి. కెరీర్‌లో కొత్త టర్న్.. ఐతే ఇక్కడ మరో విశేషం ఏంటంటే ఒకరు కాదన్న సినిమాలు నితిన్ చేస్తే రిజల్ట్ తేడా కొట్టాయి కానీ నితిన్ కాదన్న సినిమా.. లేదా కొన్ని కారణాల వల్ల కుదరని సినిమాలు మాత్రం బాగానే వర్క్ అవుట్ అయ్యాయి. నితిన్ కెరీర్‌లో కొత్త టర్న్ తీసుకుంటే తప్ప ఇక మీదట స్ట్రాంగ్‌గా నిలబడే పరిస్థితి కనిపించట్లేదు. మరి నితిన్ నెక్స్ట్ స్టెప్ ఎలా ఉంటుంది అన్నది చూడాలి. శ్రీను వైట్ల కూడా ఈమధ్య అసలేమాత్రం ఫాంలో లేడు. సో ఆయన కూడా రాబోతున్న సినిమాతో సూపర్ కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నాడు. యువ దర్శకులు, యువ హీరోలు డిఫరెంట్ సినిమాలతో అదరగొట్టేస్తున్న ఈ టైంలో స్టార్ డైరెక్టర్ శ్రీను వైట్ల, రెండు దశాబ్దాలుగా హీరోగా చేస్తున్న నితిన్ ఇప్పటికీ కెరీర్ స్ట్రగుల్ అవ్వడం ఆశ్చర్యకరంగా ఉంది. ఐతే శ్రీను వైట్ల ఈ సినిమాతో కచ్చితంగా హిట్ టార్గెట్ పెట్టుకున్నారు.

# యానిమల్2లో టాప్‌స్టార్

యానిమల్ సినిమాతో పాన్ ఇండియా హిట్ అందుకున్న సందీప్ వంగ నెక్స్ట్ స్పిరిట్‌ని పట్టాలెక్కించ బోతున్నాడు. ఐతే ఆ సినిమాతో పాటు సందీప్ వంగ యానిమల్ పార్ట్ 2 గురించి కూడా డిస్కషన్ నడుస్తుంది. రణ్ బీర్ కపూర్ కి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన సందీప్ వంగ నెక్స్ట్ యానిమల్ పార్క్ తో కూడా అదరగొట్టే ప్లాన్ లో ఉన్నాడు. ఐతే యానిమల్ సినిమా తర్వాత స్పిరిట్ తో మరో భారీ సినిమాతో వస్తున్న సందీప్ వంగ యానిమల్ పార్క్ గురించి కూడా తన టీంతో డిస్కస్ చేస్తున్నాడట. ఐతే యానిమల్2లో ఒక ఇంపార్టెంట్ అండ్ పవర్ ఫుల్ రోల్ ఉందట. యానిమల్2లో టాలీవుడ్ స్టార్ హడా విడి.. ఆ రోల్ లో టాలీవుడ్ స్టార్‌ని తీసుకోవాలనే ప్లానింగ్‌లో ఉన్నాడట సందీప్ వంగ. యానిమల్ 2లో నటించే ఆ టాలీవుడ్ స్టార్ ఎవరన్న హడావిడి మొదలైంది. ఐతే దానికి ఇంకా



టైం ఉంది. ముందు సందీప్ వంగ ప్రభాస్‌తో చేయాల్సిన స్పిరిట్ సినిమా పూర్తి కావాలి. స్పిరిట్ ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తైంది. మ్యూజిక్ కూడా 70 శాతం ఆర్.ఆర్ కూడా పూర్తి చేశాడట. సందీప్ వంగ సినిమా అంటే స్పీడ్ వర్క్ ఉంటుంది.

ప్రభాస్ డేట్స్ ఇవ్వడమే ఆలస్యం ఆరు నెలల్లో సినిమా రెడీ చేసేలా ఉన్నాడు సందీప్. నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ లో ఎలాగైనా ఈ సినిమా రిలీజ్ చేసే ప్లానింగ్ ఉందట. ఐతే ప్రభాస్ స్పిరిట్ కి కావాల్సినన్ని డేట్స్ ఇవ్వాలి. సందీప్ వంగ సినిమాల్లో వి.ఎఫ్.ఎక్స్, సీజీ వర్క్ తక్కువగా ఉంటుంది. సో సినిమా లేట్ అయ్యే ఛాన్స్ అయితే లేదు. స్పిరిట్ పూర్తి చేసిన తర్వాత యానిమల్ పార్క్ గురించి పనులు మొదలవుతాయి.

### సందీప్ వంగ పెద్ద స్కెచ్..

ఐతే ఎప్పుడొచ్చినా సరే యానిమల్ 2 లో నటించే టాలీవుడ్ యాక్టర్ ఎవరు అన్నది మాత్రం ఇంట్రెస్టింగ్ గా మారింది. సందీప్ వంగ యానిమల్ పార్క్ తో ఈసారి చాలా పెద్ద స్కెచ్ వేసినట్టు అర్ధమవుతుంది. మరి యానిమల్ పార్క్ ని క్రేజీ మల్టీస్టారర్ సినిమాగా చేస్తాడా ఏంటంటూ ఆడియన్స్ డిస్కస్ చేస్తున్నారు. సందీప్ వంగ సినిమా అంటే ఏ హీరో అయినా నో చెప్పే ఛాన్స్ లేదు. తప్పకుండా రణ్ బీర్ తో పాటు నటించే తెలుగు స్టార్ ఎవరైనా ఈ కాంబో మరో సెన్సేషన్ గా మారుతుందని చెప్పడంలో సందేహం లేదు. ఐతే ఆ డీటైల్స్ రావాలంటే మాత్రం ఇంకాస్త టైం వెయిట్ చేయక తప్పదు.

# "రాజా సాబ్" ట్రైలర్ రిలీజ్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ట్రైలర్ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్ర ట్రైలర్‌ను ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్ మెంట్ తో రెబెల్ ఫ్యాన్స్ తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో ప్రభాస్, సంజయ్ దత్ కాంబో స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది. "రాజా సాబ్" ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. "రాజా సాబ్" సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి.

# సుకుమార్ స్కూల్లో మరో ఇద్దరు రెడీ

తన అసిస్టెంట్లలో ప్రతిభావంతులను గుర్తించి వారు దర్శకులయ్యేలా ప్రోత్సహించే దర్శకుడు సుకుమార్. పల్నాటి సూర్యప్రతాప్ (కుమారి 21 ఎఫ్), హరిప్రసాద్ జక్కా (ప్లే బ్యాక్), బుచ్చిబాబు సానా (ఉప్పెన), శ్రీకాంత్ ఓదెల (దసరా), అర్జున్ వైకే (ప్రసన్న వదనం).. ఇలా ఆయన శిష్యుల్లో దర్శకులైన వారి సంఖ్య పెద్దదే. ఇప్పుడీ కోవలో సుకుమార్ ఇంకో ఇద్దరు దర్శకులను పరిచయం చేస్తున్నట్లు సమాచారం. వాళ్లే.. వీరా కోగటం, హేమంత్. 'పుష్ప', 'పుష్ప–2' చిత్రాలకు రచనతో పాటు రీసెర్చ్ విభాగంలో కీలక పాత్ర పోషించిన వీరా కోగటం ఓ



థ్రిల్లర్ కథతో సుకుమార్‌ను మెప్పించాడు. కొన్ని నెలల కసరత్తు తర్వాత ఈ కథ ఫైనలైజ్ అయింది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కే ఈ సినిమాకు కడప జిల్లా రాయచోటి కుర్రాడైన కిరణ్ అబ్బవరం న్యాయం చేయగలడని టీం భావించింది. గత ఏడాది 'క' సినిమాతో ఫామ్‌లోకి వచ్చిన కిరణ్‌కూ ఈ కథ నచ్చడంతో సినిమా ఓకే అయింది. కిరణ్ కొత్త చిత్రం 'కే రాంప్' వచ్చే నెలలో విడుదల కానుంది. ప్రస్తుతం అతను 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాలో నటిస్తున్నాడు. ఇది పూర్తయ్యాక వీరా కోగటం సినిమాలో నటిస్తాడు. ఈ చిత్రాన్ని సుకుమార్ అన్న కొడుకు అశోక్ బండ్రెడ్డితో కలిసి వంశీ నందిపాటి నిర్మిస్తాడు. ఓ మోస్తరు బడ్జెట్లో సినిమా తెరకెక్కనుంది. వచ్చే ఏడాది ఆరంభంలో ఈ సినిమా సెట్స్ మీదికి వెళ్లనుంది. మరోవైపు హేమంత్ అనే కొత్త దర్శకుడు చెప్పిన మరో వైవిధ్యమైన కథకు సుకుమార్ ఓకే చెప్పారు. ఇది కొత్త నటీనటులతో తెరకెక్కే సినిమా. దీన్ని సుకుమార్ రైటింగ్స్ ప్రొడ్యూస్ చేసే అవకాశముంది.



# జాన్వీకి ఎదురు దెబ్బ



ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీకపూర్ తాజాగా నటించిన చిత్రం హోమ్ బౌండ్. నీరజ్ ఘయ్యాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విశాల్ జెత్వా, ఇషాన్ ఖట్టర్, జాన్వి కపూర్ ప్రధాన పాత్రలు పోషించారు. హిందీ భాషా చిత్రంగా విడుదలైన ఈ సినిమా ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిలిం విభాగంలో ఏకంగా భారతదేశము నుండి అధికారిక ఆస్కార్‌కు ఎంట్రీ కూడా అందుకుంది. దీంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ముఖ్యంగా ఆస్కార్‌కి ఎంపికైంది అంటే.. కచ్చితంగా ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొడుతుందని.. కలెక్షన్లతో రికార్డ్స్ తిరగా రాస్తుందని అందరూ ఫిక్స్ అయిపోయారు.

దీనికి తోడు నిన్న థియేటర్లోకి వచ్చిన ఈ సినిమా విమర్శకుల నుండి ప్రశంసలు కూడా అందుకుంది. కానీ మొదటి రోజు కలెక్షన్లు మాత్రం భారీగా దెబ్బ కొట్టినట్లు కనిపిస్తోంది. తాజాగా ట్రేడ్ నివేదికల ప్రకారం హోమ్ బౌండ్ మొదటి రోజు కేవలం రూ.30లక్షల నికర వసూలు మాత్రమే రాబట్టినట్లు సమాచారం. దీనికి కారణం ఈ సినిమా గురించి పెద్దగా ప్రమోషన్స్ చేపట్టకపోవడమే అని తెలుస్తోంది. ఇందులో ప్రముఖ నటులు నటించినప్పటికీ సరైన ప్రమోషన్ కార్యక్రమాలు చేపట్టకపోవడం వల్లే.. ఈ సినిమా ప్రజలకు పెద్దగా తెలియక ఓపెనింగ్స్ పేలవంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఆస్కార్ ప్రదర్శనకు ఎంపికైన ఈ చిత్రం ఇప్పుడు ఇలా కలెక్షన్లు రాబట్ట లేకపోవడం నిజంగా ఆశ్చర్యకరమని చెప్పాలి.

హోమ్ బౌండ్ మూవీను ఇదివరకే కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రపంచ ప్రీమియర్ ను ప్రదర్శించిన విషయం తెలిసిందే. అటు టొరంటో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్లో కూడా ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ హోమ్ బౌండ్ అనే సినిమా జర్నలిస్ట్ బషరత్ పీర్ రాసిన 'ఏ ఫ్రెండ్షిప్, ఏ పాండమిక్ అండ్ ఎ ద్వాత్ డిసైడ్ ది హైవే ' అనే వ్యాసం నుండి ప్రేరణ పొంది దీనిని తెరకెక్కించడం జరిగింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక ముస్లిం, దళితుడి మధ్య బాల్య స్నేహాన్ని ప్రదర్శిస్తుంది. వీరిద్దరూ తమ ఇంటి పేర్ల కారణంగా చాలా కాలంగా తిరస్కరించబడిన గౌరవాన్ని.. తిరిగి పోలీసు ఉద్యోగం ద్వారా పొందగలుగుతారు. హాలీవుడ్ లెజెండ్ మార్టిన్ కోర్సెస్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించగా కరణ్ జోహార్, అదార్ పూనవల్ల ఈ చిత్రానికి నిర్మాణంలో సహాయం అందించారు.

ఏదేమైనా జాన్వీ కపూర్ మూవీకి ఇలా మొదటి రోజే ఘోర అవమానం జరగడం అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. జాన్వీ కపూర్ విషానికి వస్తే ఇటీవల పరమ్ సుందరి అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె.. ఈ సినిమాతో కూడా పెద్దగా సక్సెస్ ను అందుకోలేదు ఇప్పుడు సన్నీ సంస్కారికి తులసి కుమారి అనే సినిమాలో నటిస్తోంది. మరి ఈ సినిమా నైనా ఈమెకు మంచి విజయాన్ని అందిస్తుందేమో చూడాలి. అటు తెలుగులో రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్లో వస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044